# 2

# రక్షణ, విశ్వాసము యొక్క ఫలితము (మొదటి భాగం)

## (1:3-25)

తన పాఠకులు ఇశ్రాయేలీయులకు ప్రత్యక్ష వంశానుక్రమమైనవారై యుండాలని పేతురు ఎంచాడనేది ప్రారంభ వచనముల నుంచి స్పష్టంగా అర్థమౌతుంది. వారు దేవుని "ఏర్పరచబడిన" ప్రజలై యుండిరి. తన పాఠకులలో బహుశా యూదులు మరియు అన్యజనులు ఉండియుందురు, వారు యేసు క్రీస్తునందు దేవునితో కలిగియుండిన సంబంధమునుబట్టి ఈ ఇరువురును దేవుని యొక్క ఏర్పరచబడిన ప్రజలై యుండిరి. ఈ అపొస్తలుని పలుకులు దేవుని ప్రజల గూర్చిన పాత నిబంధన అవగాహనను ఎంతో లోతుగా వర్ణించుచుండినవి, కాని త్వరలోనే పాత నిబంధన భావనలు సరిపోలేదు. ఎంతైనా, పేతురు పాఠకులు ఒక నూతన జన్మమును అనుభవించారు. వారు కలిగియుండిన సజీవమైన నిరీక్షణ యేసు క్రీస్తు పునఃరుత్థానముపై ఆధారపడినదై యుండింది. వారి స్వాస్థ్యము నిత్యమైనదై యుండింది, అది పరలోకంలో భద్రపరచబడింది. విశ్వాసము ద్వారా, వారు చివరి క్షణాల్లో బయలుపరచబడనై యుండిన రక్షణ కోసం ఎదురుచూచుచుండిరి.

### "జీవముతో కూడిన నిరీక్షణ కలుగునట్లు మరల జన్మించితిమి" (1:3-5)

**3-4మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక. మృతులలోనుండి యేసుక్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, అనగా అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడ బారనిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరముచొప్పున మనలను మరల జన్మింపజేసెను. 5కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగానున్న రక్షణ మీకు కలుగునట్లు, విశ్వాసముద్వారా దేవుని శక్తిచేత కాపాడుబడు మీ కొరకు, ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడియున్నది.**

**వచనము 3.** క్రీస్తునందలి ఆయన ప్రత్యక్షత గూర్చిన నూతనత్వము సందర్భంలో దేవుడు ఇశ్రాయేలీయులకు బయలుపరచిన ప్రత్యక్షత విషయమై పేతురు ప్రదర్శించిన గట్టి వైఖరినిబట్టి అతని మాటలు గమనార్హమైనవిగా ఉంటున్నాయి. హెచ్చరిక మాటలను లేదా స్తుతి వాక్కులను **స్తుతింపబడును గాక** అను పదజాలముతో మొదలుపెట్టుట సమచితమైందని భక్తిపరులైన ఇశ్రాయేలీయులు తరచుగా ఎంచారు. మెల్కీసెదెకు, షాలేమునకు రాజైనవాడు, "ఆకాశమునకు భూమికిని సృష్టికర్తయును సర్వోన్నతుడునైన దేవుడు ...

ఆశీర్వదింపబడునుగాక అనియు, ... సర్వోన్నతుడగు దేవుడు స్తుతింపబడునుగాక అనియు" పలికాడు (ఆదికాండము 14:19, 20). దావీదు అబీగయీలుతో, "ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు స్తోత్రము కలుగును గాక" అంటూ తన పలుకులను వినిపించాడు (1 సమూయేలు 25:32). కీర్తనకారులు ప్రభువును స్తుతించుటకుగాను ఈ పదములను తరచుగా ప్రయోగించారు (ఉదా॥ కీర్తనలు 28:6; 31:21; 41:13; 66:20; 68:19, 35). యేసు యెరూషలేములో ప్రవేశించినప్పుడు ఆయన వెంట వెళ్లుచుండిన జనసమూహము, "... **ప్రభువు** పేరట వచ్చువాడు స్తుతింపబడునుగాక" అని కేకలు వేసారు (మత్తయి 21:9).[1] పేతురు ప్రయోగించిన వ్యాకరణ సంబంధమైన అదే నిర్మాణాన్ని ప్రయోగిస్తూ, ప్రవక్తయైన జెకర్యా, "**ప్రభువైన** ఇశ్రాయేలు దేవుడు స్తుతింపబడునుగాక" అని పలికాడు (లూకా 68–75). చివరగా, పేతురు ప్రయోగించిన వ్యక్తీకరణములను పోలిన వాటినే 2 కొరింథీయులకు 1:3 మరియు ఎఫెసీయులకు 1:3లో పౌలు కూడ ప్రయోగించాడు.

ఈ మాటలు వాటి వేళ్లను ఇశ్రాయేలీయుల లేఖనాలలోగల ధార్మిక చింతనలోను సమాజమందిరముల సాంప్రదాయములోను పారజేసుకొని ఉన్నాయి, కాని ఇదే విషయాన్ని పేతురు యింకా కొంచెం విస్తరించి చెప్పుచున్నాడు. ఈ అపొస్తలునికి, దేవుని స్తోత్రర్హత ఆయన **మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క దేవుడును తండ్రియునై యున్నాడను** పదజాలములో ఎక్కువ సంపూర్ణంగా ప్రత్యక్షపరచబడింది. దేవుడు, మానవుడు మరియు నజరేతువాడైన యేసునకు అసాధారణమైన రీతిలో "తండ్రి"యై యున్నాడని పేతురు ధ్రువీకరించాడు. ఇంకా, నజరేయుడైన ఈ యేసు "మన ప్రభువైన యేసు క్రీస్తై" యున్నాడు. నజరేతువాడైన యేసు యొక్క రాజ్యాధిపత్యము ఆయన మానవుడుగా జీవించినప్పుడు స్పష్టమయ్యింది, కాని ఆయన దేవుని కుడి పార్శ్వమున సింహాసనాసీనుడై ఏలుటకు హెచ్చింపబడుట ద్వారా అది మరి ఎక్కువగా ప్రచురితము గావింపబడింది. ఈ విధంగా పేతురు తన పాఠకులకు నూతన ప్రత్యక్షత దిశగా నడిపించడానికి పాత నిబంధన ప్రత్యక్షతపై అతడు స్థిరంగా నిలబడ్డాడు.

దేవుడు స్తుతింపబడవలసినవాడై యున్నాడు. మనలను రక్షించడానికి ఆయన చొరవ తీసుకున్నాడు గనుక ఆయన తన ప్రజల చేత నిరంతరం స్తుతింపదగినవాడై యున్నడు. **దేవుని విశేష కనికరము చొప్పుననే** అపొస్తలుడు మరియు అతని పాఠకులు దేవునితో వారు కలిగియుండిన సంబంధాన్ని ఆనందముగా అనుభూతిచెందారు. దేవుడు "తన విశేష కనికరము చొప్పున" చర్య చేపట్టడానికి, అనగా తన కుమారుడైన యేసును పాప విమోచకుడుగా పంపించుట ద్వారా తన ప్రజలను చేరువగా చేరుకొనుటకు ఎన్నుకున్నాడు గనుక వారు నిరీక్షణను మరియు క్రీస్తు ఇచ్చిన వాగ్దానములో పాలిభాగస్థులయ్యారు.

పాత దానిపై క్రొత్త దానిని నిర్మించుటకు పేతురు కొనసాగించాడు. దేవుడు స్తుతింపబడుచుండెను అనే విషయం, ఆయన కృపాకనిరములు ఎంతో గొప్పవనే సంగతి, క్రొత్త లేదా తుళ్లిపడజేసే భావములలో అరుదుగా అగుపించింది. అవి ఇశ్రాయేలీయుల గతంలో లోతుగా వేరుపారినవై యుండినవి, కాని తరువాత ఆలోచన నూతనమైనదై యుండింది.[2] దేవుని ప్రజల ఆశీర్వాదములలో యూదుడు జన్మత: పాలుపంపులు కలిగియుండెను. వాని తల్లి వానిని కనినప్పుడు, అటుతరువాత వాని తండ్రి వానికి ఎనిమిదవ దినమున సున్నతి గావించినప్పుడు, వాడు దేవుని ప్రజల సమాజంలో ఒక భాగమయ్యాడు.

అయితే పేతురు పాఠకుల విషయంలో ఇలా జరుగలేదు! అది భౌతిక పుట్టుక కాదు, కాని వారు క్రైస్తవ సమాజంలో పాలు పంచుకొనుట వలన కలిగిన దాని కంటె తక్కువ ఆశ్చర్యకరముకాని పుట్టుకయై యుండింది. వారు **తిరిగి జన్మించినవారై** యుండిరి. వారు నూతనముగా జన్మించుటనుబట్టి దేవుడు వారిని కూడ తన ప్రజల సంఖ్యాలోనికి చేర్చాడు.

క్రైస్తవేతర జీవితము నుంచి క్రైస్తవ జీవితము లోనికి కలిగిన స్థిత్యంతరమును వర్ణించడానికి క్రొత్త నిబంధన రచయితలు సమగ్రమైన పదజాలములను ప్రయోగించారు. పౌలునకు సంబంధిత సాదృశ్యము అతి తరచుగా మరణించుట గూర్చినదై యుండింది. ఏది ఏమైనా, క్రైస్తవులు జీవితంలో నూతనత్వమును ఆనందానుభూతి చెందుట గూర్చిన ఆలోచన పౌలు రచనలో లేకుండాపోలేదు; ఆయన ఈ అంశాన్ని రోమీయులకు 6:3, 4లో పేర్కొన్నాడు. విశ్వాసి నూతనత్వముతో కూడిన జీవితమును జీవించునట్లు అతడు బాప్తిస్మ ప్రక్రియలో చచ్చిపోతాడు. వాడు క్రీస్తుతో కూడ లేపబడునట్లు వాడు ఆయనతో కూడ పాతిపెట్టబడును (*sunthaptō*) నూతన జన్మము, దేవుని యెదుట క్రైస్తవుని యొక్క మారిన స్థితి మరియు మారిన వాని జీవితము గూర్చి సాక్ష్యమిచ్చు అనేక రూపకాలంకారములలో ఒకటై యున్నది.

తిరిగి పుట్టుట గూర్చి యేసు యూదుల అధికారియైన నీకొదేముతో చేసిన సంభాషణను యోహాను గ్రంథస్థం గావించాడు (యోహాను 3:1–8). అది ఒకడు "నీటి మూలముగాను ఆత్మ మూలముగాను" జన్మించుటకు సంబంధించిన పుట్టుక యని యేసు సెలవిచ్చాడు. "... ఈ మాటల్లో [*ex hudatos*, 'of water']. బాప్తిస్మము గాక ఇతరమైన ఏ ప్రస్తావననైనా గంభీరంగా పరిగణించుట కష్టం"[3] అని సెలవిచ్చుటలో జి. ఆర్. బీస్లె–ముర్రే నిశ్చయంగా సరిగ్గా పలికాడు.

పౌలు పునఃర్జన్మ సంబంధమైన స్నానము, అనగా నూతన జన్మను సిద్ధింపజేయు శుద్ధీకరణము గూర్చి రచించినప్పుడు బాప్తిస్మము నీళ్లు అతని దృష్టిలో ఉండినవి (తీతు 3:5–7).[4] యాకోబు 1:18లో నూతన జన్మము గూర్చి పరోక్షంగా ప్రస్తావింపబడుచున్న విషయమున్నది. పేతురు, పౌలు, యోహాను, మరియు యాకోబులకు, బాప్తిస్మము మరియు నూతన జన్మము వేరుపరచబడజాలనివై యుండినవి. "బాప్తిస్మ సంబంధమైన గమనిక (1 పేతురు 1:3–5 లోనిది – తిరిగి పుట్టుట గూర్చిన విషయంతో పోల్చి చూడుము) పొరపాటుపడజానిదై యున్నదని" ఆయన వ్యాఖ్యానించినప్పుడు జే. ఎన్. డి. కెల్లి యుక్తంగా పలికాడు.[5]

క్రొత్త నిబంధనలోని బాప్తిస్మము కేవలము ఒక భౌతికమైన అభినయం కాదు. అది అంతకు మించినదై యున్నది. పశ్చాత్తాపపడుచున్న విశ్వాసి క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట ద్వారా తాను చేయాల్సిన చర్య చేపట్టినప్పుడు, ఆ విశ్వాసి పాపములను తొలగించుట ద్వారా దేవుడు తానే ఆయన చేయాల్సిన తన చర్యను చేపట్టుచున్నాడు. గనుక బాప్తిస్మము "అంతరంగములోని కృప గూర్చిన వెలుపటి సంకేతము" అని మనము కొన్ని పర్యాయాలు వింటున్నట్టుగా అది కేవలము ఒక సామాన్య చర్య కాదు. బాప్తిస్మము, ఒకడు దేవునితో కూడ కలిగియుండగల సహ స్థానమును గూర్చి హామీ నిచ్చుటకు ఏదో మంత్రముగ్ధమైన కార్యము కాదు, సరికదా అది క్రైస్తవ్య నవీకరణము యొక్క పునఃరాలోచన కూడా కాదు. బాప్తిస్మము విశ్వాసి ప్రదర్శించు ఆధ్యాత్మికమైన ప్రతిస్పందనయై యున్నది.

అది పశ్చాత్తాపము లేదా సంస్కరింపబడిన జీవితము గాక యోగ్యతనుబట్టి చేయబడిన పని కాదు. విశ్వాసము మరియు మారుమనస్సు ద్వారా సిద్ధపరచబడిన హృదయముగల విశ్వాసి, వాడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు వాని పాపములు కడిగివేయబడినవనేది దేవుని వాగ్దానమై యున్నది (అపొస్తలుల కార్యములు 22:16). రక్షణ మరియు జీవము గూర్చిన దేవుని వాగ్దానము, విశ్వాసి బాప్తిస్మమందు విశ్వాసముతో అట్టి చర్యను చేపట్టుటకును ప్రభువును కలుసుకొనుటకును ఇష్టపడుటతో ముడిపడి యున్నది.

ఒకడు క్రొత్తగా జన్మించినప్పుడు, వానికి **జీవముతో కూడిన నిరీక్షణ** ప్రాప్తిస్తుందని పేతురు వ్రాస్తున్నాడు. ఈ అపొస్తలుడు "నిరీక్షణ"కు "జీవముతో కూడిన" అను విశేషణమును ఎందుకు చేరుతున్నాడో స్పష్టంగా తెలియుట లేదు, కాని అది సాధ్యమే అని అనుకొనుట కష్టమైన విషయమేమీ కాదు. క్రైస్తవ "నిరీక్షణ" "జీవముతో కూడినది" అని వర్ణించుట ద్వారా, పేతురు మనస్సులో (1) క్రీస్తు పునరుత్థానము గూర్చిన తలంపు ఉండియుండును. క్రైస్తవ "నిరీక్షణ" జీవముతో కూడినదై యున్నది, ఏలయనగా సిలువవేయబడిన ప్రభువు సజీవుడై యున్నాడు. (2) మరొక ప్రక్క, "నిరీక్షణ" "జీవముతో కూడినదై" యున్నది ఏలయనగా అది విశ్వాసిలో అంతకంతకు ఎదుగుచుండు జీవముగల అంశమై యున్నది. క్రైస్తవ జీవితము గూర్చినది, యిక ముందు అనుభవించవలసిన విషయం ఏదో ఒకటున్నదని ఈ నిరీక్షణ పేతురు పాఠకులకు గుర్తుచేయుచుండింది (రోమీయులకు 8:24, 25 చూడుము). తన పాఠకులు నూతనముగా జన్మించుట వలన వారికి కలుగు ఆధ్యాత్మిక ఆశీర్వాదము లన్నిటి అర్థం, వారు యేసు కొరకై ప్రస్తుత కాలములో సహించుచుండిన శ్రమయై యుండిందని పేతురు ఎరిగియుండెను. క్రైస్తవ నిరీక్షణ అనగా ఏమిటో అర్థంచేసుకోడానికి, క్రైస్తవులు సహనంతో సహించారు.

పేతురు వ్రాసిన మొదటి పత్రికను కొందరు "నిరీక్షణ పత్రిక" అని పిలిచారు. ప్రభువు తిరిగి వచ్చుట, క్రైస్తవ నిరీక్షణ పరమోచ్ఛస్థితికి చేరుకొనుట, పేతురుకు, అతని పాటకులకు, మరియు సకల క్రైస్తవులకు ముఖ్యమైయున్నదనుట తథ్యమై యున్నది. "నిరీక్షణ" అను పదము మొదటి అధ్యాయంలో ముమ్మారు, మూడవ అధ్యాయంలో ఒక మారు కలదు, కాని నిరీక్షణ ఈ పత్రిక యొక్క ప్రధానాంశము కాదు కాని, దాని నేపథ్యము వెనుక దాగియున్న విశాల భావమై యున్నది. రోమీయులకు 8:24, 25లో, పోల్చి చూచినట్లయితే, "నిరీక్షణ" యను పదము ఐదు సార్లు అగుపిస్తుంది. నిరీక్షణ, క్రొత్త నిబంధన యందంతటను అవశ్యముగా ఒక ప్రధానాంశమై యున్నది, అలాగని పేతురు వ్రాసిన మొదటి పత్రికలోను ఇతర చోట్లను అది తక్కువైనదేమీ కాదు.

నిరాశావాదం మరియు కీడునెంచు స్వభావం, విద్య మరియు అధునాతన ఆడంబగమునకు గుర్తులై యున్న ఈ లోకంలో, క్రైస్తవులు నిరీక్షణతో కుడిన వారి తలలను పైకెత్తుకొని తిరుగగలరు. ఇదే విధమైన అర్థమునిచ్చు ప్రాచీన లాటిన్ పదజాలమొకటున్నది, *dum spiro*, *spero*. అనువదింపబడినప్పుడు, "నేను శ్వాస తీసుకొనునపుడెల్లా, నేను నిరీక్షిస్తాను" అను అర్థము నిచ్చును. క్రైస్తవులు కల్పనాజగత్తులోని సమాజముల పునాదుల్లో, లేదా ఉత్పత్తివిషయికమైన యంత్రవిద్యలో, లేదా అద్భుతము కలుగజేయు ఔషధములలో నమ్మకముంచుట లేదు. లౌకికమైన వాడు, నిస్సందేహంగా, క్లిష్ట సమయాల్లో సహితము సంతోషంగా ఉండటానికి ప్రయత్నిస్తూ తన జీవితాన్ని కొనసాగిస్తుంటాడు. క్రైస్తవులు

ఆనందంగా అనుభవించు నిరీక్షణ భిన్నమైన సత్యంపై కట్టబడి యున్నది. "క్రైస్తవుల నిరీక్షణ యొక్క వేర్లు, వారి ఆశలు, ఆశయాలు మరియు స్వప్నములు తరచుగా ముక్కచెక్కలై మాటుచేయబడుచు మారుచుండు జీవిత పరిస్థితుల్లో లేవు. విశేషంగా, దేవుడే చరిత్రకు ప్రభువై యున్నాడనే లోతైన ఒప్పింపు నుంచి అది పెల్లుబుకుతుంది."[6] మానవాళి యొక్క నిర్ణీత గమ్యము వారి మేలును కోరుచున్న మంచి దేవుని హస్తాల్లో ఉన్నది. "ఏలయనగా మనము నిరీక్షణ కలిగినవారమై రక్షింపబడితిమి, నిరీక్షింపబడునది కనబడునప్పుడు నిరీక్షణతో పనియుండదు; తాను చూచుచున్న దానికొరకు ఎవడు నిరీక్షించును? మనము చూడని దాని కొరకు నిరీక్షించిన యెడల, ఓపికతో దానికొరకు కనిపెట్టుదము" (రోమీయులకు 8:24, 25).

వారి నిరీక్షణ యేసు మృతులలో నుండి సజీవుడుగా లేచాడని అపొస్తలులు మరియు ఇతరులిచ్చిన కచ్చితమైన సాక్ష్యముపై కట్టబడినదైయున్నదంటూ పేతురు తన పాఠకులకు అభయమొసగుచున్నాడు. యేసు పునఃరుత్థానము ఆది క్రైస్తవులలోని సామాన్య ప్రజలందరినీ మభ్యపెట్టు సాక్ష్యమై యుండలేదు. వాస్తవమైన కాలములో, చరిత్ర పుటల్లో, మూడవ దినాన దేవుడు యేసును సజీవునిగావించాడు. నలువది దినముల వరకు ఆయన మరలా తన శిష్యులకు ప్రత్యక్షమగుచు వారికి బోధించుచుండెను (అపొస్తలుల కార్యములు 1:3). క్రైస్తవ నిరీక్షణ **యేసుక్రీస్తు మృతులలో నుండి తిరిగి లేచుట వలన** కలుగుచున్నది. ప్రభువైన యేసు క్రీస్తు పునఃరుత్థానమునుబట్టి నూతన జన్మము మరియు జీవముతో కూడిన నిరీక్షణ గూర్చిన అభయ మొసగబడుచున్నది. ఇది 1 పేతురు 3:21లోని బాప్తిస్మము మరియు మంచి మనస్సాక్షి కొరకైన విన్నపము "యేసు క్రీస్తు పునఃరుత్థాన మూలముగా" కలిగినవనే విషయంతో కూడ గుర్తుంచుకొనాల్సిన విషయం కాదు.

**వచనము 4.** పాత నిబంధనను క్రొత్త నిబంధనతో సునాయాసంగా జోడింపగలుగునంత గట్టిగా పేతురు మనస్సు ఇశ్రాయేలీయుల అనుభవంలో పునాదివేసుకొన్నదై యుండింది. ఇశ్రాయేలీయులు దేవుడిచ్చిన స్వాస్థ్యము (*klēronomia*) కలిగియుండిరను విషయం యూదుల స్వయం బలాబలాల అవగాహనలో ఒక ముఖ్యమైన భాగమై యుండింది. కనాను దేశము గూర్చి మోషే ఇశ్రాయేలీయులకు గుర్తుచేసాడు (ద్వితీయోపదేశకాండము 4:21). పాత నిబంధనలో అదివరకే ఇశ్రాయేలీయుల స్వాస్థ్యము కనాను దేశమును మించినదై యుండింది; దేవుడు తానే వారి స్వాస్థ్యమై యుండెను. "యెహోవా నా స్వాస్థ్యభాగము నా పానీయభాగము" అని కీర్తనకారుడు అంగీకరిస్తున్నాడు (కీర్తనలు 16:5). అది కూడ **ఒక స్వాస్థ్యము** కలిగియున్నదని నూతన ఇశ్రాయేలు, అనగా ప్రభువు యొక్క సంఘము తెలుసుకొనవలెనని పేతురు ఆశించాడు, కాని అది ఇశ్రాయేలీయులు అనుభవించిన దాని కంటె ఎక్కువ మహిమాన్వితమైన స్వాస్థ్యమై యున్నది. వారి దేశం మలినము గావింపబడుట చూచుటకు శ్రాయేలీయులు జీవించారు. ఐహిక విషయాలు నశించిపోవును మరియు అవి వాడిపోవును. దీనికి తారతమ్యంగా, క్రైస్తవుల నిరీక్షణ **పరలోకంలో భద్రపరచబడి యున్నది**. ఈ స్వాస్థ్యము **అక్షయమైనది మరియు నిర్మలమైనదై** యున్నది. అది **వాడబారనిదై** యున్నది. కాబట్టి క్రైస్తవులు ప్రభువు ప్రత్యక్షత కొరకు ఆతురతతో అపేక్షించాలని ఈ అపొస్తలుడు వారిని ప్రోత్సాహించాడు.

**వచనము 5.** జీవముతో కూడిన నిరీక్షణ నిమిత్తమై తిరిగి జన్మించినవారు, పరలోకంలో

స్వాస్థ్యము భద్రపరచబడినవారు, **దేవుని శక్తి చేత కాపాడబడుచున్నారు**. యేసును మృతులలో నుండి తిరిగి లేపిన అదే శక్తి (1:3, 4) క్రీస్తునందున్నవారిని కాపాడుతుంది. దేవుడు తన ప్రజలను "కాపాడును" (*phroureō*) మరియు వారి కొరకు స్వాస్థ్యమును కూడ కాపాడును, లేక "భద్రపరచును" (1:4; *tēreō*). "కాపాడుట"కు సంబంధించిన మొదటి పదము తరచుగా సైనిక సంబంధమైన కాపుదల సందర్భంలో ప్రయోగింపబడింది. దేవుడు రక్షణ విషయమైన ఉత్తరవాదత్వము గలవాడై యున్నాడు. ఆయన తన ప్రజలను కాపాడుటకు ఇష్టపడుచున్నాడు మరియు అందుకు ఆయన సమర్థుడై యున్నాడు.

దేవుని శక్తి క్రైస్తవుల పక్షంగా ఉన్నప్పటికిని, వారు స్వయంతృప్తితో ఉదాసీనులై యుండుటకు హేతువేమియు లేదు. కాపాడగల దేవుని శక్తిని వారు **విశ్వాసం ద్వారా** కార్యశీలంగా అనుభవింపవచ్చును. విశ్వాసమనేది కేవలము నిశ్చేష్టమైన ఆధారం కాదు. అది చురుకైన విశ్వాసనీయతతో కూడిన అవగాహనలో గల నమ్మకమై యున్నది. క్రైస్తవులు విధేయులై యుండుటకు పిలువబడి యున్నారు (1:2). దేవుడు తన శక్తి చేత స్వాస్థ్యమును భద్రపరచును మరియు తమ జీవితములను చైతన్యవంతముగా ఆయన వశముచేయువారిని కాపాడును. ఎఫ్. జే. ఎ. హోర్ట్ ఇలా వ్రాసాడు, "విశ్వాసమనేది దైవికమైన బలము దాని కార్యము చేయునట్లు దానిని తీసికొనివచ్చు మానవ పరిస్థితియై యున్నది."[7]

పేతురు పాఠకులు ఇదివరకే పంచుకొనిన దేవుని ఆశీర్వాదములు అర్థసహితమైనవై యున్నవి, కాని వారు ఎదుర్కొనిన మరియు ఎదుర్కొనుచుండిన పరీక్షలు అట్టి ఆశీర్వాదమలన్నియు ఇంకను అనుభవింపబడలేదని చెప్పుకొనుటకు సాక్ష్యమై యుండినవి. దేవుడు వారిని **కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగా నున్న రక్షణ కొరకు** కాపాడాడు. "సిద్ధముగా నున్న" అను పదమును అవశ్యముగా పట్టించుకొనవలెను. క్రైస్తవులు ప్రభువు ప్రత్యక్షతను ఆహ్వానించుటకును వారి స్వాస్థ్యమును సాధికారంతో పొందుటకు "సిద్ధముగా నున్నవారుగా" జీవించారు. ఇదే పత్రికలో, పేతురు "అయితే అన్నిటి అంతము సమీపమై యున్నదని" వ్రాయనైయుండెను (4:7). ఈ అపొస్తలునికిని తన పాఠకమహాశయులకును, "కడవరి కాలము" ప్రభువు ప్రత్యక్షముకానుండిన సుస్థిరమైన క్షణమై యుండింది. వారు ఎదురుచూపుతో జీవించుచుండిరి. "కడవరి కాలము" అని చెప్పుటకు పేతురు ప్రత్యక్షీకరణమనే అవగాహనతో గ్రీకు పదమును ప్రయోగించాడు. క్రీస్తు "బయలుపరచబడినప్పుడు" మానవ జాతికి తెలిసిన చరిత్ర అంతమయ్యిందని అర్థం.

### "పరీక్షల మూలమున వ్యాకులము చెందుట" (1:6–9)

**[6]ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు గాని అవసరమునుబట్టి నానావిధములైన శోధనలచేత, ప్రస్తుతమున కొంచెము కాలము మీకు దుఃఖము కలుగుచున్నది. [7]నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్షవలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును. [8–9]మీరాయనను చూడకపోయినను ఆయనను ప్రేమించుచున్నారు; ఇప్పుడు ఆయనను కన్నులార చూడకయే విశ్వసించుచు, మీ విశ్వాసమునకు ఫలమును, అనగా ఆత్మరక్షణను పొందుచు, చెప్ప**

**నశక్యమును మహిమా యుక్తమునైన సంతోషముగలవారై ఆనందించుచున్నారు.**

నాలుగు పర్యాయాలలో మొదటిసారి (1:6–9; 3:13–17; 4:12–19; 5:9, 10). తన పత్రికలోని అధిక శాతాన్ని పేతురు తన పాఠకులు అనుభవించచుండిన శ్రమలను పేర్కొనడానికి కేటాయించాడు. *paschō* ("శ్రమ") అను పదము పేతురు వ్రాసిన మొదటి పత్రికలో పన్నెండుసార్లు అగుపిస్తుంది, ఇది క్రొత్త నిబంధనలో ఒక్క చోట గల ఇదే విధమైన మూల గ్రంథ పాఠము కంటె ఎంతో పెద్దదిగా ఉన్నది. దుఃఖమును లేదా పరీక్షింపబడుటను సూచించు ఇతర పదములు అదనంగా ఐదుసార్లు అగుపిస్తాయి. వారెదుర్కొనుచుండిన పరీక్షలను వారు దేవుని సార్వభౌమాధికార దృక్పథంతో చూడాలని పేతురు తన పాఠకులను ప్రోత్సాహించాడు. తత్‌క్షణ పరిస్థితుల్లో, వారెదుర్కొనుచుండిన పరీక్షలు వారి విశ్వాసమును బలపర్చును. భవిష్యత్ దృక్పథంలో, వారి విశ్వాసము నిజమైనదేనని దేవుడు నిరూపిస్తాడు. శ్రమలను సహించువారికి, ప్రతిఫలము జీవకిరీటమై యుండును.

**వచనము 6.** వారి మనస్సులను సంసిద్ధం చేసిన తరువాత, తన పాఠకుల శ్రమల గూర్చి ప్రత్యక్షంగా సంబోధించడానికి పేతురు సంసిద్ధమయ్యాడు. ఆయన చర్చిస్తుండిన విషయం 'శ్రమ'యై యుండినప్పటికిని, ఆనందించుట, విలాపము కాదు, ప్రస్తుత చర్చనీయాంశమై యుండింది. వారు ఆనందించుటకు గల హేతువును ఆయన **ఇందు వలన** (*en hōi*) అను మాటల్లో సంక్షిప్తంగా పేర్కొంటున్నాడు. NASB బైబిల్ ఈ మాటలను అదే విధంగా అనువదించనప్పటికిని (2:12; 3:15–19; 4:4) ఇవి ఇదే పత్రికలో మరొక చోట ప్రయోగింపబడిన పదజాలమై యున్నది. పేతురు ఈ పదజాలమును ప్రయోగించిన ఇతర చోట్లకు వలెనే, "ఇందువలన" అను సర్వనామము, చర్చింపబడుచుండిన విషయానికి సంబంధించిన సాధారణమైన అవగాహనను సూచిస్తుంది, ఏదో ఒక నిర్దిష్టమైన విషయాన్ని కాదు. ఈ పత్రిక పాఠకులు నూతనముగా జన్మించినందునుబట్టి, క్రీస్తు పునఃరుత్థానము ద్వారా సజీవ నిరీక్షణను కలిగియుండుటనుబట్టి, వాడబారని స్వాస్థ్యము వారికున్నందునుబట్టి **మిక్కిలి ఆనందించారు**.

**అవసరమైనట్లయితే** (NASB చేత అనువదింపబడినట్లుగా) అను మాటలు పెడదారి పట్టిస్తున్నాయి. చర్చింపబడుచున్న విషయం భావవాచకమైన పరీక్షలు, తన పాఠకుల విషయంలో జరుగుతుందో లేదో అనే ఏదో ఒక విషయం కాదు. ఈ పదజాలమును, "అది అలా జరుగాల్సిందే గనుక" అని కెల్లి అనువదించాడు.[8] ఇచ్చట మరియు ఇదే పత్రికలో మరొక చోట, క్రైస్తవులు **నానావిధములైన శోధనల చేత దుఃఖము కలుగజేయబడిరి**. వారి విశ్వాసమునుబట్టి వారు మూల్యము చెల్లించుచుండిరి. పాపాము చేత పరిపాలింపబడు లోకంలో పరిశుద్ధులైన ప్రజలు జీవించునప్పుడు, లోకము వారిని ద్వేషించుటనుబట్టి ఇట్టి శోధనల అవసరత ఏర్పడింది. క్రైస్తవులు అనుభవించాల్సిన శ్రమలకు గల హేతువు విషయంలో, 1 యోహాను 3:12లో యోహాను క్రైస్తవులకు ఒక ప్రాముఖ్యమైన పరిజ్ఞానమును తెలియజెప్పాడు. కయీను తన సహోదరుడైన హేబెలును ఎందుకు చంపాడని ఆయన వారిని ప్రశ్నిస్తున్నాడు. వెనువెంటనే, "తన క్రియలు చెడ్డవియు, తన సహోదరుని క్రియలు నీతిగలవియునై యుండెను గనుకనే గదా?" అంటూ సమాధానం కూడ చెప్పుచున్నాడు. క్రైస్తవులు శోధనబాధలు ఆవశ్యకంగా ఎదుర్కొనాల్సిందే, ఎందుకనగా పరిశుద్ధతను

ఆస్వాదించువారిని లోకం ద్వేషిస్తుంది. అవి దేవుని మూలముగా అనివార్యంగా కలుగుచున్నవి కావు. అనగా క్రైస్తవ జీవితంలో శోధనబాధలుండవలెనని దేవుడు నిర్ధారించాడు.[9]

అతని పాఠకులు ఎదుర్కొనుచుండిన ఈ శోధనబాధల స్వభావమును పేతురు నిర్దిష్టంగా పేర్కొనలేదు. వారి పరీక్షలు నానావిధములైనవై యుండును. తీవ్రమైన పరీక్షలు అని చెప్పుకుంటే, క్రైస్తవులు చిత్రహింసలు పెట్టబడి యుందురు లేదా హతమార్చబడి యుందురు. ఇదే పత్రికలో అటుతరువాత, తన పాఠకులు ప్రభుత్వ పరిపాలకులకు లోబడవలెనని ఆయన వారిని బ్రతిమలాడుట యుక్తమని అపొస్తలుడు ఆలోచించాడు (2:13–17). క్రైస్తవులకును పౌర పరిపాలకులకు మధ్య బహుశా ఆశింపబడినంతటి సరైన సత్సంబంధములు లేకుండవచ్చునని ఇది సూచింపవచ్చును.[10] ఎగతాళి చేయబడుట మరియు పరిసర సమాజములో నుంచి బహిష్కరింపబడుట మరొక విధమైన శోధనయై యుండింది. సామాజిక సాంప్రదాయాలు మారుచుండునప్పుడు, అట్టి సమాజము ఎదుర్కొను కీడుల విషయంలో క్రొత్తగా వచ్చిన వారిని లేదా ప్రవేశపెట్టబడిన ఒక నూతన ఆదర్శమును నిందించుట సర్వసాధారణమే.

ఒక దాని తరువాత మరొకటి, మారి మారి, పేతురు పాఠకులు ఆర్థిక విషయాలకు సంబంధించిన ఇబ్బందులకు సహా అనుభవించి యుందురు. క్రీస్తునంగీకరించినవారు కొన్ని పర్యాయాలు సంత వీధుల్లో వ్యాపారలు చేసుకొనుట అతి కష్టంగా సాగుచుండింది. పంట ఫలాలను వారు అమ్మకం చేయలేకపోవుట వలన లేదా తయారు చేసిన వస్తువులను విక్రయింపలేకపోయినప్పుడు వారి జీవనోపాధికి ముప్పు వాటిల్లుచుండింది. ఈ శోధన బాధలు ఏవైనా, పేతురు మరియు తన పాఠకులు వాటిని సంతోషింపదగు సందర్భోచితమైన సదవకాశములుగా పరిగణించారు. క్రీస్తు వచ్చినప్పుడు వారు త్వరలోనే తమ సంపూర్ణ స్వాస్థ్యమును అనుభవించుదురనే నిరీక్షణతో క్రైస్తవులు ఆనందించారు. సమయము అతి తక్కువగా ఉన్నదనుటకు ఈ శోధనలు ఒక సంకేతమై యుండినవి (4:7); అందుచేత, అవి వారు ఆనందించుటకు ఒక హేతువయ్యాయి. ప్రస్తుత కాలంలో వారు కష్టనష్టములు ఎదుర్కొనుచుండినప్పటికిని, ఆనందం ఎక్కువ ఆధిపత్యం వహించింది.

**వచనము 7.** శ్రమ, మానవాళి అనివార్యంగా అనుభవించాల్సిన ఒక సార్వత్రిక అంశమై యున్నది, కాని దేవుడు ఏర్పరచుకొనినవారు ఎందుకు శ్రమలనుభవిస్తారని ఊహించుకోడానికి ఒకడు సాహసించినప్పుడు అది ఎంతో ప్రశస్తమైన సంగతౌతుంది. అతని స్నేహితుల శోధనబాధలు, వారి **విశ్వాసమునకు కలుగు పరీక్షకు నిలిచినవనుటకు రుజువుయుండినవని** పేతురు వ్రాయడం, అది ఆశింపబడని అంశమయ్యింది (యాకోబు 1:2, 3 చూడుము). ఎలీఫజు, యోబును "ఆదరించుచుండినవాడు" తేలికగా ఇలా పలికాడు. "దేవుడు గద్దించు మనుష్యుడు ధన్యుడు, కాబట్టి సర్వశక్తుడగు దేవుని శిక్షను తృణీకరింపకుము. ఆయన గాయపరచి గాయమును కట్టును, ఆయన గాయము చేయును, ఆయన చేతులే స్వస్థపరచును" (యోబు 5:17, 18). అయితే ఇట్టి మాట లతో ఈ పితామహుడు ప్రభావితం కాలేదు. "ఆయన ఆలకింపక పెనుగాలిచేత నన్ను నలుగగొట్టుచున్నాడు, నిర్నిమిత్తముగా నా గాయములను విస్తరింపజేయుచున్నాడని" యోబు జవాబిచ్చాడు (9:17).

పసిపాపలు మరియు వృద్ధులు ఎదుర్కొనుచుండు వాటితో సహా, శోధనబాధలు **దేవునికి**

**స్తుతి కలుగుటకును ఆయన మహిమపరచబడుటకు** ఉద్దేశింపబడినవై యున్నవనేది, నిజమేనా? దేవుడు శోధనబాధలు ఈ ఉద్దేశంతోనే పంపిస్తాడా? ఇటువంటి తుది అభిప్రాయం పేతురు మాటలను సవిస్తరంగా తెలియజెప్పుచున్నది. శోధనబాధలకు గల హేతువు ఒక ఎత్తైతే; వాటి ఫలితం మరొక ఎత్తౌతుంది. ఆయన మహిమపరచబడాలన్న తాత్పర్యంతో దేవుడు శోధనబాధలు కలుగజేయడు. దేవునికి లోకంపై సార్వభౌమాధికారం కలదు కాబట్టి ఆయన ప్రజలు శోధనబాధలు ఎదుర్కొనుచుండు సందర్భాల్లో సహితము ఆయన మహిమపరచబడగలడని పేతురు సెలవిస్తున్నాడు. ఈ సందర్భంలో మరొక పర్యాయం కెల్లి గారి అనువాదం సహాయకరంగా ఉంటుంది: "... విశ్వాసము, సువర్ణము కంటె ఎక్కువ ప్రశస్తమైందని కనుగొనబడవచ్చు ... గనుక తత్ఫలితంగా చివరకు నీ స్తుతి మరియు మహిమ నిమిత్తము పరిణమించవచ్చు ..."[11] శ్రమ అనేది దేవునికి ఎలా మహిమ కలుజేస్తుందో, దాని గూర్చి పౌలు యింకా ఎక్కువగా ఇలా విశదీకరిస్తున్నాడు:

> అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయపడుదము. ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వారా దేవునిప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది (రోమీయులకు 5:3-5)

దేవుని ప్రజలు, అగ్నిపరీక్షకు లోనగు లోహము వలె అగ్నివంటి కొలిమిలో నుంచి బయటికి వచ్చుట గూర్చిన అర్థాలంకారం, ప్రవక్తలకు సర్వసామాన్యమే (యెషయా 1:25; 48:10; యిర్మీయా 6:29, 30; యెహోషువ 22:18). జాన్ స్టాట్ ఇలా రచిస్తున్నాడు, "జీవితంలో ఎదురయ్యే ఆశాభంగములు మరియు ఆందోళనలు, ఒంటరితనము, శ్రమలు మరియు ఇబ్బందులను అర్థంచేసుకోడానికి, అవన్నీ మనలను క్రీస్తు సారూప్యముగలవారముగా మార్చవలెనను దృఢసంకల్పమునుబట్టి ప్రేమగల మన తండ్రి మనలను అభ్యసింపజేయు క్రమశిక్షణలోని ఒక భాగమై యున్నవని భావించుటయే ఒక మార్గమై యున్నది."[12]

క్రైస్తవ విశ్వాసం ఒక నిశ్చలమైన లక్షణం కాదు, ఒకడు కలిగియున్నాడా లేదా అనే విషయం అంతకన్నా కాదు. చెరసాల నాయకున్ని తీసికొనివెళ్లి అతనికి బాప్తిస్మమియ్యబడినప్పుడు అతడు కలిగియుండిన విశ్వాసం ఆ సమయంలో అది అందుకు చాలినదయ్యింది (అపొస్తలుల కార్యములు 16:33), కాని సంవత్సరముల తరబడి గడిచిన క్రైస్తవ జీవితము ద్వారా పుటము వేయబడిన తరువాత దాని నాణ్యతలో అది చెప్పుకోదగినంతగా భిన్నమైనదౌతుందని ఎవరైనా ఆశింపవచ్చు. హింసలను సహిస్తూ ప్రభువుతో సజీవమైన సంబంధాన్ని అనుభవించుట వలన విశ్వాసము యొక్క నాణ్యత బహుగా మెరుగుపడుతుంది. శోధనబాధలు ఎదురైనప్పుడు క్రైస్తవులు ఆనందిస్తారు ఎందుకనగా తద్వారా వారిలోని అపనమ్మకమను మష్టు కరిగింపబడి నిర్మూలింపబడుతుంది. ఇట్టి పరీక్షలు విశ్వాసము యొక్క యథార్థమైన నాణ్యతను బయటపెట్టును, కాని అవి లోతైన విశ్వాసము యొక్క వేళ్లను యింకా ఎక్కువ లోతుల్లోనికి కూడా పారజేస్తాయి. వారు "మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధిపొందవలెనను" మందలింపునిస్తూ అపొస్తలుడు తన రెండవ ఉత్తరమును ముగించాడు (2 పేతురు 3:18). విశ్వాసము పరీక్షల ద్వారా పుటము వేయబడునప్పుడు.

క్రైస్తవ విశ్వాసి కృపయందును జ్ఞానమందును అభివృద్ధిపొందును.

1:7లో, మరియు 1:5లోను, పేతురు **యేసు క్రీస్తు ప్రత్యక్షత** గూర్చి తన పాఠకులకు గుర్తుచేస్తున్నాడు. యేసు క్రీస్తు రెండవ రాకడ గూర్చిన తలంపులు పేతురు ఆలోచనల్లో ఎల్లప్పుడు మెదలుచుండినవి. "యేసు క్రీస్తు ప్రత్యక్షత" సంభవించినప్పుడు, క్రైస్తవ విశ్వాసము యొక్క "నిదర్శనము" లేదా "యథార్థత" వారి యొక్క మరియు ప్రభువు యొక్క మెప్పు, మహిమ మరియు ఘనతకే హేతువౌతుంది. మెప్పు, మహిమ మరియు ఘనత దేవునికి కలుగును ఎందుకనగా ఆయన తన ప్రజల జీవితాల్లో పరిశుద్ధతను ప్రబలం గావించాడు. అదే సమయంలో, ఆయన మెప్పు, మహిమ మరియు ఘనతను యథార్థమైన విశ్వాసం గల ప్రజల హృదయాల్లోనికి చొప్పిస్తాడు. తన పాఠకులు ప్రభువు ప్రదర్శించిన మాదిరిని అనుకరించాలని పేతురు ఆశించాడు. హెబ్రీయులకు 12:1, 2 ఇలా సెలవిస్తుంది, "... విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసు వైపు చూచుచు, ... ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడిపార్శ్వమున ఆసీనుడై యున్నాడు."

**వచనము 8.** తన పాఠకులు **ఆయనను చూడలేదని** చెప్పుచునే, వారు యేసులో కలిగియుండిన ఆనందము మరియు ఆయన ప్రత్యక్షత విషయమై వారికుండిన వాంఛ గూర్చి అపొస్తలుడు వారికి గుర్తుచేస్తున్నాడు. తన పాఠకులు వారి అనుభవాలను అతని సొంత అనుభవాలతో పోల్చుకొనవలెనని పేతురు ఆశించుట అసంభవం. ఉదా॥ వారు శరీరధారిగా చూడలేదు, కాని ఆయన చూసాడు. తన రెండవ పత్రికలో అపొస్తలుడు ఈ తారతమ్యాన్ని చూపించాడు (2 పేతురు 1:16, 17), కాని అందులో అతడు తన కన్నులార చూచిన వ్యక్తిగత సాక్ష్యమును ఎక్కువ సంగ్రహంగా వర్ణించాడు (1 పేతురు 2:23, 24; 5:1).

యేసు శరీరధారియై యుండిన విషయాన్ని ఈ సహోదరులు అనుభవపూర్వకంగా తెలిసికొనలేదని పేతురు గుర్తించాడు, కాని ఆయన అక్షరాలా శరీరధారియై వారి మధ్య ఉన్నంతగా వారు ఆయనను ప్రేమించారు. వ్యాకరణం **దృష్ట్యా, ప్రేమించుట, విశ్వసించుట**[13] మరియు **చెప్పనశక్యముగా ఆనందించుట** యను క్రియా పదములు విధివాచకములై యుండును, అలాంటప్పుడు దీని అనువాదము ఇలా వుంటుంది, "మీరాయనను చూడకపోయినను, ఆయనను ప్రేమిస్తున్నారు, ప్రస్తుతమందు మీరాయనను చూడకపోయినను, ఆయన యందు విశ్వాసముంచుతూ గొప్పగా ఆనందిస్తున్నారు." ఏది ఏమైనా, విధివాచకములైన ధ్వనింపులు ఈ సందర్భములో ఎబ్బెట్టుగా ఉంటాయి, గనుక సాధ్యత ఏమనగా, బహుశా, వాటిని కొట్టివేయటమే. ఈ క్రియలను మనము విధివాచకములకు బదులుగా నిశ్చయాత్మకములుగా పరిగణించినట్లయితే, గ్రీకు భాషలోని వర్తమాన కాలము పేతురు మాటలకు మెరుగు దిద్దును: "మీరాయనను చూడలేదు, కాని మీరు ఆయనను ప్రేమించుచునే యున్నారు. మీరాయనను ఇప్పుడు చూడకపోయినను, మీరాయన యందు విశ్వసిస్తూనే ఆయన యందు ఆనందిస్తున్నారు. మీ ఆనందము చెప్పనశక్యమైనదై యున్నది, మరియు అది ఈ క్షణము వరకును వహించు మహిమగలదై యున్నది."

భవిష్యత్తులోని ప్రత్యేక్షత గూర్చిన నిరీక్షణ విశ్వాసులు శ్రమ నొందునప్పుడు వారికి ధైర్యాన్ని కలుగజేయుచుండగా, వారు వర్తమాన కాలంలో ప్రభువుతోకూడ ప్రేమపూర్వకమైన సంబంధాన్ని సహితం అనుభవిస్తారు. క్రీస్తును అనుభవిస్తూ, ఆయనను ప్రేమిస్తూ, ఆయన ప్రేమలో ఆనందించుటకు ఆయను చూడాల్సిన అవసరం లేదు. మానవాళి ప్రేమ బైబిలులో అత్యధికంగా చెప్పుకోదగిన ప్రత్యక్షతయై యుండవలెనని దేవుడు కోరుచున్నాడు. ఈ విశాల విశ్వమునేలుచున్న దేవుడు ఆయన సృజించిన సృష్టి యంతటి గూర్చిన ఎరుకగలవాడు మాత్రమే కాదు గాని వాస్తవంగా ఆయన దానంతటిని ప్రేమిస్తున్నాడని తెలుసుకొనడం చాలినంత విస్మయమును కలిగించు విషయమై యున్నది. ఈ సృష్టి ఆయనను ప్రేమిస్తున్నదా లేదా అనే విషయంతో నిమిత్తము లేకుండానే ఆయన దాని గూర్చి చింతించుచున్నాడనే విషయం మానవుని అవగాహనకు అందని అంశముగానే మిగిలిపోయింది. అట్లయినను, లేఖనాల సార్వత్రిక సాక్ష్యము అదే. శేమ (ద్వితీయోపదేశకాండము 6:4 – “ఇశ్రాయేలూ వినుము” – యూదుల ప్రార్థనకు కేంద్ర బిందువు) యూదులు మరియు క్రైస్తవులు ప్రకటించుకొను విశ్వాస సూత్రములో ప్రధానాంశమై యున్నది. దేవుని ఏకత్వమును మోషే రూఢిపర్చిన తరువాత, అతడు, “నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను” అని చేర్చాడు (ద్వితీయోపదేశకాండము 6:5). ఇది ఆజ్ఞలన్నిటిలోకెల్లా ప్రధానమైన ఆజ్ఞ యని యేసే సెలవిచ్చాడు (మార్కు 12:29, 30). ఏ అవగాహన చొప్పునయైనా, దేవునికి మానవాళి ప్రేమ అవసరమా? దేవుడు మానవుల ప్రేమను ఆయనకు అవసరమైవున్న దాని కంటె అధికంగా కోరుచున్నాడని ఒప్పుకొంటూ క్రైస్తవులు ఎంతో ఆనందిస్తారు. అయినా గాని, ఆయన కోరుచున్నా, కోరకపోయినా, కనీసం ఏదో ఒక అవగాహన చొప్పున, ఆయన కోరుచున్నాడంటే అది ఆయనకు అవసరమై యున్నదను ధ్వనింపు నిస్తుందా? మనము ఈ ప్రశ్నలకు ఏ విధంగా జవాబిచ్చినా, పేతురు మాత్రం ఒక విషయాన్ని స్పష్టం గావిస్తున్నాడు: దేవుని ప్రాణాధారమైనంతటి సంబంధమును కలిగియుండుటకు, ఎవరైనాగాని ఆయన ప్రేమించుట అనివార్యము. పేతురు విషయంలో, దేవుని ప్రేమించుట మరియు యేసును ప్రేమించుట, ఎవరిని ప్రేమించినా, అది సరిసమానంగా ఒకే విషయమై యుండింది.

ప్రేమ మరియు విశ్వాసంతో కూడిన సన్నిహిత సంబంధము క్రొత్త నిబంధన యందంతటను అగుపిస్తుంది. ఈ రెండు మౌఖిక భావనలు, అవి ఒకటే కాకపోయినా, 1 కొరింథీయులకు 13వ అధ్యాయంలో గల వాక్యభాగాల ద్వారా విదితమౌతున్నట్లుగా, అవి ఒకదానితో మరొకటి సన్నిహితంగా ముడిపడి యున్నవి. చూచుట యను కొనసాగుచుండు ప్రక్రియ వైపు మన సావధానమును ఆకర్షించు అనిర్దిష్ట క్రియా విశేషణం (*idontes*, “చూచియుండి”) నుంచి వర్తమాన క్రియ (*horōntes*, “చూచుచున్నారు”) వైపు మళ్లి, పేతురు మరొక పర్యాయము స్వయంవిదితమైన విషయాన్ని తెలియజెప్పుచున్నాడు: “ఇప్పుడు ఆయనను కన్నులార చూడకయే, విశ్వసించుచున్నారు.” పేతురు తన పాఠకుల విషయంలో రూఢిపర్చుచున్న విషయం, అరుదుగా సంబంధము తెంచివేయబడిన విశ్వాసమై యున్నది. “విశ్వసించుము,” అని చెప్పుటకు పేతురు ప్రయోగిస్తున్న పదము ప్రకారమైన అవగాహన చొప్పున. ఈ పదము “నమ్మకముంచుము” అని అర్థమిస్తుంది. “మీరు ... యేసు క్రీస్తును ప్రేమించుచున్నారు మరియు ... విశ్వసించుచున్నారని” పేతురు సెలవిస్తున్నాడు. ప్రేమ

మరియు నమ్మకము బహు భద్రముగా సంధానం గావింపబడి యున్నవి.

ప్రేమ మరియు నమ్మకము కలిసి చక్కని ఫలితాన్నిస్తున్నాయి: వారు **చెప్పనశక్యమును మహిమ యుక్తమునైన సంతోషముగలవారై ఆనందించుచున్నారు**. క్రీస్తును గూర్చి మానవులలోని ఆందోళనతో కూడిన అవగాహనలో గల నాలుగు మెట్ల గూర్చి ఎడ్వర్డ్ గోర్డన్ సెల్విన్ విచక్షణా సహితంగా వివేచించాడు. మొదటిది, నిరీక్షణ. దాని వెనువెంటనే భౌతిక అనుభవము. మూడవది విశ్వాసం. నాలుగవది, "ధన్యతను కలుగజేయు కనుచూపు, విశ్వాసము నూతన దృష్టిని సంచరించుకొన్నప్పుడు ఇది ఏర్పడుతుంది."[14] విశ్వాసి చేత అనుభవింపబడు ఆనందాన్ని అర్థంచేసుకోడానికి అవిశ్వాసికి కష్టంగా ఉంటుంది, మరొక ప్రక్క అట్టి ఆనందాన్ని అవిశ్వాసి అభినందించు తీరులో దానిని అభివ్యక్తము చేయుట విశ్వాసికి కష్టంగా ఉంటుంది. విశ్వాసి ఆనందం "చెప్పశక్యమైనదై" యున్నప్పటికిని, అది జ్యోతిర్మయమైనదై, "మహిమతో నిండి" యుంటుంది మరియు విశ్వాసి చుట్టూర మరియు అతడు చేయుచుండు సమస్త కార్యములను క్రీస్తు సన్నిధి ప్రసన్నత యొక్క ప్రకాశమానమైన తేజస్సుతో చుట్టుముట్టి యుంటుంది.

**వచనము 9.** గ్రీకు భాషను అనుసరిస్తూ, NASB 6-9 వచనములను ఒకే సంకీర్ణ వాక్యంగా అనువదిస్తుంది. పేతురు సంబోధించుచుండిన క్రైస్తవులు **వారి విశ్వాసమునకు ఫలమును, అనగా ఆత్మ రక్షణను పొందుట** యను ప్రక్రియ గుండా వెళ్లుచుండిరి. పేతురు పాఠకుల రక్షణ ఒక భవిష్యత్ మేలై యుండిందను అవగాహన ఉండింది, అనగా యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు ప్రాప్తించు విషయమై యుండింది, కాని మరొక ప్రక్క రక్షణ అనుభవపూర్వకమైన ఒక వాస్తవమై యుండినదను అవగాహన కూడ ఉండింది. దాని అంతిమ అనుభవం గూర్చిన నిరీక్షణగలవారై యుంటూనే, వారు దానిని పొందుచుండిరి.

క్రొత్త నిబంధనలో, "రక్షణ," విశ్వాసముతో సాధ్యమైనంత సమీపంగా ముడిపడి యున్నది. "మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు" అని పౌలు రచించాడు (ఎఫెసీయులకు 2:8). విశ్వాసము కార్యశీలమై భావనయై యున్నది. బొత్తిగా భ్రష్టత్వముతో నిండిన మానవుడు క్రీస్తు నందు విశ్వాసముంచడానికి ఎంతో ఘనమైంది ఏదో ఒకటి చేయడం ఎలా సాధ్యమౌతుందనే విషయాన్ని వివరించడానికి క్రొత్త నిబంధన రచయితలు తమ్మునుతాము ఇబ్బందిపర్చుకోలేదు. మానవులు ఒకసారి బొత్తిగా భ్రష్టత్వముతో నిండియున్న కుంపటిలో కూరుకుపోయారంటే, విశ్వసించుట ఒక సమస్యయౌతుంది. క్రొత్త నిబంధన ప్రకారం ప్రజలు విశ్వసించారు, ఎందుకనగా విశ్వసించడానికి సహేతుకమైన హేతువులున్నాయి: (1) యేసు మృతులలో నుండి లేచుట వలన ఆయన క్రీస్తై యున్నాడని ఘోషింపబడింది (రోమీయులకు 1:1-7). (2) యేసు జీవితమును, మరణమును, మరియు పునఃరుత్థానమును తమ కన్నులార చూచి సాక్ష్యమిచ్చిన వారిని కొట్టిపారేయడం కష్టంగా ఉండింది (యోహాను 21:24). (3) విశ్వసించినవారి జీవితాల్లో పరిశుద్ధాత్మ పనిచేసాడు (గలతీయులకు 3:2; 4:6).

విశ్వాసమునకు ఫలితంగా, రక్షింపబడినవారి సంపూర్తి మూర్తిమంతము, వారి "ఆత్మలు," వాటి సంపూర్ణతలో యిక మీదట బయలుపరచబడనైయున్న నిత్యజీవ సంబంధమైన సకల మహిమలను సంతరించుకొంటాయి. ఒకని ఆత్మ వాని సామూహిక ఉనికిలో నుంచి వేరుచేయబడిన ఏదో ఒక భాగమై యున్నదని అర్థంచేసుకొనబడకూడదు.

వాడొక సంపూర్ణ వ్యక్తిగా రక్షింపబడి యున్నాడు.

## ప్రవక్తల చేత సేవింబడుచున్నారు (1:10–12)

**10–11మీకు కలుగు ఆ కృపనుగూర్చి ప్రవచించిన ప్రవక్తలు ఈ రక్షణనుగూర్చి పరిశీలించుచు, తమయందున్న క్రీస్తు ఆత్మ క్రీస్తు విషయమైన శ్రమలనుగూర్చియు, వాటి తరువాత కలుగబోవు మహిమలనుగూర్చియు ముందుగా సాక్ష్యమిచ్చునపుడు, ఆ ఆత్మ, యే కాలమును ఎట్టి కాలమును సూచించుచువచ్చెనో దానిని విచారించి పరిశోధించిరి.**
**12పరలోకమునుండి పంపబడిన పరిశుద్ధాత్మవలన మీకు సువార్త ప్రకటించినవారిద్వారా మీకిప్పుడు తెలుపబడిన యీ సంగతులవిషయమై, తమకొరకు కాదు గాని మీకొరకే తాము పరిచర్య చేసిరను సంగతి వారికి బయలు పరచబడెను; దేవదూతలు ఈ కార్యములను తొంగిచూడ గోరుచున్నారు.**

వారెదుర్కొనుచుండిన శ్రమలు మరియు వారు ఆనందంగా అనుభవించుచుండిన రక్షణ, దేవుని విషయంలో, అంతా జరిగిపోయిన తరువాత అది వారి గూర్చి ఆయనకు తట్టిన తలంపు కాదని తన పాఠకులు తెలుసుకొనవలెనని పేతురు ఆశించాడు. వారు ఈ విషయాన్ని ఎరిగియున్నా ఎరుగకపోయినా, చారిత్రాత్మక సంఘటనల గమన క్రమంలో దేవుడు తన చిత్తాన్ని నెరవేర్చుకొనుచుండెను.

**వచనములు 10–12.** యేసు, దేవుని సంకల్పములు మరియు వాగ్దానముల నెరవేర్పైయున్నాడనేది సువార్త సందేశంలోని ఒక ప్రాముఖ్యమైన అంశమై యున్నది. యేసు మరియు ఇతరులు ప్రవక్తలను తరచుగా విన్నవించుకున్నారు. మెస్సీయా రాకడ గూర్చి ప్రవక్తలు పాత నిబంధనలో తెలియజెప్పిన విషయాలు యేసు యొక్క మూర్తిమంతములోను ఆయన నిర్మించిన సంఘంలోను నెరవేరాయి. ప్రవక్తలు పాత నిబంధనకు కట్టుబడి యుండలేదనే విషయాన్ని మనము పట్టించుకొనకుండా ఉండవచ్చు. సమకాలీన ప్రవక్తలు తొలి శతాబ్దమునాటి సంఘ జీవితంలో ప్రాముఖ్యమైన పాత్రలు వహించారు. సంఘము "అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద కట్టబడినదని" (ఎఫెసీయులకు 2:20), లేదా క్రీస్తు మర్మము "దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకు ప్రవక్తలకును బయలుపరచబడి యున్నదని" (ఎఫెసీయులకు 3:5), లేదా "ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను నియమించెనని" (4:11) పౌలు రచించాడంటే, పౌలు మనస్సులో క్రొత్త నిబంధన ప్రవక్తలుండిరని స్పష్టమౌతుంది. ఆత్మ వరముల గూర్చి చర్చిస్తూ, పౌలు, "మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపొస్తలులుగాను, కొందరిని ప్రవక్తలనుగాను … నియమించెనని" రచించాడు (1 కొరింథీయులకు 12:28). ప్రవక్తలు అని పిలువబడినవారు కూడ మనకు తటస్థపడుతారు, వారిలో అగబు, యూదా, మరియు సీల ఉన్నారు (అపొస్తలుల కార్యములు 11:27, 28; 15:32). యోహాను, క్రైస్తవులను అబద్ధ ప్రవక్తల గూర్చి హెచ్చరిస్తున్న విషయాన్ని గమనించినప్పుడు (1 యోహాను 4:1), సంఘము నిజమైన ప్రవక్తల గూర్చి ఎరిగియుండెనను ధ్వనింపు కలుగుచున్నది.

పేతురు మనస్సులో ఉండిన **ప్రవక్తలు** పాత నిబంధన ప్రవక్తలని మనము వెంటనే

అనుకొనాల్సిన అవసరం లేదు. ప్రస్తుతము చర్చింపబడుచున్న ప్రవక్తలు క్రైస్తవ ప్రవక్తలై యుండిరంటూ సెల్విన్ ఒప్పింపు కలుగునట్లుగా వాదిస్తున్నాడు.[15] వారు బహుశా **మీకు కలుగు ఆ కృపను గూర్చి ప్రవచించిన ప్రవక్తలు** (1:10), **మీకు సువార్త ప్రకటించినవారిలో** (1:12) ఉండియుండవచ్చు. 10వ వచనం యొక్క అర్థానువాదం ఎక్కువగా ప్రవక్తలు ఎవరై యుండవచ్చునని పాఠకులు అర్థంచేసుకొను విషయంపై ఆధారపడి యుంటుంది గనుక, సెల్విన్ వాదమును కొంచెము లోతుగా పరిశీలించుట ప్రయోజనకరంగా ఉంటుంది.

మొదటిది, అనువాదంలో ... **వచ్చెదరు** అనే మాటను NASB చేర్చినప్పుడు, అవి *వాలు అక్షరాలలో* వ్రాయబడినప్పటికిని, అది అనవసరంగా అనువదిస్తుందని మనము గమనిస్తున్నాము. ఈ మాట గ్రీకు భాషలో లేదు. సాధ్యమైనంత అక్షరార్థముతో అనువదింపబడిన మీదట, 1 పేతురు 1:10 ఇలా వుంటుంది, "మీ కొరకైన కృపను సంబంధించి ప్రవచించిన ప్రవక్తలు ఏ రక్షణ గూర్చియైతే వారు ప్రవచించిరో, వారు దానిని జాగ్రత్తతో విచారిస్తూ పరిశీలించారు." యేసు మరియు ఆయన సంఘము గూర్చి ప్రవచించిన పాత నిబంధన ప్రవక్తలను క్రొత్త నిబంధన తరచుగా పేర్కొంటుంది, కాని పాత నిబంధన ప్రవక్తలు **పరిశీలించుచు విచారించి పరిశోధించిరని** పేతురు చెప్పడమనేది అనుకొనని అంశంగా ఉన్నది.

ప్రవక్తలు దేని గూర్చి విచారించి పరిశీలించారు? వారు వ్రాతమూలకంగా ఉండిన మూలాధారలలో నుంచి ఒక సందేశాన్ని విచారించారనేది పేతురు అర్థమా? బహుశా వ్రాత మూలకంగా ఉండిన మూలాధారాలను ప్రవక్తలు వెదకవలసి యుండినదను విషయాన్ని ఆ మాటలు అంత గట్టిగా నొక్కిచెప్పకపోవచ్చును, కాని వాటిని అలా అర్థం చేసుకొనడం సహజమే. అయితే, వ్రాతమూలకమైన మూలాధారాలను లేక మౌఖిక మూలాధారాలను విచారించడం పాత నిబంధన ప్రవక్తలు చేసిన పని కాదన్నట్టు అగుపిస్తుంది గనుక అదొక సంశయాత్మకమైన ప్రశ్నను లేవదీస్తుంది. పౌలు వలె (గలతీయులకు 1:1), వారికి అందింపబడిన సందేశాలను వారు ప్రభువు నుంచి సూటిగా పొందారని వారు ధ్రువీకరించారు (ఆమోసు 7:14, 15 చూడుము). పాత నిబంధన ప్రవక్తలు అంతకు పూర్వపు వ్రాతమూలకమైన మూలాధారాల నుంచి సందేశములను పొందనట్లయితే, క్రీస్తు, సంఘము, మరియు సంఘము సజీవంగా నిలిచియుండాల్సిన పరిస్థితుల గూర్చి పాత నిబంధన సాక్ష్యమిచ్చుచుండిన విషయాల వివరాల నిమిత్తము క్రొత్త నిబంధన కాలము నాటి ప్రవక్తలు దాని మూల గ్రంథ పాఠములను వెదకియుందురని ఒకరు సులభంగా ఊహించుకొనవచ్చు. ఉదాహరణంగా, పౌలు, థెస్సలొనికయలోని సమాజమందిరములో నిలువబడి లేఖనాల ఆధారంగా, "క్రీస్తు శ్రమపడవలసి యుండినదనియు ... లేఖనములలో నుండి దృష్టాంతములనెత్తి విప్పి చెప్పుచు" తర్కించాడు (అపొస్తలుల కార్యములు 17:2, 3).

ఇంకా, **తమ యందున్న క్రీస్తు ఆత్మ** ప్రవక్తలు చేసిన పనులను సూచిస్తూ వచ్చాడని పేతురు రచిస్తున్నాడు. ప్రస్తుతం పాత నిబంధన ప్రవక్తలు చర్చింపబడుచున్నట్లయితే, దేవుని ఆత్మ, ఆ మాటకొస్తే పరిశుద్ధాత్మ వారిలో ఉండినాడని పేతురు వ్రాస్తాడని ఒకరు ఆశిస్తారు. పాత నిబంధన ప్రవక్తలలో క్రీస్తు **ఆత్మ** పనిచేయుచుండెనని అపొస్తలుడు చెప్పడమనేది ఆశింపబడని అంశం. సహజంగానే, అది అసాధ్యమేమీ కాదు; కాని పాత నిబంధన ప్రవక్తలలో క్రీస్తు ఆత్మ పనిచేసాడని క్రొత్త నిబంధనలో ఆరోపించడం, అది

మునుపు లేని విషయమౌతుంది. మరొక ప్రక్క, క్రొత్త నిబంధన కాలము నాటి ప్రవక్తల పనులు సూచించినవాడు "తమయందున్న క్రీస్తు ఆత్మ" అంటూ పేతురు ఆరోపిస్తాడని ఒకరు భావింపవచ్చు.

1 పేతురు 1:11లో అనువదించుటకు కష్టంగా ఉన్న గ్రీకు భాషలోని ఒక పదజాలమున్నది, అందుచేత ఇచ్చట అనువదించడానికి కష్టంగా ఉన్నది. ఈ సమస్య అటుతరువాత సవివరంగా చర్చింపబడింది, కాని ప్రస్తుతానికి, NASBలో **యే వ్యక్తిని లేక యే కాలమును సూచించుచు వచ్చెనో** అని వ్రాయబడి యున్న మాటలు, NIVలో "సమయమును మరియు పరిస్థితులను కనుగొనుటకు ప్రయత్నించుచుండను" అని అర్థమిచ్చు మాటలు వ్రాయబడి యున్నవనే విషయాన్ని గమనించండి. ఈ పదజాలమంతా, ప్రవక్తలు ఒక వ్యక్తి, అనగా. యేసు క్రీస్తు గూర్చి విచారించి పరిశోధించుచుండిరను ధ్వనింపునివ్వాల్సిన అవసరం లేదు. బహుశా వారు ఆది విశ్వాసుల క్రైస్తవ అనుభవాలుగా పరిణమించిన "కాలమును మరియు పరిస్థితులను" విచారించి పరిశీలించుచుండవచ్చు.

ప్రవక్తలలో ఉండిన **ఆత్మ క్రీస్తు విషయమైన శ్రమలను గూర్చి సూచించాడని** పేతురు చెప్పుచున్నాడు, గనుక ఈ మాటలు సమస్యను పరిష్కరిస్తున్నాయి. క్రీస్తు శ్రమలను ప్రవక్తలు ప్రవచించితియుండినట్లయితే, అవశ్యముగా వారు పాత నిబంధన ప్రవక్తలై యుందురు. ఏది ఏమైనా, *ta eis Christon pathēmata*. అనునది గ్రీకు పదజాలమై యున్నది. ఈ ప్రస్తావన క్రీస్తు శ్రమల గూర్చినదైతే, గ్రీకు పాఠకుడు *ta tou Christou pathēmata* అను పదజాలమును లేదా ఇదే విధమైన పదజాలమును ఆశించి యుండును. వాస్తవానికి, పేతురు 4:13 మరియు 5:1లో ప్రయోగించిన పదములు ఇవే. చర్చింపబడుచుండిన విషయం "క్రీస్తు" శ్రమలై యుండినదని *eis christon* అను పదజాలము సూచించుట అత్యంత అసాధారణమైన సంగతౌతుంది. అపొస్తలుల కార్యములు 2:38లో *eis aphesin tōn hamartiōn* అను పదజాలము "పాపక్షమాపణ నిమిత్తము" అను సమాన అర్థము నిచ్చుచున్నట్టుగా ఇచ్చట "క్రీస్తు నిమిత్తము" అనేది ఆశింపబడిన అనువాదమై యున్నది. పేతురు వ్రాసిన మొదటి పత్రికలో క్రైస్తవులు అనుభవించుచుండిన శ్రమలు ఒక ముఖ్యమైన భాగమై యున్నదని మనము జ్ఞాపకము చేసికొన్నప్పుడు, "క్రీస్తు విషయమైన [పాఠకుల] శ్రమలు" అనే అర్థం పత్రికలోని విశాల సందర్భానికి సముచితంగా సరిపోతుంది. క్రొత్త నిబంధన ప్రవక్తలు "క్రీస్తు నిమిత్తము" విశ్వాసులు అనుభవించనై యుండిన శ్రమల కాలము మరియు పరిస్థితుల గూర్చిన ముందు సూచనల కోసం పాత నిబంధనను మరియు యేసు పలుకులను విచారించి పరిశోధించారనే సాధ్యత, సమంజసమైన సంగతి మాత్రమే కాదు, అది సంభవనీయమైన సంగతై యున్నది.

ప్రవక్తలు క్రీస్తు విషయమైన శ్రమలు **వాటి తరువాత కలుగబోవు మహిమల** గూర్చి ప్రవచించారని పేతురు చెప్పుచున్నాడు. NASB మరియు NIV అక్షరార్థమైన అనువాదము నిస్తున్నాయి. "మహిమలు" అని అనువదింపబడిన గ్రీకు నామవాచక పదము బహువచనంలో ఉన్నది. ఈ ప్రస్తావన యేసు పునఃరుత్థానుడైనప్పుడు లేక ఆరోహణమైనప్పుడు దేవుడు ఆయనకిచ్చిన మహిమ గూర్చినదైనట్లయితే, పేతురు బహు వచనమును ప్రయోగించుట వింతైన విషయమౌతుంది. మరొక ప్రక్క, అపొస్తలుడు విశ్వాసుల చెప్పనశక్యమైన, "మహిమాయుక్తమైన" (1 పేతురు 1:8) సంతోషమును సూచిస్తున్నట్లయితే, అది క్రీస్తు తిరిగి

వచ్చినప్పుడు క్రైస్తవులకు చెందిన బహు వచనంలోనిదై మనము ఆశిస్తున్నదై యుంటుంది. పాత నిబంధన ప్రవక్తలు క్రీస్తు విషయమైన మహిమలుప్రస్తావించుట కంటె, క్రొత్త నిబంధన ప్రవక్తలు హింసింపబడుచుండిన విశ్వాసుల కోసం వేచియుండిన "మహిమలు" ప్రవచించి యుందురనేది ఎక్కువ సంభవనీయమై యున్నది. ఈ హేతువులన్నిటినిబట్టి, ప్రవక్తల గూర్చి అనగా 1:10-12లో పేర్కొబడినవారి గూర్చి, వారు క్రొత్త నిబంధన ప్రవక్తలై యుండిరని తలంచుట ఉత్తమము. దీని వెనువెంట నున్న వివరణము దీని ఆధారంగానే కొనసాగుచుండును.

1:10లోని **రక్షణ** అను పదము తొమ్మిదవ వచన కొనసాగింపై యున్నది. క్రైస్తవ విశ్వాసము యొక్క పర్యవసానము ఆత్మల రక్షణయై యున్నది. క్రొత్త నిబంధన ప్రవక్తల పనుల గూర్చి మనకు ఎక్కువగా తెలియదు. అగబు, ప్రవక్తలకు ఎవ్విధమైన సూచనగానైనను ఉన్నట్లయితే (అపొస్తలుల కార్యములు 11:27, 28; 21:10, 11), ప్రవచించుట పాత నిబంధన ప్రవక్తల పనుల్లో కంటె, క్రొత్త నిబంధన ప్రవక్తల పనుల్లోనే అతి ముఖ్యమైన అంశమై యుండిందని అర్థమౌతుంది.[16] అగబు రంగంలోనికి ప్రవేశించినప్పుడు, అది ఆది సంఘ చరిత్ర తొలి రోజులై యుండినవనేది, బహుశా పెంతెకొస్తు తరువాత పదిహేను సంవత్సరములైనా గతించియుండకపోవచ్చుననేది గమనార్హమైనదై యున్నది. అగబు పరిచయము చేయబడుచున్న సామాన్యమైన విధానము సంఘములో ప్రవక్తలు అదివరకే ఉండిరని భావింపబడిన విషయాన్ని సూచిస్తుంది. క్రొత్త నిబంధన ప్రవక్తలు భవిష్యత్తు గూర్చి మాత్రమే ప్రవచించుట కాదు, కాని దేవుని ప్రత్యక్షత వెల్లడింపబడిన కొలది సంఘము చేపట్టనై యుండిన పురోగమనము గూర్చిన సమాచారాన్ని వెదకుటలో పాత నిబంధనను మరియు యేసు పలుకులను జాగ్రత్తగా విచారించి పరిశోధించారని కూడ పేతురు సూచిస్తున్నాడు. సంఘములో ప్రవక్తలుండుట యేసు పలికిన పలుకులను మరియు ఆయన చేసిన క్రియల వివరాలను వ్రాసుకోవాలని ఆశించిన విశ్వాసులకు ఉరవడితో కూడిన ఉత్తేజాన్ని సమకూర్చిందని అనుకొనడం అరుదైన విషయమై యున్నది. సంఘము సువార్తలను ఎలా మరియు ఎందుకు సిద్ధంచేసిందో యను వివరము ప్రవక్తల ద్వారా మనకు లభించవచ్చును.

వ్రాతమూలకము మరియు మౌఖికమునైన మూలాధారముల గూర్చిన వారి పరిశోధన ఆధారంగా, క్రొత్త నిబంధన ప్రవక్తలు "మీకు కలుగు కృప" (1:10) గూర్చి మనకు తెలియజెప్పారు. పేతురు "కృప" అనే పదాన్ని సాంప్రదాయికమైన అవగాహన చొప్పున ప్రయోగిస్తున్నాడు, అది "కృపాసహితము" లేక "ఆకర్షణీయము" అను అర్థమునిస్తుంది. అదంతా కృపాసహితమైన దేవుని సమస్త కార్యమును గూర్చినదై యున్నది గనుక రక్షణ దాని పరాకాష్ఠయై యున్నదని" కెల్లి వ్రాస్తున్నాడు.[17] ప్రవక్తలు ప్రవచించిన కృప "మీ కొరకు" (*eis humas*), అనగా, పేతురు పాఠకుల కోసం ఉద్దేశింపబడినదై యుండింది. ఈ క్రైస్తవులు అత్యధికంగా అన్యజనుల నేపథ్యం నుంచి వచ్చినవారై యుండిరి, యూదుల నేపథ్యం కాదు (1:14, 18పై గల వాఖ్యానము చూడుము).[18] అన్యజనుల విషయంలో ఆది సంఘము బహు తీవ్రంగా పోరాడిందని అపొస్తలుల కార్యముల గ్రంథం మరియు గలతీయులకు వ్రాయబడిన పత్రిక స్పష్టం గావిస్తున్నాయి (ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 11:2, 3; 15:5; 21:20; గలతీయులకు 5:4). అన్యజనులు క్రైస్తవులుగా మారునప్పుడు

మోషే ధర్మశాస్త్రమును అంటిపెట్టుకొని యుండాల్సిన అవసరమున్నదా? ఇట్టి తలంపును తృణీకరించిన పౌలు మరియు ఇతరులకు మద్దతియ్యడానికి యూదుల నేపథ్యంగల క్రొత్త నిబంధన ప్రవక్తలు బహుశా ముఖ్యమైనవారై యుండవచ్చును. అన్యజనులు సహితము దేవుని కృపలో భాగం పంచుకొనుచుండవలెనని సంఘంలోని ప్రవక్తలు ప్రవచించారని, ఎంతో కాలం నుంచే, పేతురు చెప్పుచున్నట్లగుపిస్తుంది.

ప్రవక్తలు "తమయందున్న క్రీస్తు ఆత్మ సూచించుచుండిన వ్యక్తి లేక కాలమును" తెలిసికొనుటకు వెదకుచుండిరి. ఇదివరకు పేర్కొనినట్టుగా, అనువాదములు 11వ వచనంతో వ్యవహరిస్తున్న తీరులో భిన్నముగా ఉన్నాయి. NIVలోని పదజాలము "కాలము మరియు పరిస్థితులను కనుగొనుటకు ప్రయత్నించుచుండిరి" అని అర్థమిస్తున్నది; KJVలో కూడ ఇదే విధంగా ఉన్నది. *Eis tina ē poion kairon*. అనేది కష్టమైన పదజాలమై యున్నది. ప్రశ్నార్థకముగా నున్న సర్వనామము *tina* ఒంటిగానే ఉంటూ, "ఏ వ్యక్తియైతే" అని అర్థమీయవచ్చును, లేదా అది *poion kairon*తో కలుపబడిన వ్యాఖ్యానముగా "ఏ కాలము లేక ఏ విధమైన కాలము" అని అర్థమీయవచ్చును, ఈ రెండవ విధంగా అర్థంచేసుకొనబడినప్పుడు, క్రైస్తవులు క్రీస్తు కొరకు అనుభవించు శ్రమలు ఏ కాలములో సంభవింపవచ్చునో, మరియు ఎట్టి పరిస్థితులలో ఎదురౌనో యని క్రొత్త నిబంధన ప్రవక్తలు విచారించి పరిశోధించారనేది సలహాయై యున్నది. మొదటి విధానంలో అర్థం చేసుకొనబడినప్పుడు, పాత నిబంధన ప్రవక్తలు దేవుడు వాగ్దానము చేసిన వాని గూర్చి విచారించి పరిశోధించారని తెలుస్తుంది. వ్యాకరణ రీత్యా, పదజాలము ఈ రెండు విధాలుగా అర్థం చేసుకొనబడవచ్చును. ఈ రెండు అనువాదాల విషయంలో సందర్భాన్ని ఆధారం చేసుకొని వాదించాల్సి వుంటుంది. పేతురు ప్రస్తావిస్తున్న విషయం క్రొత్త నిబంధన ప్రవక్తలై యున్నారనేది సందర్భం తెలియజెప్పుచున్న తర్కమై యున్నది. విషయం ఇలా వున్నప్పుడు, NIV లేదా KJV అనువాదం ఎంపిక చేసుకొనబడవలసినదై యున్నది. "క్రీస్తు విషయమైన శ్రమలను గూర్చియు, వాటి తరువాత కలుగబోవు మహిమలను గూర్చియు" అనే పదజాలమును మనము ఇదివరకే చర్చించాము. "క్రీస్తు కొరకైన శ్రమలు" అనే అనువాదం వ్యాకరణ రీత్యా మరియు సందర్భము దృష్ట్యా "క్రీస్తు యొక్క శ్రమలు" అనే అనువాదం కంటె ఉత్తమంగా ఉండునని మేము నమ్ముచున్నాము. "క్రీస్తు కొరకైన శ్రమలు" అని మనము ఒకసారి పరిగణించామంటే, పేతురు మనస్సులో ఉన్న "మహిమలు" క్రైస్తవులు ఎదురుచూచుచున్న యుగాంత మందలి మహిమలై యున్నవని స్పష్టమౌతుంది.

1:10-12 యొక్క అర్థవివరణ పాఠకులు "క్రీస్తు యొక్క శ్రమల" గూర్చి ప్రస్తావించినా లేక "క్రీస్తు కొరకైన శ్రమల" గూర్చి చెప్పుకున్నా, అది *ta eis Christon pathēmata* అను మాటలను అర్థం చేసుకొను తీరుపై ఆధారపడి యుంటున్నది. ఈ ప్రశ్నలు జటిలమైనవై యున్నవి, కాని అనేక హేతువుల మూలాన "క్రీస్తు కొరకైన శ్రమలు" అనే అనువాదం ఎంపిక చేసుకొనబడవలసినదై యున్నది. హేతువుల సారాంశం ఈ విధంగా ఉన్నది: (1) మనకు ప్రవక్తల పనుల గూర్చి తెలిసిన దాని వలన, క్రీస్తు స్వయంగా అనుభవించిన శ్రమలను వారు అర్థంచేసుకొనుటకు తోడ్పడునట్లు, క్రొత్త నింధన ప్రవక్తలు లేఖనాలను విచారించి పరిశోధించి యుందురనేది అత్యంత సంభవనీయమైన సంగతై యున్నది. (2) క్రొత్త నిబంధన ప్రవక్తల యందుండి పనిచేయుచుండిన క్రీస్తు ఆత్మ సంగతి సంపూర్ణంగా అర్థంచేసుకోదగినదై

యున్నది. పాత నిబంధన ప్రవక్తలలో "క్రీస్తు యొక్క ఆత్మ" పనిచేయుచుండెనని పేతురు చెప్పడం ఆశింపబడని సంగతై యున్నది. (3) గ్రీకు విభక్తి ప్రత్యయము *eis* గూర్చి, "క్రీస్తు యొక్క శ్రమలు" అనే అనువాదము కంటె, "క్రీస్తు కొరకైన శ్రమలు" అనే అనువాదము ఉత్తమ అవగాహనను కలుగజేస్తుంది. (4) యేసు క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు క్రైస్తవులు అనుభవించనై యుండిన మహిమలే పేతురు మనస్సులో ఉండియున్నట్లయితే, "మహిమలు" బహువచనంలో ఉండుట సహజమే ఈ బహువచనం, యేసు సిలువవేయబడిన తరువాత ఆయన అనుభవించిన శ్రమలను సూచించినట్లయితే, అది బలవంతంగా రుద్దబడుతుందనే చెప్పవచ్చు. ఈ హేతువులనుబట్టి, పేతురు ప్రస్తావిస్తున్న ప్రవక్తలు క్రొత్త నిబంధన ప్రవక్తలై యుండిరని అర్థం చేసుకొనుట ఉత్తమం.[19]

క్రైస్తవుల శ్రమల విషయమైన కాలము మరియు తీరు గూర్చి వారు విచారించి పరిశోధించుట ద్వారా **వారు తమ్మును తాము సేవించుకొనలేదు, కాని మీకు సేవచేయుచుండిరని** దేవుడు ప్రవక్తలకు బయలుపర్చాడు (1:12). పరిశుద్ధులకు సేవ చేయుట ప్రవక్తల పరిచర్య యొక్క గురియై యుండింది. ఆయన ఒక అపొస్తలుడు మరియు ఒక ప్రవక్తయునై యుండెనని పౌలు తనను తాను పరిగణించుకున్నాడు (1 కొరింథీయులకు 14:5, 6). ఈ రెండు హోదాలలోను, ఆయన ప్రకటించిన సువార్తకు ఫలితంగా క్రీస్తును అంగీకరించిన వారికి ఒక దాసుడుగా ఆయన వహించాల్సి వుండిన తన పాత్రను అర్థంచేసుకున్నాడు. "నేను అందరి విషయము స్వతంత్రుడనై యున్నను, ఎక్కువ మందిని సంపాదించుకొనుటకై అందరికిని నన్ను నేనే దాసునిగా చేసికొంటిని" (1 కొరింథీయులకు 9:19). క్రైస్తవులు క్రీస్తు యెడల విశ్వసనీయమైనవారుగా నిలిచియుండుటకు, వారికి లభించగలిగిన ప్రోత్సాహమంతా లభించుట అత్యావశ్యకమై యుండింది. ఆయన నామము నిమిత్తము శ్రమనొందువారిని యేసు హెచ్చరించాడు మరియు దీవించాడు (మత్తయి 5:10–12). నూతన విశ్వాసుల కోసం కాచుకొని యుండిన విషయాల గూర్చి పౌలు వారిని సిద్ధంచేస్తూ, "అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెనని" చెప్పాడు (అపొస్తలుల కార్యములు 14:22). సంఘము యొక్క అభివృద్ధి మరియు అది అవిశ్వాసుల నుంచి ఎదుర్కొనుచుండిన వ్యతిరేకత యొక్క స్వభావము గూర్చి ప్రవక్తలు ముందుగానే విచారించి పరిశోధించినప్పుడు, వారు ఏదో నిశ్చేష్టమైనదై యుండిన తమ జిజ్ఞాసను తృప్తిపర్చుకొనలేదు, అనగా, వారు తమ్మును తాము సంతోషపర్చుకొనలేదు. వారు నేర్చుకున్నది క్రైస్తవులను వారి విశ్వాసములో స్థిరపర్చుటకు ప్రయోజనకరమయ్యింది. వారు స్వయంగా అనుభవించుచుండిన శ్రమలకును దేవుడు కృపాసహితంగా వారికి సమకూర్చిన రక్షణకును గల సంబంధాన్ని విశ్వాసులు అర్థంచేసుకొనునట్లు వారికి సహాయం చేసారు.

ప్రవక్తలు పేతురు పాఠకులకు ఇతర విధానాల్లో కూడ సేవ చేసారు. వారు భవిష్యత్తులో సంభవింపనై యుండిన సంఘటనల గూర్చి మాత్రమే విచారించి పరిశోధించలేదు, వారు పేతురు పాఠకులకు **మీకిప్పుడు తెలుపబడిన యీ సంగతుల విషయమై** ఉపచారము చేసారు. **పరలోకము నుండి పంపబడిన పరిశుద్ధాత్మ వలన** వారికి సువార్తను ప్రకటించిన వారు, ప్రవక్తలే. పాత నిబంధన ప్రవక్తలకు వలనే క్రొత్త నిబంధన ప్రవక్తల యొద్ద వారి సమకాలీనులకు సరిపడు సందేశముండింది. పేతురు పాఠకులకు సువార్తను ప్రకటించిన

వారందరు ప్రవక్తలై యుండిరని భావించాల్సిన అవసరం లేదు, సరికదా ప్రవక్తలు సువార్తను ప్రకటించిన వారందరు ప్రవక్తలై యుండిరని భావించాల్సిన అవసరం లేదు, సరికదా ప్రవక్తలు సువార్తను ప్రకటించడం తప్ప ఇతరమైన పనులు ఏవియు చేయలేదని కూడ మనము అనుకొనకూడదు. ప్రవక్తలు చేసిన పనుల్లో సువార్తను ప్రకటించుట ఒకటై యుండింది. ప్రవక్తలు చేయుచుండిన పనులు "పరిశుద్ధాత్మ" చేత పర్యవేక్షింపబడుచుండినవని పేతురు పేర్కొనడం ప్రాముఖ్యమైన విషయమై యున్నది. వారు చేసిన పనుల్లో పరిశుద్ధాత్మ శక్తిని మరియు మార్గనిర్దేశనమును ఆశించారు మరియు పొందారు. క్రైస్తవులకు అనుగ్రహింపబడిన **ఆత్మ** వరములలో ప్రవచన వరము ఒకటై యుండెను (1 కొరింథీయులకు 12:10). ఈ వరమును పొందినవారు పేతురు పాఠకులు వినిన సందేశాన్ని ప్రకటించారు.

ఒక పని ముగిసిన తరువాత తట్టిన ఆలోచన అన్నట్టుగా అగుపిస్తున్న విషయంలో, **దేవదూతలు ఈ కార్యములను తొంగిచూడగోరుచున్నారని** పేతురు చేర్చుచున్నాడు. దేవదూతల గూర్చి మనము చెప్పగలిగినదెల్లా, వారు బైబిల్‌లో అగుపిస్తారు. వారు చేయుచుండవలెనని దేవుడు వారికి చెప్పిన పనులను శిరసావహిస్తూ చేయుచుండుట మనము గమనించగలము. వారు దేవుని వార్తాహరులై యున్నారు. అంతకు మించి, మనకు అందుబాటులో నున్న అల్పమైన సమాచారము ఆధారంగా వారి గూర్చి ఒక వేదాంత శాస్త్రమును నిర్మించుకొనుట అపాయకరమే ఔతుంది. దేవాదూతలు క్రైస్తవులకు బయలుపరచబడిన ఈ కార్యములను తొంగిచూడగోరుచున్నారని పేతురు చెప్పినప్పుడు, ఆయన సువార్త యొక్క ఈ విశాల విశ్వసంబంధమైన సామ్యమును నొక్కిచెప్పాడు. వారిని రక్షించిన సందేశము యొక్క మహత్వమును ఈ మాటలు తెలియజెప్పుచున్నవి. మనము దేవదూతల స్థలము, దేవుని ప్రణాళికలోనికి లోతుగావెళ్లి వాటిని తరచి చూడవలెనని పేతురు మనలను ఆహ్వానించుట లేదు; వారి మూలము గూర్చి ఉజ్జయింపైన ఊహాకల్పనలు కల్పించుకొనవలెనని అంతకన్నా కాదు. ప్రవక్తలు క్రైస్తవులకు సువార్త ప్రకటించినప్పుడు వారి మీదికి దిగివచ్చిన దీవెనలు గతించిన సుదీర్ఘమైన యుగముల యందంతటను సువార్త నెరవేర్పును తెలిసికొనుటకు దేవుని దూతల తొంగి చూడగోరుచుండిరనునంతగా బ్రహ్మాండమైన ప్రాముఖ్యతను సంగతరించుకొన్నవై యుండినవి. దేవదూతలకును లభించనిది ఇప్పుడు విశ్వాసుల విషయంలో నెరవేరిందనేది దాని అంతర్భావమై యున్నది.

## పరిశుద్ధ జనము (1:13-16)

**13కాబట్టి మీ మనస్సు అను నడుముకట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృపవిషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగియుండుడి. 14-16-నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి.**

క్రొత్త నిబంధన యందంతటను, ప్రభువు రాకడ మరియు దేవుడు ఈ లోకానికి తీర్పు తీర్పు, సత్యసంధత్వముతో కూడిన నైతిక ప్రవర్తన ఒక విజ్ఞప్తిగా ప్రయోజనకరమౌతుంది.

లేఖనాలలోని ఇతర భాగాల కంటె పేతురు వ్రాసిన మొదటి పత్రికలో ఈ విషయం తక్కువ సత్యమైనదేమీ కాదు. శోధన బాధలను ఎదుర్కొనవలసిన సందర్భంలో, క్రైస్తవులు వారి "సంపూర్ణ నిరీక్షణను పూర్తిగా యేసు క్రీస్తు ప్రత్యక్షతపై నిలుపవలసినవారై" యున్నారు.

**వచనము 13.** ఈ అపొస్తలుడు తన పాఠకులకు వారి పిలుపు మరియు శుద్ధమైన స్వాస్థ్యము గూర్చి వారు కలిగియుండిన నిరీక్షణను గుర్తుచేసాడు. ఇంకా, వారు ప్రస్తుత కాలమందు ఎదుర్కొనుచుండిన శ్రమలకు గల హేతువును ఆయన గుర్తించుటయేగాక దానిని చక్కగా వివరించాడు. ప్రజలందరిలోకెల్లా, క్రైస్తవులు అత్యంత ధన్యులై, అత్యధికంగా హర్షింపబడవలసినవారునై యున్నారు. ఇదంతా వారు వినిన సువార్త ద్వారా వారికి బయలుపరచబడిన దేవుని కృప వలననే సాధ్యమయ్యింది. ఈ విషయమంతటి తరువాత **కాబట్టి** అనే మాట వ్రాయబడి యున్నది. వారు పొందిన కృపనుబట్టి ఆశింపబడిన పర్యవసానంగా, తన పాఠకులు **వారి మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై యండవలెనని** అపొస్తలుడు వారిని విన్నవించుకున్నాడు. ఈ జ్ఞాపిక సూక్ష్మమైనదై యున్నప్పటికిని, ఈ విన్నపము ఇశ్రాయేలీయుల చరిత్రలో గల వారి మూలముల గూర్చి తన పాఠకులకు గుర్తుచేయుచునే యుండింది. NASB ఈ తలంపును ఆధునిక నుడికారమునకు విశిష్టమైన ఆంగ్లములోనికి అనువదించింది. "మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై యుండుడని" చెప్పుట ద్వారా, KJV ప్రాచీన నుడికారమును ఎక్కువ నిక్కచ్చిగా భద్రపర్చింది. ప్రజలు గాలి మరియు వేడితో కూడిన పొడి వాతావరణము నుంచి తమ్మునుతాము కాపాడుకొనుటకు వదులుగా నున్న వస్త్రములు ధరించియున్న పటము ఇచ్చట చిత్రింపబడి యున్నది. వారు ధరించిన వస్త్రములు దైనందిన కార్యకలాపములను తీరుబడిగా చేసికొనుటకు అత్యంత అనువైనవై యుండినవి, కాని త్వర త్వరగా కదలివెళ్లవలెనని ఆశించుచుండినవారికి అవి ఇబ్బందికరంగా ఉండినవి. అత్యవసరమైన లేదా వేగవంతముగా ప్రయాణం చేయాల్సి ఉండినప్పుడు, వదులుగా నుండిన వస్త్రములు ధరించినవారు వాటిని "పైకి ఎత్తిపెట్టి బిగించుకొనవలసినవారై" యుండిరి, అనగా వాటిని తమ నడుము చుట్టూర చుట్టుకొని బిగుతుగా కట్టుకొనవలసి యుండింది. ప్రాచీన బాల్కన్ దేశాల్లో జీవించినవారు, ఆ ప్రదేశంలో పొడిగా నుండిన వేడికి గురగుచుండినవారు, వదులుగా నుండిన వస్త్రములు ధరించి వాటితోనే తమ దైనందిన పనులు చేసుకొనుటకు ప్రయత్నించుట అనగా ఏమిటో అనుభవపూర్వకంగా ఎరిగియుండిరి (నిర్గమకాండము 12:11; 1 రాజులు 18:46; 2 రాజులు 4:29; 9:1; యోబు 38:3; లూకా 17:8).

పేతురు తన పాఠకులు తగు చర్యను చేపట్టాలని వారికి పిలుపునివ్వడానికి అలంకార భాషను ప్రయోగించాడు. క్రైస్తవుడై యుండుట నిత్య స్వాస్థ్యమును గూర్చిన నిరీక్షణ నీడలో నివసించుటను మించినదై యుండింది; అది దేవుడు వారికనుగ్రహించిన కృపావరము గూర్చి తలపోయుటను మించినదై యుండింది. వారు పంచుకొనుచుండిన నిరీక్షణ, వారు జీవింపవలెనని పిలువబడిన ఘనమైన, దైవభక్తిపూర్వకమైన, పరిశుద్ధమైన జీవితాలు జీవంచునట్లు, వారికి ప్రోద్బలము నిచ్చుచుండిన ఒక ప్రోత్సాహకమై యుండింది. ప్రభువు వారిని కోరిన విధంగా వారు ఎంత అధికంగా జీవిస్తారో, అంత అధికమైన మేరకు త్వరలోనే దాని సంపూర్ణత యందు వారు పొందనైయుండిన స్వాస్థ్యమునకు సంబంధించిన

ఆశీర్వాదములలో ప్రస్తుతము సహితము వారు పాలుపంచుకొందురు.

NASB అనువాదము, రూపకాలంకార భాషను కాలము, సంస్కృతులు, మరియు భాషల్లో అమలు చేయుటలో గల కష్టాన్ని ఉదాహరణంగా చిత్రిస్తుంది. మూల దస్తావేజుల్లోని ప్రాధాన్యతా పరిమళమును కాపాడునట్లు వారు ఎంత మేరకు వెళ్లుటకు అనువాదకులు తీర్మానించుకొనాల్సి వుండింది. "మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై" అను వాక్యభాగాన్ని అక్షరార్థంగా అనువదించువారు, నేటి పాఠకుడు ప్రాచీన కాలం నాటి వాడుకలతో సుపరిచితుడై యుండాలని కోరుచున్నారు. లేదంటే, రూపకాలంకార భాషకు అర్థమే ఉండదు. "చర్యను చేపట్టుటకై మీ మనస్సులను సిద్ధం చేసుకొనండి" అని గాని లేదా ఇదే విధంగా గాని అనువదించువారు, ఆధునిక పాఠకుడు తనను తాను అభివ్యక్తము చేసికొనుటకు అనువుగా ఉండునట్లు సరిపడు అర్థవివరణను ఈ పదజాలమునకు ఇచ్చుటకు ఇష్టపడుతున్నారు. ప్రాచీన కాలం నాటి వస్త్రధారణ వాడుకలను అర్థంచేసుకోడానికి పాఠకుడు ఈ సందర్భంలో కొంచెం ప్రయాసపడాల్సిన అవసరమున్నది. ఈ రెండు తాత్విక అనువాదములలోని విషయాలను చర్చించడానికి వాదోపవాద సందర్భన్ని కల్పించుకొనవచ్చును.

క్రైస్తవుడై యుండు పరపతిని ఆనందంగా అనుభవించవలెనంటే ఒకని మనస్సు నిర్మలమైనదై యుండాలి, వాని అంకితము ఏకైకమైనదై యుండాలి, అందుచేత, విశ్వాసులు **నిబ్బరమైన బుద్ధిగలవారై యుండవలెను**. "నిబ్బరమైన బుద్ధిగలవారై" యుండుట అని అర్థమిచ్చు *nēphō* అను క్రియ యొక్క అక్షరార్థము, ఆంగ్లంలోను గ్రీకులోను "మత్తు లేకుండా స్వతంత్రులై" యుండుటయై యున్నది. ఏది ఏమైనా, రెండు భాషల్లోను, దీనికి "ఆత్మ నిగ్రహమును అమలుచేయుట," "సకల విషయాల్లో సమతుల్యముగాను గంభీరముగాను ఉండుట" అను రూపకాలంకార అర్థము కూడ ఉన్నది. ఎంతైన, మానవ జీవితం, ఒక గంభీరమైన విషయమై యున్నదని తన పాఠకులకు గుర్తుచేయడానికి పేతురు ఈ పదమును ప్రయోగించాడు. జీవితం అనారోగ్యమైన ఆలోచనలు గలది కాదు, కాని అది గంభీరమైంది. వాని అవిశ్వాసమును గంభీరంగా పరిగణించు అవిశ్వాసికి, జీవితం గంభీరమైంది కాదు. అది విషాదాంతమైనదై యుండవచ్చును లేదా చోద్యంగా ఉండవచ్చును కాని గంభీరమైనదై యుండదు. జీవితానికి అంతిమ అర్థం లేనట్లయితే, జీవితాన్ని గంభీరంగా పరిగణించడానికి. గాని నిబ్బరమైన బుద్ధిగలవారై యుండుటకు గాని ఏ హేతువైనను ఉండదు.[20] పేతురు మరియు తన పాఠకులు నివసించుచుండిన గ్రీకులు మరియు రోమనులు మిళితమైయుండిన ప్రపంచం, అల్పబుద్ధిగల, కర్మవాద చేరువతో కూడిన జీవితమంటే ఏమిటో ఎరుగనిది కాదు, ఇట్టి జీవితం "పగటి వేళను అదిమి పట్టుకో" అని అర్థమిచ్చు *carpe diem* అను లాటిన్ పదజాలము ద్వారా చక్కగా అభివ్యక్తం గావింపబడింది. నిస్సహాయులైన ఇతరులకు నష్టం కలిగినా పర్వాలేదు, నీవు మాత్రం నీ జీవితాన్ని ఆనందంగా అనుభవించు. పగటి వేళను గట్టిగా పట్టుకొనుట తప్ప మిగిలిందేమియు లేదు. రోజు గడిచిపోయిందంటే దానికి ఆవల యిక సమాధిలో అంతా నిత్యాంధకారమే. ఇటువంటి ఆలోచనలుగల ప్రపంచంలో, నిబ్బరమైన బుద్ధిగలవారై యుండుటకు ఇవ్వబడు పిలుపు అవసరమైన దాని కంటె అధికమైనదై యుంటుంది లేదా హాస్యాస్పదమైనదౌతుంది.

సహోదరులు **"యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు** [మీకు] **వారికి తేబడు కృప విషయమై**

**సంపూర్ణ నిరీక్షణ కలిగియుండవలెనని"** పేతురు వారిని మందలించునట్లు విశ్వాసం మరియు నిబ్బరమైన బుద్ధి దారి తీసాయి. విధివాచకమైన పరంపరలలో ఇది మొదటిది.[21] ఇంకా, "పరిశద్ధులై యుండుడి" (1:14–16), "భయముతో గడుపుడి" (1:17), మరియు "యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి" (1:22, 23) అని కూడ ఆయన చేర్చాడు. క్రొత్త నిబంధనలో ఇచ్చుట మరియు మరొక చోట, "నిరీక్షణ" నమ్మకంతో కూడిన ఆశకు సమానార్థముగలదై యున్నది, అది ఏదో ఒక అస్పష్టమైన కోరిక కాదు. అది ఆశింపబడు అంశం చేత నిర్ధరింపబడిన ఒక జీవిత గమన మార్గాన్ని ఏర్పాటుచేస్తుంది. పరిశుద్ధతతో కూడిన జీవితాన్ని నిర్మించుకోడానికి నిరీక్షణ ఒక పునాదియై యున్నది.

సకల క్రైస్తవ నిరీక్షణ క్రీస్తు ప్రత్యక్షత గూర్చిన ఆశపైకి కేంద్రాభిముఖమౌతుంది. కొన్ని సందర్భాలలో "క్రీస్తు ప్రత్యక్షత" యనునది క్రీస్తు నుంచి లభించు సందేశానికి సంకేతమై యున్నది (గలతీయులకు 1:12; ప్రకటన 1:1); కాని ఇచ్చుట 1:7లో వలెనే, అది యుగాంతమందలి యేసు క్రీస్తు ప్రత్యక్షతను సూచిస్తుంది. అటుతరువాత ఆయన తన సమస్త మహిమతో ప్రత్యక్షమౌతాడు. "నిరీక్షణ," "కృప," మరియు "ప్రత్యక్షత" – ఈ వాక్యములో గల మూడు ముఖ్యమైన మాటలై యున్నవి. చరిత్ర ఎక్కడికో వెళ్లిపోతోందని ఈ మూడు మాటలు ధ్రువీకరిస్తున్నాయి. దేవుడు సృష్టికి మూలమై యున్నాడు, గనుక సృజింపబడినదంతా ఎక్కడికి వెళ్తుందో నిర్ధరించువాడు ఆయనే. కృపామయుడైన ప్రభువు ప్రత్యక్షతతో మానవ చరిత్ర అంతమౌతుందని తెలిసికొనిన క్రైస్తవులు నిరీక్షణగలవారై యున్నారు. యేసు క్రీస్తు రాకడ సమయంలో తీర్పునందు ప్రత్యక్షపర్చుకున్నప్పుడు నిరీక్షణ ప్రాప్తిస్తుంది. ప్రత్యక్షతయే దేవుని కృపయై యున్నది, అనగా, అది ఆయన యొక్క కృపాసహితమైన చర్యయై యున్నది.

**వచనము 14.** పేతురు మరియు యాకోబుల సందేశం ఒక్కటే. విశ్వాసం, దాని స్వభావాన్నిబట్టి, క్రియలను అనివార్యం చేస్తుందని తన పాఠకులు అర్థంచేసుకోవాలని యాకోబు ఆశించాడు. **విధేయులగు పిల్లలను** పోలియుండుటలో, పవిత్రీకరణము, దాని స్వభావాన్నిబట్టి, విధేయతను అనివార్యం గావిస్తుందని క్రైస్తవులు ఎరుగవలెనని పేతురు ఆశించాడు. కళ్లకు కట్టినట్లు, దీనిని మనము ఈ క్రింది విధంగా చిత్రించవచ్చును:

విశ్వాసము:క్రియలు::పవిత్రీకరణము:విధేయత
(లేదా, "విశ్వాసము" మరియు "క్రియలు" అనివార్యమైన సంబంధంగలవై యున్నట్టు,
"పవిత్రీకరణము" మరియు "విధేయత" కూడ అనివార్యమైన సంబంధంగలవై యున్నవి.)

1:2, 1:14–16, మరియు 1:22, 23లో, విధేయత మరియు పవిత్రీకరణము ఒకే దృక్పథంతో వ్రాయబడిన మాటలై యున్నవి. అక్షరార్థంగా, పేతురు తన పాఠకులను "విధేయులగు పిల్లలు" అని సంబోధిస్తున్నాడు, ఏలయనగా విధేయత వారి గుర్తింపు లక్షణమై యుండాల్సి వుండింది.[22]

వారు "విధేయులైన పిల్లలై" యున్నంత మేరకు, పేతురు మొదటి పత్రికను చదువువారు **పూర్వపు అజ్ఞానదశలో వారికుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపనివారై** యుందురు. క్రీస్తు అనుచరులు లోకము ప్రవర్తనా తీరుపై ఏలుబడి సాగించు శరీరాశల

నుంచి తొలగిపోవలెననునది ఒక ప్రధానాంశమై యుండింది, 4:2లో అపొస్తలుడు ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నాడు. ఇచ్చట మరియు 4:2లోను "ఆశలు," "మనుజాశలు" అని అనువదింపబడిన పదము *epithumia*, మంచి మరియు చెడు కోరికల విషయంలో ఉపయోగింపబడవచ్చును. చెడు కోరికలను సూచించుటకు పేతురు, సంబంధిత నామవాచక పదమును క్రమము తప్పకుండా ప్రయోగించాడు. ఈ పదము ఎట్టి పరిస్థితుల్లోనైనను లైంగిక సంభోగ కోరికలకు పరిమితము చేయబడినదై యుండలేదు. ఈ పదము యొక్క క్రియా రూపం 1:12లో దేవదూతల కోరికల విషయంలో పేర్కొనబడినప్పుడు అది నిర్మాణాత్మకమైన దృష్టికోణంతో ప్రయోగింపబడింది.

పేతురు పత్రిక పాఠకులు క్రీస్తునంగీకరింపక మునుపు అత్యధికంగా అన్యజనులై యుండిరని వారి పూర్వపు జీవన విధానము గూర్చిన ప్రస్తావన సూచిస్తుంది. పేతురు, తానే ఒక యూదుడై యండినవాడు, ఇతర యూదులకు వారి **అజ్ఞానదశలో** వారికుండిన పూర్వపు ఆశల గూర్చి వ్రాస్తాడనునది సంభవనీయం కాదు. ఎంతైనా, "దేవోక్తులు" యూదుల పరము చేయబడినవి (రోమీయులకు 3:2). కాబట్టి వారి జీవితం అజ్ఞానముతో కూడినదై యుండదు.

తన పాఠకులు "అనుసరింపకూడదు" అని పేతురు సెలవిచ్చినప్పుడు, ఆయన *suschēmatizomai*,[23] అను పదమును ప్రయోగించాడు, ఇది క్రొత్త నిబంధనలో ఇచ్చట మరియు రోమీయులకు 12:2లో మాత్రమే అగుపిస్తుంది. ఇచ్చట మరియు 2:1లోను, పేతురు మొదటి పత్రిక మరియు రోమీయులకు 12:1, 2 మధ్య ఉన్నట్టు, పదములకు సంబంధించిన పోలికలున్నవి. పౌలు రోమీయులకు వ్రాసిన పత్రికను పేతురు చదివియుంటాడు గనుక పౌలు వ్యక్తీకరణములలో కొన్నింటిని తన సొంత పత్రికలో చేర్చుట సాధ్యమే, సంభవనీయం కూడ. పేతురు మాటలు, వారు తమ పూర్వపు జీవన విధానము లోనికి ఈడ్వబడునట్లు విశ్వాసులు తమ శరీరాశలను అనుమతింపకూడదనివారై యుండిరను అవగాహనను కలుగజేస్తున్నాయి (4:2 చూడుము). 4:3లో వారిని వర్ణించుచుండిన కొన్ని విషయాల జాబితా నిచ్చాడు (గలతీయులకు 5:19–21 చూడుము). ఈ పదజాలమును మిఖాయేలు ఇలా అనువదించాడు, "ఒకప్పుడు మిమ్మును గురిచేసిన సహజావేశాలకు లొంగిపోకూడదు."[24] వారు లొంగిపోయినట్లయితే, అదివరకు వారిని వర్ణిస్తూ, వారి సమకాలీనులను వర్ణించుచుండిన విధానము లోనికి వారు రూపకల్పన చేయబడినవారు లేదా మలచబడినవారౌదురు. అంత కంటె ఘోరమైన విషయం, వారు ప్రభువు నుంచి, అనగా వారు తమ నిరీక్షణను నిలిపియుంచినవానిలో నుంచి వేరుచేయబడినవారౌదురు.

పేతురు తన పాఠకుల పూర్వపు చెడు కోరికలకును వారి పూర్వపు "అజ్ఞానదశకును" సంబంధం కల్పిస్తున్నాడనేది గమనార్హమైన విషయమై యున్నది. దేవుని ఎరుగటలో విఫలులగుట వలన, అన్యజనుల లోకం పాపమను బురదలో నుంచి తప్పించుకొనుటకు గిజగిజా కొట్టుకున్నది. పాపమును అజ్ఞానముతో సమానము చేయుట ఒక పెద్ద పొరపాటు, పాపము యొక్క పర్యవసానములు నాశనమైన జీవితాలు, దౌర్భాగ్యస్థితి కలుగజేసి దేవుని నుంచి వేరుచేయునని వికాసం గావింపబడిన మనస్సు అర్థం చేసుకోగలుగుననునది కూడ నిజమే. పాపము మరియు అజ్ఞానము, ప్రాణ మిత్రులు. పేతురు పాఠకులు యిక మీదట అజ్ఞానదశలో లేకుండిరి. ఏలయనగా వారికి సువార్త ప్రకటింపబడింది (1:12).

శరీరానుసారమైన స్వభావముతో కూడిన ఆశలను అనుసరించుట, అజ్ఞానమును ఆమోదించినట్లే ఔతుంది.

**వచనము 15.** వైరుధ్యాన్ని లేదా వ్యతిరేకార్థాన్ని సూచించే బలమైన సముచ్ఛయమును ఉపయోగిస్తూ, సర్వనామమును నొక్కివక్కాణిస్తూ, **మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులై యుండుడని** పలుకుతూ, వారి పూర్వపు అజ్ఞానదశకు తారతమ్యంగా, పేతురు వారిని మందలించాడు. పవిత్రీకరింపబడుటకు దేవుని యెడల విధేయత ప్రదర్శింపబడుట ఆవశ్యకమై యున్నది. 14వ వచనంలో విధేయులై యుండవలెనని ఇవ్వబడిన పిలుపు, 15వ వచనంలో పవిత్రీకరణ కోసం ఇవ్వబడిన విన్నపమునకు సమానమైనదై యున్నది. విధేయులైన పిల్లలై యుండుట "పరిశుద్ధులై" యుండుటయే. పరిశుద్ధతకు దేవుడే నిర్ణీత ప్రమాణమై యున్నాడు. ఆయన పరిపూర్ణత క్రైస్తవ జీవితానికి లక్ష్యమై యున్నది. "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరని" యేసు సెలవిచ్చాడు (మత్తయి 5:48). దేవుని పరిశుద్ధత మరియు పరిపూర్ణత మాదిరిగా తీసికొనబడి క్రీస్తు యొక్క మూర్తిమంతములో అక్షరాలా అనుకరింపబడినవి. కాబట్టి ఆయన జీవితము విశ్వాసులకు, "మీరు తన అడుగుజాడల యందు నడుచుకొనునట్లు మీకు" మాదిరి జీవితమై యున్నది (1 పేతురు 2:21). "ఎంతైనా, నేను మానవమాత్రుడనే కదా" అని చెప్పుచూ, క్రైస్తవులుతమ పాపముల విషయంలో మన్నించుకొనడానికి ఎటువంటి నెపములైనను లేవు. సువార్త గూర్చి చెప్పుకోదగ్గ విషయమేమనగా మనము మానవమాత్రులమని దేవుడు మనలను గుర్తిస్తున్నాడు. మానవుల స్వతఃస్సిద్ధమైన భ్రష్టత్వమును ఆయన గుర్తించాడు, కాని, తన కృపను బట్టి, ఎలానైతేనేమి మన కోసం రక్షకుని పంపించాడు. కృప చేతనే రక్షణ ప్రాప్తిస్తుంది, కాని దేవుని కృపను గూర్చి తక్కువ అంచనా వేసుకొనకూడదు. మానవ జీవిత లక్ష్యము, పరిశుద్ధత. వారి సొంత ప్రయాసముల చేత పరిశుద్ధతను సాధించుటకు విఫలులగుట వలన క్రైస్తవులు నిష్ఠురము లేకుండా కృప యొద్దకు ఆకర్షింపబడుచున్నారు.

దేవుడు తన సొంత చొరవ చొప్పుననే వారిని "పిలిచాడు" గనుక వారు రక్షణ మరియు నిరీక్షణ సంబంధమైన ఆశీర్వాదములను ఆనందంగా అనుభవిస్తున్నారని అపొస్తలుడు క్రైస్తవులకు గుర్తుచేసాడు. వారు దేవుడు ఏర్పరచుకొనిన జనమై యున్నారని తన పాఠకులకు గుర్తుచేస్తూ, పేతురు తన పత్రికను వ్రాయడం ప్రారంభించాడు. ఏది ఏమైనా, అలాగని, వారి సొంత చిత్తములు ఆధారం చేసికొనబడకుండా, వారు దేవుడు చేసిన కార్యమునుబట్టి పిలువబడిరని దీని అర్థం కాదు. వారికి సువార్త ప్రకటింపబడిన తరువాతనే వారికి పిలుపు ఇయ్యబడింది (1:12). ఒక పిల్లవాడు వారి ఇంటికి కొద్ది దూరంలో ఆటలాడుకొనుచండగా వాని తల్లి భోజనానికి రావలసినదని వానిని పిలిచినప్పుడు, పిల్లవాడు ఆ పిలుపును అలక్ష్యము చేయవచ్చును (కొన్ని పర్యాయాలు పిల్లలు ఇలాగే చేస్తారు), లేదా వాడు వెంటనే ఇంటి లోనికి వచ్చి కుటుంబ సభ్యులందరితో కలిసి భోజనపు బల్ల యొద్ద కూర్చుండవచ్చు. పిల్లవాడు తన ఆటను కొనసాగిస్తున్నంత వరకు, వాడు పిలువబడినవారిలో ఉన్నట్టు లెక్కింపబడడు. వాడు లోనికి వచ్చి భోజనము చేయడానికి కూర్చున్నప్పుడే, వాడు పిలువబడినవారిలో ఉన్నాడని లెక్కింపబడును. దేవుని పిలుపు విను ప్రజలు, ఆయన పిలచినవారి గుంపులో ఉండగోరినట్లయితే, వారు అర్థవంతంగా ప్రతిస్పందించాలి, విధేయత ప్రదర్శించాలి.

"పరిశుద్ధత" అనగా, "దేవుని కొరకు వేరుచేయబడి యుండుట" అని పాఠశాల విద్యార్థి చెప్పిన నిర్వచనం సహాయకరంగా ఉంటుంది. ఏది ఏమైనా, ఈ నిర్వచనము యొక్క చాలమి, దేవుడు పరిశుద్ధుడై యున్నాడను సత్యంలో స్పష్టంగా అగుపిస్తుంది. దేవుని కొరకు దేవుడు వేరుచేయబడినాడని చెప్పుకొనడం చాలా సహాయకరంగా ఉండదు. దేవుని పరిశుద్ధత తన లోకోత్తరమైన అన్యత్వము మరియు భక్తి సంభ్రమమును కలిగించు భయముతో కూడిన వైభవము ద్వారా బయలుపరచబడింది; కాని ఈ సందర్భంలో, పేతురు ప్రత్యేకంగా దేవుని నైతిక పరిపూర్ణతకు ప్రాధాన్యత ఇచ్చాడు. ఆయన పరిశుద్ధత పేతురు పాఠకులు జీవించిన పూర్వపు అజ్ఞానదశకు విరుద్ధ ప్రతిపాదనయై యున్నది (1:14). ఇతరులు తమ సొంత ప్రయోజనాల కోసం సానుకూలంగా వాడుకొనదగు వస్తువులై యున్నారని ఎంచుచు, ప్రజలు తరచుగా ప్రవర్తించినట్లు, దేవుడు ఎన్నడు ప్రవర్తించడు. దేవుడు దుర్బుద్ధితో లేదా వంచనతో ఎన్నడు తన చర్యలను చేపట్టడు. ఆయన తన సృష్టిజాలమంతటి శ్రేయస్సునే ఎల్లప్పుడు కోరుచుండును గనుక అద్దానినే వెదకుచుండును. ఈ హేతువునుబట్టియే క్రైస్తవులు (వారి) **సమస్త ప్రవర్తన యందు** పరిశుద్ధులై యుండవలెనని కోరబడుచున్నారు. దేవుని పరిశుద్ధతను యోహాను గుర్తించాడు గనుక, "మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా, దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని దాని వలననే యెరుగుదుము. మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే, దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు, అని రచించాడు (1 యోహాను 5:2, 3). పరిశుద్ధత అనగా, "హృదయంలోను మనస్సులోను అంతర్ ప్రభావంగా ప్రవహించు దేవుడు మరియు ఆయన పరిశుద్ధత యందలి సహజ ప్రవృత్తిపూర్వకమైన ఆనందమును నిర్వహించుటయై యున్నదని" గ్రూడెన్ చెప్పుచున్నాడు.[25]

**వచనము 16**. అపొస్తలుడు లేవీయకాండము 11:44, 45ను ఉల్లేఖిస్తున్నాడు. దేవుని పరిశుద్ధత లేకుండా, మంచి చెడులు, తప్పు ఒప్పుల వంటి భావములను నిర్వచించుట మాట ఎలా ఉన్నా, వాటిని అర్థంచేసుకోడానికి అవకాశమే లేదు. దేవుడు పరిశుద్ధుడై యున్నాడు కాబట్టి వారు కూడ పరిశుద్ధులై యుండవలెనని పేతురు క్రైస్తవులను బతిమాలినప్పుడు, నీతిశాస్త్రమునకైతేనేమి, నైతికతకైతేనేమి దేవుని పరిశుద్ధతయే పునాది అని ఆయన ధ్రువీకరించాడు.[26] దేవుడు మంచివాడు గనుకనే అది మనము మంచివారమై యుండుటకు గల అంతిమ హేతువై యున్నది. విశ్వాసి విషయంలో పరిశుద్ధత అనగా, లోకము యొక్క అవినీతి మరియు ఆదర్శముల నుంచి వేరైయుండుట యని అర్థం. అది, ఒకడు తన చిత్తవృత్తులను మరియు ప్రవర్తనను దేవుని మహిమకు అప్పగించుకొనిన సంపూర్ణమును దాపరికంలేని అంకితమునై యున్నది.[27]

1:13లో నిబ్బరమైన బుద్ధిగలవారై యుండుటకు ఇవ్వబడిన పిలుపునకును, 1:14-16లో పరిశుద్ధులై యుండుడని ఇవ్వబడిన పిలుపునకును, మరియు 1:17లో భయముతో గడుపవలెనని ఇవ్వబడిన పిలుపునకును మధ్య ఒక సంబంధమున్నది. ఈ మూడు భావములు సమర్థింపబడుటకు గల సముచితమైన హేతువు దేవుని ఉనికిలో కలదు. దేవుడు పరిశుద్ధుడై యున్నాడని చెప్పుచున్నామంటే, ఆయన మొత్తానికే పాపిని కించపరచు మరియు వానికి అవమానము తెచ్చు ఆ యా విధములైన ప్రవర్తనల నుంచి స్వతంత్రుడై యున్నాడని అర్థం. ఆయన ఎటువంటి రాజీయైనను లేకుండా సత్యము,

ప్రేమ, మంచితనము మరియు ఇటువంటి లక్షణముల సముదాయమునై యున్నాడు. క్రీస్తు అనుచరుల పరిశుద్ధత కొరకు ఆయన పరిశుద్ధత ప్రేరేపణ మరియు నమూనాయై యున్నది. క్రైస్తవుడు మొదట దేవుని తెలిసికొనవలెను. అటుతరువాత, వాడు దేవుని ఎరుగును గనుక, తాను ఎలా సముచితంగా ప్రవర్తించాలో వానికి తెలుస్తుంది. నీతిశాస్త్రం వేదాంతశాస్త్రములో జన్మిస్తుంది.

### మీరు భయముతో ప్రవర్తించుడి (1:17-21)

**17పక్షపాతము లేకుండ క్రియలనుబట్టి ప్రతివానిని తీర్పుతీర్చువాడు తండ్రి అని మీరాయనకు ప్రార్థనచేయుచున్నారు గనుక మీరు పరదేశులై యున్నంతకాలము భయముతో గడుపుడి. 18పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారములవంటి క్షయ వస్తువులచేత మీరు విమోచింపబడలేదుగాని, 19అమూల్యమైన రక్తముచేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి, క్రీస్తు రక్తముచేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా, 20-21ఆయన జగత్తు పునాది వేయబడక మునుపే నియమింపబడెను గాని తన్ను మృతులలోనుండి లేపి తనకు మహిమనిచ్చిన దేవునియెడల తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము, కడవరి కాలములయందు ఆయన ప్రత్యక్షపరచబడెను. కాగా మీ విశ్వాసమును నిరీక్షణయు దేవుని యందు ఉంచబడియున్నవి.**

దేవుడు ప్రేమగల తండ్రి మాత్రమే కాదు గాని ఆయన భయభీతిని గొలుపు న్యాయాధిపతి కూడ అయియున్నాడు. క్రీస్తు ప్రదర్శించిన మంచితనము యొక్క మాదిరిని అనుకరిస్తూ క్రైస్తవుడు మంచితనముతో కూడిన జీవితము జీవించాలని వానికి ఈ రెండు చిత్రీకరణములు కూడ ప్రోత్సాహకముల నిచ్చుచున్నవి.

**వచనము 17. తండ్రి అని మీరాయనకు ప్రార్థన చేయుచున్నారు గనుక**, అని పేతురు వ్రాసినప్పుడు, దేవున్ని తండ్రి అని సంబోధించడానికి వారు ఎంపిక చేసుకొనవచ్చు లేదా చేసుకొనకపోవచ్చు అనునది ఇచ్చటి అవగాహన కాదు. మరి విశేషంగా, వారు, వాస్తవానికి, దేవుని తండ్రి అని సంబోధించారనేది పేతురు ఉపోద్ఘాత రూపంలో చెప్పిన మాటలై యుండినవి. "దేవున్ని తండ్రి అని పిలువడానికి మీరు సాహసించినట్లయతే" వంటి సలహా కూడ లేదు. ఈ వాక్యంలోని "గనుక" అను ఉపవాక్యం నిజమైనదై యున్నదని పేతురు భావించాడు. "... అని మీరు సంబోధించుట నిజమైనదై యున్నట్లయితే, అది నిజమే అయియున్నది." దేవుడు విశ్వాసిని పిలిచాడు గనుక (1:14-16), విశ్వాసి తనకు అవసరమై యుండు తోడ్పాటు మరియు సహాయము కోసం దేవునికి మొరపెట్టుకొనవచ్చును.

దేవుని పితృమూర్తిత్వము పాత నిబంధనలో తెలియని విషయం కాదు (కీర్తనలు 82:6; హోషేయ 11:1). ఏది ఏమైనా, దేవున్ని తండ్రిగా బయలుపరచినప్పుడు, దేవునికిని ఆయన సృష్టిజాలమంతటికి మధ్య గల సంబంధమునకు యేసు వ్యక్తిగతమైన ఒక పరిణామశీలమును, ఒక సన్నిహితమును చేర్చాడు. యేసు గెత్సేమనే తోటలో చేసిన ప్రార్థనలో "నాయనా" అను మాటను ప్రయోగించుట (మార్కు 14:36), ప్రీతి గొలిపెడు అరమెయిక్ భాషలోని ఈ పదము గ్రీకు భాష మాటలాడుచుండిన సంఘములోనికి ప్రవేశించుటకు హేతువై యుండవచ్చును (రోమీయులకు 8:15; గలతీయులకు 4:6). పేతురు విషయంలోనైతే, దేవుడు ప్రపంచాన్నే

సుగమముగా పాలించిన వ్యక్తిగతంకాని శక్తి కాదు, సరికాదా మానవ జాతిని బాధపెట్టుచు, ఆ తరువాత వారిని కనికరిస్తూ, మళ్లీ బాధపెట్టుచు కనికరిస్తూ ఉండిన, చపల చిత్తముగల గ్రీకు దేవతల రాజు వంటి దేవత్వము కాదు. ఆయనను ప్రేమించువారికి దేవుడు తండ్రియై యున్నాడు, కాని పేతురు చేసిన నివేదన ప్రాథమికంగా అది కాదు. దానికి బదులుగా 17వ వచనం ముగింపులో నున్న విధివాచకం విషయంలో అది భావింపబడిన నేపథ్య దృశ్యమై యుండింది. పేతురు దేవుని పరిశుద్ధతను మరియు దేవుని పితృమూర్తిత్వమును నివేదించాడు, కాని దేవుడు న్యాయాధిపతి కూడ అయియున్నాడని తన పాఠకులకు గుర్తుచేయుటకు అతడు వెనుకంజవేయలేదు. ప్రాచీన కాలపు ప్రజలు దేవున్ని తండ్రిగాను అదే సమయంలో ఆయనను న్యాయాధిపతిగాను భావించుటకు ఎటువంటి ఇబ్బందినైనను ఎదుర్కొనలేదు. విశ్వాసి, తండ్రియైన దేవుని సముఖంలో భయభక్తులతోను, అణకువతో వంగిన మోకాళ్ల మీదను ఉండుట, అది సముచితమైందని వారు భావించియుందురు. ప్రేమించుచున్న తండ్రి, సర్వశక్తిమంతుడైనదేవుడు కూడ అయియున్నాడు, మరియు ఆయన దహించు అగ్నియై యున్నడు (ద్వితీయోపదేశకాండము 4:24; హెబ్రీయులకు 12:28, 29).

శరీరము మరియు పాపము యొక్క అవినీతిమయమైన ప్రభావముల నుంచి స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఉంటూ దేవుని ప్రేమించుటకు క్రైస్తవులు ఏదో ఒక సిద్ధాంతపరమైన ప్రపంచంలో ఉండియున్నట్లయితే, దేవుని యెదుట ప్రదర్శింపబడు భయమనేది, భక్తిపూర్వకమైన జీవితము జీవించడానికి ఒక ప్రోత్సాహకమై ఉండాలని నివేదించుట అవసరముండదు. అందుచేతనే యోహాను "పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్లగొట్టునని" రచించాడు (1 యోహాను 4:18). క్రైస్తవులు పరిపూర్ణతకు చేరుకొనవలెనని ప్రయాసపడుదురు, కాని ఈ మధ్యకాలంలో వారు పాపము యొక్క హరింపజేయు ప్రభావంతో జీవిస్తుంటారు. అందుచేతనే పేతురు విశ్వాసులను, **భయముతో గడుపుడి** అని హెచ్చరిస్తున్నాడు. క్రైస్తవులకు తీర్పు తీర్చబడుతుందనేదొక్కటే, వారు పరిశుద్ధమైన జీవితము జీవించాలనడానికి ప్రోత్సాహకం కాదు, కాని అదొక ప్రోత్సాహకమై యున్నది. ఈ యుగంలో, దేవుని సార్వభౌమమైన తీర్పు దానంతట అదే బయలుపర్చబడుచున్నదనునది వాస్తవమై యుండగా, పేతురు మనస్సులో ఈ యుగమును అంతముచేయు తీర్పు గూర్చిన తలంపులుండినవి. రక్షణ "కడవరి కాలమందు" (1:5) బయలుపరచనప్పుడు దేవుడు న్యాయాధిపతియై యుంటాడు.

దేవుడు ప్రతి ఒక్కరి పని విషయంలో నిష్పక్షపాతంగా తీర్పు తీర్చునని పేతురు గమనించుట, అది అనుకోని విధంగా జరిగిన అంశమని అరుదుగా చెప్పుకొనవచ్చు. వారు కపట మనస్సుతో ప్రవర్తించినప్పటికిని "నీవు ఎవనిని లక్ష్యపెట్టవనియు" అని అంగీకరిస్తూ (22:16) పరిసయ్యులు యేసును సమీపించినప్పుడు సత్యమే పలికారు. దేవుని నిష్పక్షపాతము దృష్ట్యా, తన పాఠకులు పక్షపాతము ప్రదర్శిస్తున్నారను విషయం వ్యంగ్యంగా ఉన్నదని యాకోబు వాపోతున్నాడు (యాకోబు 2:1-4). బహుశా లోకం పోకడ ప్రకారం "ధనవంతులైన ప్రజలు" మరియు "దరిద్రులైన ప్రజలు" ఉండుటను మించిన విషయం మానవ సమాజానికి ఇతరమైనదేదియు సార్వత్రికమైనదై యుండదు. "ధనవంతులైన ప్రజలు" ఆర్థిక లేక రాజకీయ అధికారాన్ని అదుపుచేస్తుంటారు. వారు ఇతరుల నుంచి లొంగుబాటును కోరుదురు మరియ దానిని పొందుదురు. లోక రీతిగా "దరిద్రులైన ప్రజలు" ఈ ఊరడింపు కలిగియున్నారు: దేవుడు పక్షపాతి కాదు. ఆయన పక్షపాతముప్రదర్శింపడు

గనుక, అంత్య దినము ఒక గొప్ప విపర్యయమును ప్రదర్శిస్తుంది. ధనవంతుడైనవానితో, అబ్రాహాము, "కుమారుడా, నీ జీవితకాలంలో నీవు అనుభవించాలని ఆశించిన మంచినంతా అనుభవించావు, అదే విధంగా లాజరు అనుభవించాల్సిన దుస్థితినంతా తాననుభవించాడని జ్ఞాపకముంచుకో; కాని ఇప్పుడు అతడు ఇచ్చట సుఖాన్ని అనుభవిస్తున్నాడు, నీవు యాతన అనుభవిస్తున్నావు" అని పలికాడు (లూకా 16:25). అంత్య దినాన మనమందరము దేవుని యెదుట నిలువబడి యున్నప్పుడు ముందు వరుసలో ముందుండుట జరుగదు. దేవుడు **నిష్పక్షపాతంగా తీర్పు తీర్చునని** పేతురు స్పష్టంగా తెలియజెప్పుచున్నాడు.

దేవుడు క్రైస్తవులకును, క్రైస్తవేతరులకును తీర్పు తీర్చునప్పుడు విచక్షణ చూపించడని ఈ వాక్యభాగము ధ్వనిస్తుందని ఎర్నెస్ట్ బెస్ట్ సూచిస్తున్నాడు.[28] దీనికిని పేతురు దృక్పథమునకును నిశ్చయంగా ఎటువంటి సంబంధం లేదు. వారు పరిశుద్ధ జీవితములు జీవించుచుండవలెనని అపొస్తలుడు క్రైస్తవులను మందలించాడు. న్యాయాధిపతి దేవుడే అని వారికి గుర్తుచేయడం ద్వారా ఆయన వారిని మందలించాడు. ఇంకా, దేవుడు ప్రతి ఒక్కరికి వారి వారి పనుల ప్రకారం తీర్పు తీరుస్తాడు. పౌలు కూడ ఇదే విషయాన్ని చెప్పాడు, "ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున, అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమంరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరింథీయులకు 5:10). రక్షణ దేవుని ఉచిత కృప వలననే కలుగుతుంది గనుక ఎవడును పరలోకము లోనికి తన సొంతగా ప్రవేశించజాలడనునది వాస్తవమై యుండగా, దేవుని తీర్పు మానవులు చేసిన క్రియల చొప్పున ఉంటుందనునది కూడ యథార్థమే. స్పష్టంగా, యాకోబు రూఢిగా చెప్పుచున్నట్లే, విశ్వాసము మరియు ఒకడు ప్రవర్తించు విధానము వేరుచేయబడజాలవు (యాకోబు 2:17).

**మీరు భూమి మీద ఉన్నంతకాలము** అను NASB అనువాదమునకు *paroikia* అను గ్రీకు పదము ఆధారమై యుంటున్నది. *Paroikia* యొక్క అర్థము, 1:1లో "... అను దేశముల యందు చెదరినవారిలో చేరిన యాత్రికులని" అనువదింపబడిన పదము *parepidēmos* యొక్క అర్థము ఒకటే. లౌకిక గ్రీకు సమాజంలో, ఏదైన ఒక పట్టణంలో నివసించుచుండినప్పటికిని పౌర హక్కులు లేనివారిని ఈ పదములు సూచించాయి. బహుశా పేతురు పాఠకులలో అనేకులు అక్షరాలా వారు నివసించుచుండిన చోట పరదేశులై యుండవచ్చు.[29] పట్టణముల నేలుచుండిన ప్రభుత్వములతో వారికి ఎటువంటి సంబంధముండినప్పటికిని, పేతురు మరియు తన పాఠకులు నివసించుచుండిన చోట ఐహిక లోకము సంబంధంగా వారికి శాశ్వతమైన హోదా లేకుండింది. ఈ మాటలు అబ్రాహాము, కనాను దేశంలో సంచరించుచుండినవాడు, పలికిన మాటలను మరొక పర్యాయం వినిపింపజేస్తున్నాయి. శారా దేహమును పాతిపెట్టుటకు ఈ పితామహునికి స్థలం అవసరమైనప్పుడు, ఆ దేశంలో స్థిరనివాసమేర్పరచుకొని నివసించుచుండిన వారి యొద్ద అతడొక గుహను కొనుగోలు చేయాల్సివచ్చింది. "మీ మధ్య నేను పరదేశినిగాను పరవాసినిగాను ఉన్నాను; ఆమెను పాతి పెట్టుటకు మీ తావున నా కొరక శ్మశానభూమిని స్వాస్థ్యముగా ఇయ్యుడని" అబ్రాహాము హేతు కుమారులతో పలికాడు (ఆదికాండము 23:4). వారు. పేతురు పాఠకుల వలెనే, దేవుడు నిర్మించిన పట్టణంలో ప్రవేశింపవలెనని పయనించాల్సిన బాట గుండా వెళ్లుచు, పరదేశంలో కాపురమున్న బాటసారులని వారు మర్చిపోవుటను దేవుడు ఇశ్రాయేలీయుల

విషయంలో అనుమతించలేదు (లేవీయకాండము 25:23; 1 దినవృత్తాంతములు 29:15; కీర్తనలు 39:12; హెబ్రీయులకు 11:10).

**వచనము 18.** ఈ అంశము 1:14-17 నుండి కొనసాగుతుంది. క్రైస్తవులు ఉన్నతమైన నైతిక జీవితం జీవించవలసినవారై యున్నారు ఎందుకనగా (1) దేవుడు పరిశుద్ధుడు గనుక, విశ్వాసులు సహితము పరిశుద్ధులై యుండవలెనని అది వారిని బలవంతము చేస్తుంది, మరియు (2) దేవుడు న్యాయాధిపతియై యున్నాడు. తండ్రియైయున్న దేవుడు న్యాయాధిపతియై కూడ ఉన్నాడు. ఇప్పుడు అపొస్తలుడు దైవభక్తితో జీవించుటకు గల మూడవ ప్రోత్సాహకమును పరిచయం చేస్తున్నాడు: వారు విలువపెట్టి కొనబడియున్నారు. వారు విమోచింపబడి యున్నారు. వారు ఏమైయుండవలెనని దేవుడు వారిని విలువపెట్టి కొన్నాడో అదే అయియుండవలెనని ఈ అపొస్తలుడు తన సహోదర సహోదరిలను కోరుచున్నడు. వారు **వెండి బంగారములవంటి క్షయ వస్తువుల చేత విమోచింపబడలేదని ఎరిగి,** పరదేశులై యున్నంతకాలము భయముతో ప్రవర్తింపవలెనని చెప్పాడు. వారి విమోచన నిమిత్తం ఎంతో మూల్యం చెల్లించాల్సి వచ్చింది. "ఎరుగుదురు" అను క్రియాజన్య విశేషణము "మీరు ఎరిగి యున్నందువలన" లేక "ఎందుకనగా మీరు ఎగిరియున్నారు" అను స్వల్పవ్యత్యాసాన్ని చూపింపవచ్చును. ఈ రెండు సందర్భాల్లోను, తన పాఠకులు ఏమైయుండవలెనని విమోచింపబడిరో, అందుకు తగిన వారి వలె వారు జీవించవలెనని పేతురు ఆశించాడు. అనగా, "మీరు ఏమైయుండవలెనని దేవుడు మిమ్ములను విలువపెట్టి కొన్నాడో అదే అయియుండుడి" అని సారాంశంగా చెప్పుకొనవచ్చు.

సిలువ మీద సంభవించిన సంఘటన ఏమిటో విశ్వాసులు అర్థంచేసుకొనగలుగుటకు సహాయకరంగా ఉండునట్లు క్రొత్త నిబంధన లెక్కలేనన్ని రూపకాలంకారాలను తెలియజెప్పుచున్నది. విశ్వాసుల విమోచనార్థమైన క్రయ ధనాన్ని చెల్లించుటకు క్రీస్తు తన ప్రాణమునర్పించాడనునది, వాటిలో ఒకటి.[30] పేతురు సమకాలీనులలో, "విమోచింపబడుట" (*lutroomai*) అను పదము సామాన్యంగా యుద్ధ ఖైదీని విడుదల గావించుటకు క్రయధనము చెల్లించుటను లేదా ఒక బానిసను విడిపించుటకు వెల చెల్లించుటను సూచించినది. "విమోచింపబడుట"ను వివరించడానికి పేతురు ప్రయోగించిన గ్రీకు క్రియా పదము, అది క్రైస్తవ ప్రపంచంలో తరచుగా వాడబడినంత సామాన్యంగా క్రొత్త నిబంధనలో వాడబడలేదు. ఈ క్రియా పదము లూకా 24:21; తీతు 2:14; 1 పేతురు 1:18లో మాత్రమే అగుపిస్తుంది. సంబంధిత రెండు నామవాచక పదాలు యింకా ఐదు పర్యాయాలు అగుపిస్తాయి (మత్తయి 20:28; మార్కు 10:45; లూకా 1:68-75; 2:38; హెబ్రీయులకు 9:11). "క్రయధనము" అని గాని, "విమోచన" అని గాని అనువదింపబడిన ఇదే అర్థము నిచ్చు పదములు మరొక చోట కూడ కలవు (రోమీయులకు 3:24; 1 కొరింథీయులకు 1:31; ఎఫెసీయులకు 1:7; కొలొస్సయులకు 1:14; 1 తిమోతి 2:6; హెబ్రీయులకు 9:15).

యేసు, "మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు, కాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని" తానే సెలవిచ్చాడు (మత్తయి 20:28; మార్కు 10:45). యేసు మరణము ఎందుకు ఆవశ్యకమయ్యిందో, మానవళి పాపములకు సిలువ ఎలా ఒక

చెల్లింపయ్యిందో, గొఱ్ఱెపిల్ల రక్తంచేత పాపము ఎలా తుడుపుపెట్టబడిందో, అది దేవునికి మాత్రమే తెలియును. రక్తముతో కూడిన బల్యర్పణలు ఆరాధించువానికిని ఆరాధింపబడు దైవమునకును మధ్య బంధమును కల్పిస్తాయను అభిప్రాయం ప్రాచీన ప్రపంచంలో ప్రబలియుండింది.[31] "విమోచనము," "సమాధానపరచబడుట" (2 కొరింథీయులకు 5:19), మరియు "పాపప్రాయశ్చిత్తము" (1 యోహాను 2:2) మొదలగునవి, యేసు సిలువ మీద మరణించుటలో గల ప్రాముఖ్యతను క్రైస్తవులు తలపోయునప్పుడు వారికి మార్గదర్శకము నిచ్చుటకు ముఖ్యమైన పదములై యున్నవి. "పాపపరిహారము" అను పదము యొక్క ప్రయోగము ఆంగ్ల అనువాదములలో సామాన్యంగా పాత నిబంధన వాక్యభాగములకే పరిమితం చేయబడినప్పటికిని, అది చెప్పుకోదగినంత ప్రాముఖ్యమైన నాలుగవ పదమై యున్నది.[32]

క్రైస్తవులు వారి **నిరర్థకమైన జీవిత విధానములో** నుంచి మూల్యము చెల్లించి కొనబడినవారై యున్నారు. భవిష్యత్తులో దేవునితో కూడ జీవించుటకు లభించనైయుండిన భాగ్యము నిమిత్తము "విమోచింపబడుట"తోపాటు, పేతురు పాఠకులు లోకము అనుసరించుచుండిన దౌర్భాగ్యమైన జీవిత విధానంలో నుంచి "విమోచింపబడి" యున్నారు. "జీవితము, ప్రవర్తన, నడవడిక విధానము" అని అర్థమిచ్చు *anastrophē* అను పదమును పేతురు ప్రయోగించుట ఇది రెండవ సారి. 1:14–16లో ప్రయోగింపబడిన పదము ఇదే. ఈ పదము క్రొత్త నిబంధనలో పదమూడు పర్యాయములు అగుపిస్తున్న సందర్భంలో, ఎనిమిది పర్యాయములు పేతురు పత్రికలోనే అగుపిస్తుంది. స్పష్టంగా, ఈ పదము పేతురుకు ఎంతో ప్రాముఖ్యమైనదై యుండింది. దేవుని గౌరవిస్తున్నవారై నిత్య స్వాస్థ్యములో పాల్గొనునట్లు క్రైస్తవులు పరిశుద్ధ జీవితం జీవించాల్సిన అవసరం మాత్రమే కాదు కాని, వారు దైవభక్తికి తక్కువైన ఏ ప్రవర్తన విషయంలోనైనను నిదర్శనంగా నిలువబడినట్లయితే, క్రైస్తవులు ఎదుర్కొనుచుండిన శ్రమలు మరింత ఘోరమైనవౌతాయేమో అను ఆందోళన కూడ ఉండింది.

పేతురు సంబోధిస్తున్న ఆసియాలోని క్రైస్తవుల నిరర్థకమైన జీవితం, **వారి పితరుల నుంచి స్వాస్థ్యముగా పొందినదై** యున్నది. సిలువలో, యేసు, వారి పూర్వపు నిష్ప్రయోజనకరమైన మరియు అభాగ్యమైన జీవితముల నుంచి క్రైస్తవులను విమోచించాడు. వారి పితరులు "వ్యర్థమైన" జీవితం జీవించారనునది పేతురు పాఠకులలో అధిక శాతం అన్యజనులై యుండి క్రీస్తునంగీకరించినవారని ఆదనంగా సూచిస్తుంది. గతించిన యుగములలో, వారి పితరులు, యూదేతరులు, దేవుని ప్రజల స్వాస్థ్యములో నుండు పాలుపంపుల నుంచి తెగదెంపులుగలవారై యుండిరి. ఒక యూదుడు, యూదుడై యుండి క్రీస్తునంగీకరించినవాడు సహితము, మోషే ధర్మశాస్త్రము క్రింద జీవించిన జీవితము "వ్యర్థమైన" జీవిత విధానమై యుండిందని ఎన్నడును మాటలాడియుండడు.

**వచనము 19.** అది ప్రశస్తమైనదని ప్రజలు పరిగణించునదేదైనను, ఏ వెండి బంగారములైనను, మానవులు విలువనిచ్చునదేదైనను, వారి సిరిసంపదలన్నిటిలోనిది ఏదైనను, పాపము యొక్క భ్రష్టుపట్టించు శక్తి నుంచి వారిని విమోచింపజాలదు. క్రైస్తవులు ఆనందంగా అనుభవిస్తున్న విమోచనము, **ప్రశస్తమైన క్రీస్తు రక్తమును** విలువపెట్టి కొనబడినదై యున్నది. వెండిబంగారములు క్షయమైపోతాయి, అవి అస్థిరమైనవి, అవి

లౌకికమైనవి. అక్షయమైనది, నిర్మలమైనది, మరియు వాడబారనిదియునైన స్వాస్థ్యమును వెండిబంగారములు సమకూర్చజాలవు (1:3, 4). క్రీస్తు రక్తం అక్షయమైనదై యున్నది గనుక ఆయన చెల్లించిన విమోచన క్రయధనము వెల, మానవులు చేయు దేనిచేతనైనను నశించదు, అది పలుచన గావింపబడజాలదు, లేదా కొట్టివేయబడజాలదు. చెల్లింపబడిన మూల్యము చేత విమోచనము యొక్క గొప్పతమును కొలిచి చూచినప్పుడు, క్రైస్తవులు పరిశుద్ధ జీవితం జీవించవలెననుటకు వారికి గల ప్రోత్సాహకము ఎంత శక్తివంతమైనదో అర్థమౌతుంది.

మోషే ధర్మశాస్త్రములో నియమింపబడిన రక్తముతో కూడిన బల్యర్పణలకును, సిలువ మీద యేసు మరణించుటకును మధ్య ప్రత్యక్ష సంబంధమున్నదని పేతురు నమ్మాడు. సమస్త మానవాళికి ప్రతినిధులుగా ఉంటూ, యూదులు మరియు రోమనులు కుమ్మక్కై ఆయనను వధించినప్పుడు, యేసు **నిర్దోషమును, నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వలె ఉండెను**. పేతురు మనస్సులో ప్రత్యేకించి పస్కా గొఱ్ఱెపిల్లను గూర్చిన తలంపులు కదలాడుచుండినవా? ఎవ్విధంగాను ఇందుకు సమాధానం నిశ్చయమైందిగా లేదు. మొదటిగా, పస్కాను పాటింపవలసిన విధానమునకు సంబంధించిన ఆదేశముల గూర్చి ఒకడు నిర్గమకాండము పన్నెండవ అధ్యాయంలో పఠించునప్పుడు వాని తలంపులను తట్టుచుండు మొదటి విషయం, విమోచనము కాదు. ఇశ్రాయేలీయులు గొఱ్ఱెపిల్లను వధించి దానిని ఆనందంగా ఆరగించునప్పుడు, దేవుడు వారిని ఏర్పరచుకొని, ఐగుప్తు దాసత్వములో నుంచి వారిని విడిపించిన విషయాన్ని అది వారి జ్ఞాపకమునకు తెచ్చును. ఈ విడుదల, గొఱ్ఱెపిల్ల చేత చెల్లింపబడిన విమోచనా విలువతో సంబంధం లేనిదిగా అగుపిస్తుంది, గొఱ్ఱెపిల్ల నిష్కళంకమైనదై యుండవలెననునది నిజమే (నిర్గమకాండము 12:5), కాని నిష్కళంకమైన గొఱ్ఱెపిల్లల బలియాగము, పస్కాతో ఎటువంటి సంబంధంలేని బల్యర్పణలకు సంబంధించిన సంస్కారాలలో భాగమై యుండింది (సంఖ్యాకాండము 28:3, 9, 11).

రెండవదిగా, పస్కాపండుగ సమయంలో నిర్దిష్టముగా పేర్కొనబడిన గొఱ్ఱెపిల్లను అర్పించాల్సిన అవసరం లేదు. అది పశువుల మందలోని ఏదైన, గొఱ్ఱె గాని లేదా గొఱ్ఱె పిల్లగాని, ఒక చిన్న బలిపశువై యుండవచ్చును. మూడవదిగా, తన పాఠకులు యథార్థమును నీతితోకూడినవైన జీవితములు జీవించవలెననునది పేతురు ఆందోళన చెందుచుండిన అంశమై యుండింది (1:14-16). నిష్కళంకమైన మరియు నిర్దోషమైన క్రీస్తు జీవితము, క్రైస్తవ నడవడికి ఒక మాదిరియై యుండుటకు ముఖ్యమై యుండింది. పేతురు ఆందోళన చెందుచుండిన విషయం పాత నిబంధన ప్రకారమైన బల్యర్పణలలో అర్పింపబడిన గొఱ్ఱెపిల్లల గూర్చినది కాదు కాని, యేసు గుణశీలము గూర్చినదై యుండెను. నాలుగవది, గొఱ్ఱెపిల్ల గూర్చిన రూపకాలంకారమును, అది పస్కా పండుగ వేడుకలో వాడబడినందునుబట్టి కాదు కాని, యెషయా 53వ అధ్యాయంలో ఉపయోగింపబడినందునుబట్టి పేతురు వాడుచున్నట్లు అగుపిస్తుంది. 1 పేతురు 2:22-25లో పేతురు యెషయా 53వ అధ్యాయంలోని పలుకులను తీసుకొన్నట్టు ఎక్కువ స్పష్టంగా అగుపిస్తుంది.

పైన పేర్కొనబడిన హేతువులనుబట్టి, పరిశుద్ధముగా జీవించుట గూర్చి పేతురు చేసిన మందలింపుతో పస్కా గొఱ్ఱెపిల్ల పొంతనగలదై యుండుట సంభావ్యము కాదు. ఇంకా, మనము క్రీస్తును సూచిస్తున్న రిఫరెన్సు “గొఱ్ఱెపిల్ల” (యోహాను 1:29; ప్రకటన 5:6 మరియు

ప్రకటన గ్రంథంలో అనేక పర్యాయములు) నుంచి, "పస్కా గొఱ్ఱెపిల్ల" వైపు మళ్లినప్పుడు జాగ్రత్తపరులమై యుండాలని చెప్పడానికి అదొక సంకేతమై యున్నది. "మన పస్కా పశువు" అంటూ పౌలు యేసును సూచించాడనునది నిజమే (1 కొరింథీయులకు 5:7), కాని గొఱ్ఱె పిల్ల గూర్చిన సూచన లేదు. (కొన్ని అనువాదములలో, ఉదా॥ NRSV మరియు NIV, ఈ పదమును అనవసరంగా చేర్చుచున్నవి.) వాస్తవానికి, పౌలు, ఎక్కడ కూడ యేసును ఒక గొఱ్ఱెపిల్లగా సూచించలేదు. యేసు మరియు పస్కా గొఱ్ఱెపిల్లకు మధ్య గల ఒకే ఒక్క స్పష్టమైన సంబంధం యోహాను 19:36లో కలదు, అచ్చట అపొస్తలుడు యేసు ఎముకలలో ఒకటైనను విరుగగొట్టబడలేదని వ్రాయబడియున్న ఉల్లేఖనమును, నిర్గమకాండము 12:46ను ఉదహరించి పేర్కొంటున్నాడు. పస్కా గొఱ్ఱెపిల్ల యొక్క ఎముకలలో ఒకటైనను విరుగగొట్టబడ కూడదు. దీనంతటితో కూడ, యేసు ఒక గొఱ్ఱెపిల్లయై యున్నాడని సూచించు రూపకాలంకార సంబంధమైన సూచనలతో పస్కా గొఱ్ఱెపిల్లకు సంబంధమును కల్పించుట ప్రమాదకరమైనదౌతుంది.

**వచనము 20.** దేవుని ముందెలివిని సూచించుట ద్వారా (1:2) పేతురు స్పష్టం గావించాడు గనుక, క్రీస్తు మరియు ఆయన సంఘము స్థాపింపబడిన విషయంలో సంభవించిన సంఘటనలన్నీ, ఏదో ఒక విషయం ముగిసిన తరువాత దేవుని తలంపులను తట్టిన ఆలోచన కాదు; అది యాదృచ్ఛిక ఘటనలకు సంబంధించిన ప్రణాళికయై యుండలేదు. యేసును గూర్చి, అపొస్తలుడు, **ఆయన జగత్తు పునాది వేయబడక మునుపే నియమింపబడెనని** చెప్పుచున్నాడు. పేతురు రూఢిపర్చింది యేసు యొక్క మూర్తిమంతమును గూర్చిన దేవుని ముందెలివియై యుండింది గనుక అది, యేసు ద్వారా సమకూర్చబడనై యుండిన విమోచనా చర్యల గూర్చిన దేవుని భవిష్యత్ జ్ఞానమై యుండిందని చెప్పుకొనుట బహుశా క్షేమకరమై యుంటుంది. "నిత్యత్వమంతటిలో నిర్ణయింపబడింది కేవలము యేసు క్రీస్తు ఈ లోకము లోనికి రావాలనునది కాదు, కాని ఆయన ఒక నిర్దిష్టమైన పాత్రను నిర్వహించాలనునదై యుండెను."[33] ఏది ఏమైనా, ఈ మినహాయింపుతో కూడ, దేవుడు మానవాళి విమోచన కోసం క్రీస్తునందు ఒక ప్రణాళిక వేసాడను నిశ్చయత నుండి, ఎప్పుడైనా జన్మించు ప్రతి ఒక్కరి వ్యక్తిగత గమ్యము ముందుగానే నిర్ణయింపబడు విషయమెలా ఉన్నా, దేవునికి ముందే తెలియునను తుది అభిప్రాయమును ఏర్పరచుకొనుట యోచింపదగిన విషయమౌతుంది. వారు ఆనందంగా అనుభవిస్తున్న విమోచన నిత్య పర్యవసానములకు సంబంధించినదై యున్నదనునది క్రైస్తవులకున్న అభయమై యున్నది. తన స్వరక్తమును చిందించిన క్రీస్తు దేవునితో కూడ అనంతకాలము మొదలుకొని ఉండెను. "జగత్తు పునాది వేయబడక మునుపే" అను మాటలు లోకము సృష్టింపబడుటతో సమానమైనవై ఉన్నాయి, ఇది క్రొత్త నిబంధనలో సామాన్యముగా తెలియజెప్పబడుచున్నది (మత్తయి 25:34; యోహాను 17:24; ఎఫెసీయులకు 1:4-6; హెబ్రీయులకు 4:3).

జగత్తు పునాది వేయబడక మునుపటి నుంచే నియమింపబడినవాడై యుండింది, **మీ నిమిత్తము కడవరి కాలముల యందు ప్రత్యక్షపరచబడినవాడు**, నిత్యుడైన ఈ యేసే. విశ్వాసులు తామెదుర్కొన్న శ్రమలను సహించింది, ఈ విషయం దృష్ట్యానే. శ్రమలనేవి దేవుడు వారిని మర్చిపోయాడని ఎవ్విధంగాను సూచించలేదు. దేవుడు తన కొసమే ఒక జనాంగమును ఏర్పరచుకొనవలెనని యుండిన ఆయన నిత్య ప్రణాళికలో వారు భాగస్థులై

యుండిరి. యేసు రాకడ "మీ నిమిత్తమై" యుండింది. "కడవరి కాలములు" క్రైస్తవులు జీవిస్తున్న కాలములై యున్నవి. క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు, దేవుడు నిర్ణయాత్మకంగా చర్య తీసుకున్నాడు. మానవాళి విమోచనకు సంబంధించినంత వరకు, పూర్తిచేయబడకుండా మిగిలిన మరొక ప్రణాళిక దేవునికి లేదు. పేతురు మరియు తన పాఠకులు కడవరి కాలములయందు జీవించారు, మరియు ఇరవై ఒకటవ శతాబ్దములో జీవిస్తున్న క్రైస్తవులు కడవరి కాలముల యందు జీవిస్తున్నారు, మరియు ఈ భూగ్రహంపై మానవ జీవితం నిలిచియున్నంత వరకు అవి కడవరి కాలములై యుండును.

ఇవి కడవరి కాలములై ఉన్నాయి గనుక, ప్రభువు రాకడ, తీర్పు, మరియు నిత్యత్వం చొరబడుట ఏ క్షణంలోనైనా జరుగవచ్చునని ఎదురుచూడవలెను. "అంత్య దినములలో" అపాయకరమైన కాలముల గూర్చి పౌలు వ్రాసినప్పుడు (2 తిమోతి 3:1), ఆయన తాను జీవించుచుండిన కాలముల గూర్చి వ్రాసాడు. "ఈ దినముల అంతమందు" దేవుడు తన కుమారుని ద్వారా మనతో మాటలాడెనని హెబ్రీ పత్రిక రచయిత రూఢిపర్చినప్పుడు (హెబ్రీయులకు 1:2), అతడు తాను జీవించియుండిన కాలముల గూర్చి వ్రాయుచుండెను. పాత నిబంధనలోని సంఘటనల గూర్చి పౌలు ఇలా చెప్పుచున్నాడు, "ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను" (1 కొరింథీయులకు 10:11). వ్యతిరేకార్థక దృక్పథంలో చెప్పుకొన్నట్లయితే, క్రొత్త నిబంధనలో పేర్కొనబడిన ఈ "కడవరి కాలములు" లేదా "అంత్య దినములు," ప్రభువు ప్రత్యక్షము కాకముందటి ప్రత్యక్షీకరణ కాలమును సూచిస్తున్నాయని మనము అర్థంచేసుకొనకూడదు. వెయ్యేళ్ల పరిపాలన, మధ్యాకాశంలో ఎత్తబడుట, మరియు ఇటువంటి ఇతరమైన సంఘటనల గూర్చిన ధ్వనింపులు లేవు. క్రైస్తవులు కడవరి కాలములో జీవిస్తున్నారు, గనుక అంత్య దినములు పూర్తయినప్పుడు, దైవచిత్తమైతే, ప్రభువు తిరిగి వచ్చును. అటుతరువాత తీర్పు మరియు నిత్యత్వము చోటుచేసుకొనును.

**వచనము 21.** యేసు "మీ నిమిత్తము" ప్రత్యక్షమయ్యాడని పేతురు 20, 21 వచనాల్లో చెప్పుచున్నాడు. ఇది ఇంకా కొంచెం స్పష్టంగా చెప్పుకొనబడాల్సిన అవసరమున్నది. యేసు ఎవరి కోసం ప్రత్యక్షమయ్యాడని పేతురు చెప్పుచున్నాడు? **దేవుని యెడల తన ద్వారా విశ్వాసులైనవారి** కోసమని అపొస్తలుడు చెప్పుచున్నాడు. దేవుడు సమకూర్చిన రక్షణ వ్యక్తిగతమైనదై యున్నది. దేవుడు యేసు క్రీస్తు మూర్తిమంతముగా, అనిర్దిష్టముగా మామూలు మాటలకు, భావాలకు అగోచరమైనవారి కోసం రాలేదు, కాని "విశ్వాసులైనవారు" అని అనువదించుటలో, NASB అనువాదము గ్రీకు భాష యెడల నమ్మకమైందిగా ఉంటున్నది, కాని నమ్మకమను పదము, క్రొత్త నిబంధనలో తరచుగా విశ్వసించుట యను అవగాహనతో వాడబడింది. REB దీనిని ఇలా అనువదిస్తుంది, "మీరు ఆయన ద్వారా దేవుని యందు విశ్వసించారు." వారు దేవుని యందు విశ్వసించారు, కాని తండ్రిని యేసు బయలుపరచినందు వలన వారు విశ్వసించారు, అందుచేతనే ఆసియా వాసులైన క్రైస్తవులు విశ్వాసులయ్యింది "ఆయన ద్వారా" అని వ్రాయబడి యున్నది. ఈ ఘోషణ మరియు యోహాను 14:1, 6 ఒకే ఆలోచనలలో నుంచి కలుగుచున్నవనునది స్పష్టంగా నున్నది.[34] నజరేయుడైన యేసు ద్వారానే దేవుని యందు విశ్వాసము ఉంచబడుతుంది ఎందుకనగా (1) గత కాలమందలి ఏ ప్రవక్తయైనను లేదా ఏ జ్ఞానియైనను బయలుపర్చని విధంగా

తండ్రిని యేసు బయలుపర్చాడు (యోహాను 7:28, 29; 15:15). (2) మానవులు దేవునితో సహవాసము కలిగియుండునట్లు పాపమను అడ్డంకిని యేసు తొలగించాడు (రోమీయులకు 5:1; 1 యెహాను 1:7). (3) యేసు, వర్తమాన కాలములో సహితము, మానవుని పక్షాన దేవుని యెదుట విజ్ఞాపనము చేయుచున్నాడు (1 తిమోతి 2:5; హెబ్రీయులకు 7:25).

అపొస్తలుడు, యేసు రక్తం, ఆయన మరణం గూర్చి ఇదివరకే విన్నవించుకున్నాడు. ఇప్పుడు, క్రీస్తు మరణమును ప్రకటించు సందేశం ఓటమితో కూడినది కాదు కాని విజయముతో కూడినదని, మరణమునకు సంబంధించింది కాదు కాని జీవమునకు సంబంధించిందై యున్నదని ఆయన స్పష్టం చేస్తున్నాడు. దేవుడు **మృతులలో నుండి ఆయనను లేపి తనకు మహిమనిచ్చాడు**. యేసు "మృతులలో నుండి పునఃరుత్థానుడైనందున ప్రభావముగల దేవుని కుమారుడై యున్నాడని" దేవుడు సుస్పష్టంగా ఘోషించాడని ధ్రువీకరిస్తూ పౌలు తాను రోమీయులకు వ్రాసిన పత్రికను ప్రారంభిస్తున్నాడు (రోమీయులకు 1:1-7). విశ్వాసమునకు సంబంధించిన ప్రాథమికమైన ఒప్పింపును, క్రైస్తవ్యము యొక్క విశ్వాస సూత్రమని కూడ చెప్పవచ్చును, ఈయన ఏర్పాటుగావిస్తున్నాడు. అదేమనగా, "లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, ఆయన పాతిపెట్టబడెను, మరియు లేఖనముల ప్రకారము మూడవ దినమున తిరిగి లేపబడెను" (1 కొరింథీయులకు 15:3, 4). యేసు మృతిచెందాడు మరియు అటుతరువాత ఆయన దేవుని శక్తి చేత లేపబడినవాడై, మరలా మానవుల మధ్య అగుపించాడనునది, దేవుని యందు మరియు నిత్య జీవము గూర్చిన క్రైస్తవ విశ్వాసము యొక్క సారాంశమై యున్నది. దేవుడు యేసుకు అనుగ్రహించిన "మహిమ" పునఃరుత్థానములో ఉండింది, లేదా బహుశా ఆయన దేవుని కుడి పార్శ్వమునకు ఆరోహణమై, అచ్చట సింహాసనాసీనుడై పాలించుటలో ఉండింది (అపొస్తలుల కార్యములు 2:33; రోమీయులకు 8:34; 1 కొరింథీయులకు 15:25). యేసు అనుభవించిన మహిమ, దానిని ఆయన అనుచరులు పంచుకొను మహిమయై యుండింది (1:8, 11).

**మీ విశ్వాసమును నిరీక్షణయు దేవుని యందు ఉంచబడియున్నవనునది** విశ్వాసుల కోసం దేవుడు యేసు క్రీస్తు ద్వారా చేసిన సమస్తము యొక్క ఫలితమై యున్నది. "విశ్వాసము" మరియు "నిరీక్షణ" అను పదములు, ముఖ్యంగా "విశ్వాసము" నమ్మకమైయున్నదని అర్థంచేసుకొబడినప్పుడు, ఒకే అర్థము నిచ్చుచున్నవి, అట్లయినను అవి వాటి సొంత పరిధి కలిగియున్నవి. "విశ్వాసము" క్రైస్తవుడు జీవిస్తున్న ప్రస్తుత పరిస్థితులకు సంబంధించిన విషయమై యున్నది. క్రైస్తవులు దేవుని చేత విశ్వాసము వలన కాపాడబడుచున్నారని పేతురు అంతకు మునుపు చెప్పిన తరువాత, "మీరాయనను చూడకపోయినను" అని చేర్చుచున్నాడు (1:5, 8). "విశ్వాసము" అనగా దేవుని యందు నమ్మకముంచి అనుభవసిద్ధమైన నిదర్శనములు లేనప్పుడు సహితము ఆయన మీదనే ఆధారపడుటయై యున్నది. మరొక ప్రక్క "నిరీక్షణ" అనునది భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొనుటకు సంబంధించిన విషయమై యున్నది. క్రీస్తునందలి సకలాశీర్వాదములను కలిగియుండగా, జీవముతో కూడిన నిరీక్షణ (1:3, 4), భవిష్యత్తు మరియు విశ్వాసుల కోసం దేవుడేర్పరచిన స్వాస్థ్యముపై దృష్టిని సారిస్తుంది.

## అక్షయ బీజము నుండి పుట్టింపబడినవారు (1:22-24)

**22-23మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవునివాక్య మూలముగా అక్షయబీజమునుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదరప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి. ఏలయనగా**

> **24-సర్వశరీరులు గడ్డినిపోలినవారు, వారి అందమంతయు గడ్డిపువ్వువలె ఉన్నది; గడ్డి ఎండును దాని పువ్వునురాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును.**

**మీకు ప్రకటింపబడిన సువార్త యీ వాక్యమే.**

క్రైస్తవ జీవితము యొక్క అంకురార్పణము గూర్చి అపొస్తలుడు పేర్కొనుట, ఇది రెండవసారి (1:3, 4, 22, 23). "మీరు తిరిగి పుట్టింపబడితిరి" అని ఆయన చెప్పుచున్నాడు. క్రైస్తవుల జీవితములు, దేవుడు వారి పాపములను క్షమించి, తన సొంత ప్రజలలో వారిని లెక్కించినప్పుడు, వారు ఏమైయుండవలెనని ఆయన, వారిని సృజించాడో, అట్టి మూర్తిమంతములనే అవి ప్రతిబింబించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

**వచనము 22.** తన పాఠకుల **విధేయతను** పేతురు ప్రస్తావించుట, ఇది మూడవసారి (1:1, 2, 14-16, 22, 23); విధేయత మరియు పవిత్రపరచబడుట, ఒకే ప్రధానాంశములోని రెండు భాగాలై యున్నవని విదితమగుట ఇది మూడవసారి. పవిత్రపరచబడుట గ్రీకు భాషలో పరిపూర్ణ అసమాపక క్రియావిశేషణమై యున్నది. ఈ అసమాపక క్రియా విశేషణము యొక్క బలం చేదర్థకమైనదై (తగ్గింపుతో కూడినదై) యుండవచ్చును, **మీరు ... గనుక,** లేదా హేత్వర్థకమైనదై (కారణంగా ఉండేదై) యుండవచ్చును, "ఎందుకనగా మీరు ..." NASB అనువాదకులు చేదర్థక బలాన్ని ఎంపికచేసారు: "మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారై యున్నారు గనుక," విధేయత మరియు పవిత్రపరచబడుట 1:1-4లోను మరియు 1:22, 23లోను తిరిగి జన్మించుట గుర్తుచేయబడునట్లు దారితీయబడుననునది అరుదుగా కాకతాళీయమైనది. **సత్యము**, ఆమోదింపబడాల్సిన ప్రతిపాదనల కంటె మిన్నయైనదై యున్నది. సత్యము, లోబడవలసినదై యున్నది. పేతురు పాఠకులు విధేయులయ్యింది ఏదో అగోచరమైన సత్యమునకు కాదు. నిర్దిష్టంగా, వారు సువార్త సత్యమునకు విధేయులయ్యారు; యేసు వారి కోసం మరణించాడను సత్యాన్ని వారు విస్వసించారు, మరియు ఆ సత్యములో స్వతఃస్సిద్ధమైనదై యుండిన విధివాచకానికి వారు ప్రతిస్పందించారు. వారు సత్యమునకు విధేయులైనప్పుడు అదే సమయంలో వారు నూతనంగా జన్మించారు మరియు దేవుని రాజ్యం కొరకు పవిత్రపరచబడినవారు. రేమండ్ సి. కెల్సి పేతురు గూర్చి ఇలా చెప్పుచున్నాడు, "తన పాఠకులు సువార్త యెడల లోబడుచున్న విధేయతతో ప్రతిస్పందించిన కాలమును, సత్యము కోరుచుండిన విషయాలకు వారు లొంగిపోయిన కాలమును ఆయన వెనుదిరిగి పర్యాలోచిస్తున్నాడు."[35]

గ్రీకు భాషలోని అద్యతన భూతకాలము గతంలో చేపట్టబడి చేయబడిన ఒక చర్యను

సూచిస్తుంది కాని దాని ఫలితాలు వర్తమానకాలంలో కొనసాగుచునే యున్నవి. "మీరు ... మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారై యుంటిరి" అంటూ పేతురు తన పాఠకుల గూర్చి చెప్పుచున్నాడు. అద్యతన భూతకాలమును ప్రయోగించుట ద్వారా, వారు తిరిగి జన్మించిన కాలమును వెనుదిరిగి పర్యాలోచింపవలెనని అపొస్తలుడు తన పాఠకులను ప్రేరేపిస్తున్నాడు. అనేక సంవత్సరాల క్రితం, వారు పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సునొంది బాప్తిస్మము పొందవలసి యుంటుందని యెరూషలేములో కూడుకొని యుండిన ఒక గొప్ప జనసమూహంతో పేతురు చెప్పాడు (అపొస్తలుల కార్యములు 2:38). పేతురు ప్రకటించిన సత్యమునకు దాదాపు మూడువేల మంది విధేయులైనప్పుడు, వారు తిరిగి జన్మించారు, వారి ఆత్మలు పవిత్రపరచబడినవి. తిరిగి జన్మించుట గూర్చి చెప్పుచూ, అది "పునర్జన్మ సంబంధమైన స్నానమై యున్నదని," అనగా, ఒక నూతన జన్మమని పౌలు పలుకుచున్నాడు (తీతు 3:5). నూతనముగా జన్మించుట, బాప్తిస్మ సందర్భంలో నీటిలో పాతిపెట్టబడుటను మించినదై యున్నది, కాని నీటిలో పాతిపెట్టబడకుండా నూతన జన్మము ఉండజాలదు. వారు సత్యమునకు విధేయులగుట ద్వారా వారి మనస్సులను పవిత్రపచుకొనినవారై యుండినందువలన, తన పాఠకులు నూతనముగా జన్మించినవారి వలె ప్రవర్తింపవలెనని అపొస్తలుడు వారిని బతిమాలుచున్నాడు.

**నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు** క్రైస్తవులు వారి మనస్సులను పవిత్రపరచుకొన్నారు గనుక, వారు **యొకని నొకడు హృదయపూర్వకముగాను మిక్కుటముగాను ప్రేమింపవలెనని** పేతురు వారిని విన్నవించుకొనుచున్నాడు. కెల్లి ఇలా వ్రాస్తున్నాడు,

> ... రచయిత, అన్యమాతారాధికుల వలెకాని, క్రైస్తవ జీవిత విధానమును విశదంగా వివరించాల్సిన తన కార్యభారము నుంచి దారితప్పినట్లు అగుపించవచ్చును [1:14-18]. అయితే ఇప్పుడు ఆ విషయాన్ని చేపట్టుచు, బాప్తిస్మము పొందిన క్రైస్తవునికి గుర్తుగా నుండు పరిశుద్ధత మరియు దేవుని యందలి భయమునకు సహోదర ప్రేమను చేర్చుచున్నాడు.[36]

ఒకని మనస్సు పవిత్రపరచబడుట అనగా ఒకడు తానే పవిత్రపరచుకొనుట మించినది కాదని అర్థము. పేతురు పాఠకులు, ఖచ్చితంగా చెప్పుకొంటే, తమ్మును తాము పవిత్రపరచుకొనలేదు; విశేషంగా, దేవుడే వారిని పవిత్రపర్చాడు ఎందుకనగా యేసు, "గొఱ్ఱెపిల్లవంటి తన అమూల్యమైన రక్తమును" (1:19) చిందించుట ద్వారా వారిని విమోచించాడు. అట్లయినను, సత్యమునకు విధేయులు కావలెనని తీసుకొనబడిన తీర్మానము వారు సొంతంగా చేసుకొనినదై యుండింది. పెంతెకొస్తు దినాన పేతురు తన ప్రసంగమును ముగించిన తరువాత, "ఇంకను అనేక విధములైన వాదోపవాదములతో సాక్ష్యమిచ్చి, 'మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై మీరు రక్షణ పొందుడని' వారిని హెచ్చరించెను" అని చెప్పిన విషయాన్ని లూకా వ్రాస్తున్నాడు (అపొస్తలుల కార్యములు 2:40; NRSV)[37] విశ్వాసులు విధేయతతో ప్రతిస్పందించుట వలన, అది పాప క్షమాపణగా ఫలించు సార్థకమైన చర్య ఔతుంది.

సువార్త సందేశములోని విధివాచకమునకు వారు ప్రతిస్పందించినప్పుడు – వారు విశ్వసించి, మారుమనస్సు నొంది, బాప్తిస్మము పొందినప్పుడు – వారు ఒకరితో నొకరు

పంచుకొనిన "ప్రేమ" కంటె ఇతరమైన ఎటువంటి ప్రవర్తనా నియమావళియైనను ఎక్కువ ప్రాథమికమైనదిగా లేకుండిన ఒక ప్రజా సమాజము యొక్క సహవాసమును వారు ఆలింగనము చేసుకున్నారని పేతురు తన పాఠకులకు గుర్తుచేస్తున్నాడు. పౌలు వలె (1 కొరింథీయులకు 13:13; 1 థెస్సలొనీకయులకు 1:1–5), "విశ్వాసము," "నిరీక్షణ" (1:20, 21), మరియు "ప్రేమ," క్రైస్తవ జీవితము పెళ్లుబికి వచ్చుటకు అవి ఒకని అంతరంగమందలి శక్తులై ఉన్నాయని పేతురు చెప్పుచున్నాడు. వారు ఒకరి నొకరు తన కంటె ఘనుడని ఎంచుచు, ఒకరి యెడల మరొకరు మర్యాద చూపించుచు, మరియు తగు శ్రద్ధ వహించుట కంటె క్రైస్తవులకు ఏ ప్రవర్తనా నియమావళియైనను ప్రాముఖ్యమైనది కాదు. "మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల, దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురని" యేసు సెలవిచ్చాడు (యోహాను 13:35). "మనమొకని నొకడు ప్రేమింపవలెననునది, మొదటి నుండి మీరు వినిన వర్తమానమేగదా" అని యోహాను భక్తుడు రచిస్తున్నాడు (1 యోహాను 3:11).

"సహోదర ప్రేమ" గూర్చి చెప్పుటకు పేతురు ప్రయోగించిన పదము (*philadelphia*) అయియుండింది, ఈ పదము పెన్సిల్వేనియ (Pennsylvania) అను పట్టణము పేరు పలుకబడింది. ఇదే పదమును పేతురు 3:8లో కూడ మరొక పర్యాయము వాడుచున్నాడు. సత్యమునకు విధేయులగుట, వారి మనస్సులను పవిత్రపరచుకొనుట, అదే సమయంలో తోటి వయస్కులు, సహోదర సహోదరీలుండిన ఒక సమాజమును ఆలింగనము చేసుకొనినటువంటిదై యుండింది. ఆయన మానవాళి పట్ల కలిగియుండిన ప్రేమనుబట్టి, యేసు మానవ రూపము దాల్చాడు (యోహాను 3:16). యేసు శిష్యులు, ప్రభువు చూపిన మాదిరిని అనుసరిస్తూ, సకల మానవులను ప్రేమించవలసినవారై యున్నారని చెప్పుటలో అర్థమున్నది. అట్లయినను, విశ్వాసుల కుటుంబము లోపల గల ప్రేమ బంధం, అందరి యెడల ప్రేమను సాంద్రతరం గావించుటయై యున్నది (గలతీయులకు 6:10). పేతురు ఆలోచన ఇలా ఉండింది: మీ విశ్వాసమును మరియు నిరీక్షణను పంచుకొనువారి యెడల చిత్తశుద్ధిగల ప్రేమకు మిమ్ములను బద్ధులనుగా జేసిన సందేశమునకు మీరు విధేయులయ్యారు గనుక, మీరేమై యుండవలెనని దేవుడు మిమ్మును ఏర్పరచుకున్నాడో అదే అయియుంటూ హృదయపూర్వకంగాను మిక్కుటముగాను ఒకరి నొకరు ప్రేమించుకొనవలెను.

అపొస్తలుడు రెండవసారి ప్రేమ గూర్చి ప్రస్తావించినప్పుడు *agapaō* అను క్రియా పదము వైపు మళ్లుటలో ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఏమియు లేదు. "సహోదరులు ఒకరి యెడల మరొకరు కలిగియుండు అనురాగము మరియు ప్రేమ, సమానార్థమిచ్చు వ్యక్తీకరణములై యున్నవని పేతురు అర్థం చేసుకొనుచున్నాడనుటలో సందేహం లేదు."[38] వారు సత్యమునకు విధేయులైనప్పుడు, వారు పవిత్రులై యుండునట్లు దేవుడు వారి మనస్సులను పవిత్రపరచినట్లుగానే, వారు పవిత్రపరచబడిన పరిశుద్ధులై యుండవలెనని ఆయన తన పాఠకులను బతిమాలుచున్నాడు. "మిక్కుటముగా" అను పదము, పేతురు విధివాచకమునకు అదనంగా చేర్చబడిన ప్రాముఖ్యమైన మాటయై యున్నది. గ్రీకు భాషలో ఈ పదము, వాక్యము చివర, ఉద్ఘాటింపబడిన స్థాయిలో ఉన్నది. విశ్వాసులు ఒకరి యెడల నొకరు కలిగియుండు ప్రేమ నిలకడైనదై, పలుచన గావిపబడనిదై, వ్యక్తము చేసుకొనుట ఆసక్తితో కూడినదై యుండవలెను. రెండువ శతాబ్దంలో, లౌక్యం వెలగబెట్టు అన్యమతారాధికులు, క్రీస్తు నామము

ధరించిన వారి మధ్య నెలకొని యుండిన సహోదరత్వము గూర్చి చైతన్యవంతులగుచు, క్రైస్తవులు ఒకరి యెడల మరొకరు కలిగియుండిన తమ్మునుతాము త్యాగం చేసుకొను అంకితభావము గూర్చి, కొన్ని పర్యాయములు వ్యంగ్యంగా, వ్యాఖ్యానించారు. తన పత్రిక విదితంగా విశదపరచబడుచుండిన సందర్భంలో, పేతురు సహోదరత్వ సంబంధమైన భావమును మరొక పర్యాయం పేర్కొన్నాడు (2:17; 5:9).

**వచనము 23.** దీనికి ముందటి వచనంలో, తన పాఠకులు పవిత్రపరచబడిన విషయాన్ని వర్ణించడానికి పేతురు అద్యతన భూతకాలమును తెలియజేయు పదమును ప్రయోగించాడు. వారి నూతన జన్మము గూర్చి వర్ణించడానికి ఇచ్చట ఆయన అదే అద్యతన భూతకాల పదాన్ని మరొక పర్యాయం ప్రయోగిస్తున్నాడు. **మీరు క్షయ బీజము నుండి కాక, శాశ్వమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయ బీజము నుండి పుట్టింపబడినవారు** అని వ్రాస్తున్నాడు. వారు సత్యమునకు విధేయులై, తిరిగి జన్నించిన దాని ఫలితంగ, తోటి సహోదరుల యెడల ఉండవలసిన చిత్తశుద్ధిగల ప్రేమ ఏర్పడవలసి యుండింది. సత్యమునకు విధేయులగుట, పవిత్రపరచబడుట, మరియు తిరిగి జన్మించుట దేనికదే ఒంటరిగా నిలిచియుండు భావములు కావు. ప్రతి ఒక్క పదము మిగిలిన రెండింటిని గూర్చిన అంతర్భావమును ధ్వనిస్తుంది. క్రైస్తవులు జీవముతో కూడిన నిరీక్షణ కలిగియుండుటకు తిరిగి జన్మించారని అపొస్తలుడు ఇంతకు మునుపు తెలియజెప్పాడు (1:3, 4). అచ్చట ఆయన నూతన జన్మమును **శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యమును** అక్షయ బీజముతో ముడిపెట్టుచున్నాడు.

తిరిగి పుట్టుట గూర్చి యేసు నీకొదేముతో సంభాషించుచుండినప్పుడు, ఆయన నూతన జన్మమును బాప్తస్మముతోను ("నీటి మూలముగా పుట్టుట"; యోహాను 3:5) మరియు పరిశుద్ధాత్మతోను ముడిపెట్టాడు. (నూతన జన్మము గూర్చి, 1:3పైగల వ్యాఖ్యానము చూడుము.) 1:3, 4లో, నూతన జన్మము యేసు క్రీస్తు పునఃరుత్థానము ద్వారా కలుగుతుంది. ఇచ్చట అది అక్షయమగు దేవుని వాక్యము ద్వారా, దేవుని శక్తిచేత యేసు లేపబడినాడను సందేశము ద్వారా కలుగుతుంది. వాక్యముతో సమానముగా పరిగణింపబడకుండా, పరిశుద్ధాత్మ, వాక్యములోను మరియు వాక్యము ద్వారాను పనిచేయుచుండును. అనుకూలమైన ఒక కోణంలో, దేవుని వాక్యము వారికి ప్రకటింపబడిన సువార్త అయియుండింది (1:12). మరొక అనుకూల కోణంలో అది చైతన్యము కలుగజేయు పరిశుద్ధాత్మ శక్తియై యుండింది. దేవుని వాక్యము యొక్క సృజనాత్మక శక్తి పాత నిబంధన పాఠకులకు సుపరిచితంగా సుప్రసిద్ధమైనదై యుండింది. దేవుడు పలికిన వాక్యము ద్వారా, ఈ లోకము దాని ఉనికిలోనికి వచ్చింది (ఆదికాండము 1:3), మరియు దాని ద్వారా దేవుడు మానవుల విషయాలను నియంత్రించాడు (కీర్తనలు 33:9). పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడిన వాక్యము ద్వారా, క్రైస్తవులు తిరిగి జన్మించారు. లేఖనాల్లో జీవముతో కూడిన లక్షణము స్వతఃస్సిద్ధంగా అంతర్గతమై యున్నదని పేతురు అర్థంచేసుకున్నాడు, జీవముతో కూడినది' ఎందుకనగా, ప్రేరేపించుచు, బలము మరియు ఆత్మవిశ్వాసమిచ్చు పరిశుద్ధాత్మ సజీవమైనవాడై యున్నాడు. దేవుని వాక్యము సజీవమైనది మాత్రమేగాక, అది జీవముగలదిగానే కొనసాగుతుంది. అది శాశ్వతకాలము నిలిచియుంటుంది.

వాక్యము, పలుకబడినదై లేదా లిఖితమైనదై యుండవచ్చును, కాని ఈ రెండు

సందర్భాలోను, దానికి ఫలితాలను కలుగజేయు శక్తి కలదు. పరిశుద్ధాత్మ తనకిష్టమైన చోటికి వెళ్లుచుండునట్లుగా (యోహాను 3:8), వాక్యము ప్రజల హృదయాల్లో మర్మసహితమైన శక్తితో నేర్పుగా వ్యవహరిస్తుంది. అది జీవతములనే మార్చివేస్తుంది. "ఆయన ... సత్యవాక్యము వలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను" (యాకోబు 1:18). పరిశుద్ధాత్మ లేదా దేవుని వాక్యము చేయు పనుల గూర్చి చెప్పుకొనునప్పుడు, ఒకటి లేకుండా రెండవ దాని గూర్చి చెప్పుకొనుట, అర్థరహితమైనదౌతుంది. క్రైస్తవులు దాని ద్వారా తిరిగి జన్మించిన అక్షయ బీజము, పేతురు పాఠకులు విధేయులైన సత్యముతో, వారు పవిత్రపరచబడు ఫలితమిచ్చిన సత్యముతో సమానమైనదై యున్నది. దేవుని వాక్యమను "అక్షయ" బీజమునకును, మానవ సంతానోత్పత్తి యను "అక్షయమగు" బీజమునకును గల తారతమ్యమును పేతురు పోల్చాడు. యోహాను 1:13లో వలె, మానవ బీజనమునకును దైవికమైన బీజమునకును మధ్య స్పష్టంగా తెలియు తారతమ్యమున్నది. ఈ లోకంలో మానవ జీవితంతో సంబంధమున్న సమస్తము అస్థిరమైనదే. అది బుద్బుదప్రాయమనదే: అది చిరకాలముండదు. నూతన జన్మను కలుగజేయుటకు శక్తిగల బీజము నిరంతరము నిలుచును మరియు అది నిత్యమైనది పేతురు ఉద్దేశిస్తున్న తారతమ్యము ఈ క్రింది వచనం ద్వారా స్పష్టమౌతుంది.

**వచనము 24.** అక్షయ బీజము అనగా, దేవుని వాక్యము సాధనంగా ఉపయోగపడేదై యున్న నూతన జన్మము, పేతురు మనస్సుకు యెషయా 40:6–8ను గుర్తుచేసింది (కీర్తనలు 103:15–17ను పోల్చి చూడుము). ఈ వాక్యభాగము, ముందటి వచనంలోని ధ్రువీకరణమునకు, అనగా, ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును అను దానికి సహాయపడుతుంది మరియు దానిని స్థిరపరుస్తుంది. యెషయా గ్రంథంలోని వాక్యభాగాన్ని యాకోబు కూడ పరోక్షంగా సూచించాడు (యాకోబు 1:11), కాని ప్రభువు సహోదరుడు అది భిన్నమైనదే అయినా సంబంధముగల ఒక సత్యాన్ని చెప్పుటకు దీనిని ఉదహరించి పేర్కొన్నాడు. పేతురు కొన్ని చిన్న చిన్న మార్పులు చేసినప్పటికిని, ఉదహరించి పేర్కొనబడిన విషయం సెప్టువజింట్ (LXX)లో నుంచి తీసుకొనబడిందే. పాత నిబంధన, యేసు జన్మకు దాదాపు రెండు వందల సంవత్సరములకు ముందు హెబ్రీ భాషలో నుంచి గ్రీకు భాషలోనికి అనువదింపబడింది. గ్రీకులు మరియు రోమనులు మిళితమై యుండిన ప్రపంచంలో చెదరిపోయి యుండిన యూదులలో సెప్టువజింట్ విస్తృతంగా ఉపయోగింపబడింది. క్రొత్త నిబంధన కాలము ప్రవేశించే నాటికి, యూదులలో అనేకులు గ్రీకు ప్రపంచంలోని నూతన పరిస్థితులకు అలవాటుపడిపోయారు. ఆధునిక ప్రపంచంలోని ఆంగ్ల పాఠకులకు ఆంగ్ల అనువాదం అవసరమైనట్లే, వారి ఉపయోగం కొరకు వారి వాడుక భాషలోనికి అనువాదం అవసరమయ్యింది.

ప్రవక్త విషయంలో పేతురుకు ప్రత్యేకించి ఆందోళన కలుగజేయనిది, యెషయా 40:6–8లో ఒక ఉద్దేశం కనబడుతుంది. యెషయా సంబోధించుచుండిన ప్రజలు బబులోను దేశంలో దేశబహిష్కృతులుగా క్రుంగి కృశించిపోవుచుండిరి. వారు దేవుని వాగ్దానాల గూర్చి మొత్తానికే నిరాశతో నిరాధారులైపోవు సాధ్యత నెలకొని యుండింది – వాస్తవానికి వారు దేవునిచే వదిలిపెట్టె పరిస్థితి ఏర్పడింది. గనుక ప్రజలను ఆదరిస్తూ, వారు తమ సొంత ప్రదేశంలో ప్రవేశించుటకు దేవుడు వారి కోసం అరణ్యము గుండా ఒక మార్గమును సిద్ధపర్చుచుండినాడని వారికి గుర్తుచేయుటకు ఆయన ప్రవక్తను పంపించాడు. మానవుల

అధికారాలు వస్తాయి, పోతాయి; రాజ్యములు పైకి లేస్తాయి, క్రిందకు పడిపోతాయి. సమస్త శరీరులు గడ్డిని పోలినవారే. దేవుని వాక్యం, ఆయన వాగ్దానము, విశ్వసనీయమైనదై యున్నది. అది నిరంతరము నిలుస్తుంది.

వారి విశ్వాసం విషయంలో శ్రమల ననుభవించుచుండిన ఆసియాలోని క్రైస్తవుల పరిస్థితిని యెషయా వర్ణించ నుద్దేశించాడంటూ పేతురు సాధికారపూర్వక మాటలు పలుకలేదు. విశేషంగా, యెషయా ప్రవక్త యొక్క అసలు శ్రోతల విషయంలో యథార్థమైనదై యుండినట్లే, తన పాఠకుల విషయంలో కూడ యథార్థమైనదై యుండిన నియమమును దేవుని వాక్యం ఎన్నడును మార్చదు మరియు అది మాటతప్పదను విషయం ఇవ్వబడిన వాగ్దానంలో ఇమిడియున్నదని పేతురు గమనించాడు. మానవులు అయియున్నదంతా మరియు వారు చేయునదంతా ఎంత దయనీయంగా అనిశ్చయమైనదై యున్నదో, యెషయా గ్రంథంలోని వాక్యభాగం ఉద్ఘాటించి చెప్పుచున్నది. ప్రజలు శాశ్వత కాలం నిలిచేదాని కొరకు మరియు మార్పులేని దాని కొరకు వాంఛిస్తారు, **కాని సర్వశరీరులు గడ్డిని పోలినవారు, వారి అందమంతయు గడ్డి పువ్వువలె ఉన్నది. గడ్డి ఎండును దాని, పువ్వును రాలును ...** శరీరము మరియు దాని మహిమ అంతయు ఏకీకరించు ఇతివృత్తమునీయవు, తప్పక నశిస్తుందను నిశ్చయత తప్ప మానవ అనుభవంతో సమకూడు సమష్టి లక్షణములు దానికి లేవు. శరీరము వాడిపోతుంది. అత్యధికంగా పొగడదగిన మరియు ఘనమైన దాని లక్షణములు రాలిపోతాయి, వాలిపోతాయి, మరియు ఎప్పటికీ మర్చిపోబడతాయి. వారు తమ నమ్మకమును మానవులు కల్పించిన విషయాల్లో ఉంచినట్లయితే, వారు యెషయా ప్రేక్షకులైనా సరికదా, పేతురు పాఠకులైనా, జ్ఞానులై యుండరు. శాశ్వతకాలం నిలిచియుండే జీవిత వాస్తవికతలు, దేవుడు మరియు ఆయన సందేశం మాత్రమే.

జీవితమునకు సామరస్యము, అర్థము, మరియు సంకల్పమును ఇచ్చునది దేవుడే మరియు ఆయన స్వయం ప్రత్యక్షతలే. మానవ అనుభవం మరియు మానవ మహిమ వలె గాక, దేవుడు మరియు ఆయన వాక్యము నిరంతరము నిలిచును. "వాక్యము" గూర్చి 1:22, 23ను (*logos*, "వాక్యము") మరియు 1:24ను (*rhēma*, "వాక్యము") గమనించినట్లయితే, ఆసక్తికరమైన ఒక మార్పు కనబడుతుంది. ఈ సందర్భంలోని రెండు పదాలు పర్యాయపదాలై ఉన్నాయి. రెండవ మాట LXXలో వాడబడింది. మాటల్లో గల మార్పు పేతురు చెప్పుచున్న విషయంపై ఎటువంటి ప్రభావమునైనను చూపదు. **ప్రభువు** వాక్యము [*rhēma*] అని యెషయా 40:8 పిలుచుచున్నది, "జీవము గలది మరియు నిరంతరము నిలుచునదైన దేవుని వాక్యమై [*logos*]" యున్నది. వారికి ప్రకటింపబడింది **ఎల్లప్పుడు నిలిచే** ఈ "ప్రభువు వాక్యము" అని పేతురు చెప్పాడు.

ఆయన 1:22, 23 నుంచి ముందుకు సాగుచుండినప్పుడు, పేతురు ఆలోచనలో గల కొనసాగింపు పట్టించుకొనదగినదై యున్నది. సత్యమునకు విధేయులగుట ద్వారా క్రైస్తవులు వారి మనస్సులను పవిత్రపరచుకున్నారు. వారు విధేయులైన సత్యము అక్షయమైనది, జీవముగలది, మరియు ఎల్లప్పుడు నిలిచియుండు దేవుని వాక్యంలో స్వతఃస్సిద్ధంగా అంతర్భాగమై యుండింది. సత్యమునకు విధేయులగుట ద్వారా, వారు తిరిగి జన్మించారు. సత్యము, "ఎల్లప్పుడు నిలిచియుండు" "ప్రభువు వాక్యము," మరియు పేతురు పాఠకులకు **ప్రకటింపబడిన వాక్యము**, ఒకటే అయియుండెను. ప్రతి చోట, ఎల్ల కాలముల

యందును మరియు ఎల్ల స్థలముల యందును, అదే సత్యసంధత్వముగల వాక్యము ప్రకటింపబడినప్పుడు, క్రైస్తవులు అవే ఫలితాలను ఆశింపవచ్చును. ప్రజలు తిరిగి జన్మిస్తారు మరియు నిత్య స్వాస్థ్యమును పంచుకుంటారు.

## అన్వయము

**పరిశుద్ధత మరియు బాప్తిస్మము (1:3–24)**

పేతురు వ్రాసిన మొదటి పత్రికలో “బాప్తిస్మము” అను మాట ఒక్కసారి మాత్రమే అగుపిస్తున్నప్పటికి (3:21), ఈ పత్రికలో బాప్తిస్మము ప్రబలమైయున్న ప్రధానాంశమై యున్నదని పరిశుద్ధ బైబిలును అధ్యయనముచేయు విద్యార్థులు ఏనాడో గుర్తించారు. బాప్తిస్మము మరియు నూతన జన్మము సమానమైనవిగా ఎంచబడకపోయినప్పటికిని, అలాగని వాటి సన్నిహిత సంబంధాన్ని కొట్టిపారేయకూడదు.ఒక విశ్వాసి బాప్తిస్మము పొందినప్పుడు, వాని నూతన జన్మము ఫలించినట్లౌతుంది. ఒక విశ్వాసి “నూతన జీవము” పొందినవాడై నడుచుకొనుటకు (రోమీయులకు 6:4) బాప్తిస్మములో నుంచి వెలుపలికి వచ్చినవాడౌతాడని ఆయన చెప్పినప్పుడు, పౌలు అర్థాలంకార భాషను యింకా కొంచెం విడమర్చి పలుకుచున్నాడు. 1 పేతురు 1:3, 4 మరియు 1:22, 23లోను పేతురు “మరల జన్మించిన.” అను మాటలు ప్రయోగించినప్పుడు, ఆయన క్రైస్తవ బాప్తిస్మమును ప్రస్తావించాడనుటకు ఎటువంటి సందేహమైనను ఉండనవసరంలేదు. అది “క్షయబీజము నుండి కాదు గాని అక్షయబీజము నుండి కలిగిన” జన్మమై యున్నది.

తత్క్షణమే సిద్ధించు ఇష్టసిద్ధి, వారిని ముందుకు నెట్టుచున్న ఆధునిక ధనస్వామ్యం యొక్క శక్తియైయున్న లోకంలో క్రైస్తవులు జీవిస్తున్నారు, గనుక ఇటువంటి లోకంలో వారు పరిశుద్ధులై ఉండవలసి యున్నది. పేతురు పాఠకులు క్రైస్తవులుగా వారెరిగియుండిన పరిశుద్ధ జీవితమునకును, అవిశ్వాసంతో జీవించిన, వారి ప్రాచీన మలిన జీవితమునకు మధ్య వారికి అస్పష్టమైన హద్దు లేకుండింది. ఈ సందర్భంలో, బహుశా, ఆధునిక ప్రపంచమునకును మరియు పేరుతు యొక్క సమకాలీన ప్రపంచమునకును మధ్య ఒక తేడా ఉన్నదని తెలుస్తుంది. ఆధునిక ప్రపంచంలో పవిత్రులకును అపవిత్రులకును మధ్య గల హద్దు తరచుగా మసకబారినదగుచున్నది. ఈ పొలిమేర మసకబారినదగునట్లు క్రైస్తవులు కొన్ని పర్యాయములు దోహదపడుచున్నారు. లోకము వారిని ఆహ్లాదంగా ఆహ్వానించినప్పుడు, “ఖచ్చితంగా తమాషా అంతటిని మనము తొలగించుకొనవలసిన అవసరంలేదు, ఉందంటారా? పరిశుద్ధత గూర్చిన ఈ విషయాన్ని మనము అతిశయోక్తిగా చేయకుందుముగాక” అని కొందరు చెప్పుచుందురు. లోకము వారి మెడలో, ఆధునిక ప్రపంచం అత్యధికంగా ఆందోళన కలిగిస్తున్న “మతమూఢుడు” అను సార్థకనామ ఫలకమును వ్రేలాడదీస్తుందేమో యని భయభీతి చెందుచున్నట్లు అగుపించు క్రైస్తవులున్నారు. రాజాధిరాజు పిల్లలమై యుండుట గూర్చి మనము గంభీరంగా యోచించాల్సి వుంటుందని కొందరు అనుకొనవచ్చును.

నేటి ప్రపంచంలో కామాతురత యెడల సులభంగా వ్యాప్తిచెందెడు ఆకర్షణ అగుపించుట, అనేక మంది విశ్వాసులకు ఎంతో విచారాన్ని కలిగిస్తుంది మరియు అది

వారిని నిరుత్సాహపరుస్తుంది. ప్రాచీన ఇశ్రాయేలీయులతో యెహోషువ పలికిన మాటలు ఆధునిక సంఘానికి సముచితంగా సరిపడునవై ఉండకపోవచ్చునేమో అని నేను ఆశ్చర్యంతో ఆలోచిస్తుంటాను: “యెహోవా పరిశుద్ధ దేవుడు. రోషముగల దేవుడు ... మీరాయనను సేవింపలేరు” (యెహోషువ 24:19). పరిశుద్ధత గూర్చి మనకు ఎదురౌతున్న సవాలుకు మనము సరిపోయినవారమై యుంటున్నామా? ఈ ప్రశ్నకు మనలో ప్రతి ఒక్కరము ఎలా సమాధానమిస్తామో నాకు ఖచ్చితంగా తెలియడంలేదు. ఈ ప్రశ్నకు మోషే ఇలా సమాధానమిచ్చాడు: “నేడు నేను నీ కాజ్ఞాపించు ఈ ధర్మమును గ్రహించుట నీకు కఠినమైనది కాదు, దూరమైనది కాదు. నీవు దాని ననుసరించుటకు ఆ మాట నీకు బహు సమీపముగా నున్నది; నీ హృదయమున నీ నోట నున్నది” (ద్వితీయోపదేశకాండము 30: 11, 14).

విశ్వాసి అపవిత్రమైన ఈ లోకంలో పవిత్రుడుగా జీవించుచుండవలెనని పోరాడుచుండు సందర్భములో తాజాదనమును సంపాదించుకొనగలుగుటకు పేతురు రెండు మూలాధారముల నిచ్చుచునాడు. మొదటిదిగా, పరిశుద్ధ పట్టణమునకు సాటి సహచరులుగా పయనించు తోటి యాత్రికులకు సహోదర ప్రేమను ఇచ్చిపుచ్చుకొనుటలో పరిశుద్ధతకు చేయూత లభిస్తుంది. తన పాఠకుల పవిత్రత మరియు విధేయత మనఃపూర్వకమైన ప్రేమగా మారాయని పేతురు యెరిగి యుండెను, కాని “యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి” అంటూ ఆయన వారిని యింకా ఎక్కువగా ప్రోత్సాహిస్తూ హెచ్చరించాడు (1 పేతురు 1:22-23) రెండవదిగా, పరిశుద్ధత నిత్యమైనది; లోకములోని గౌరవఘనతలు మరియు ఆకర్షణలు తాత్కాలికమైనవి.

విశ్వాసులు అక్షయబీజము నుంచి పుట్టినవారని పేతురు సెలవిస్తున్నాడు. మానవుని మహిమ అంతయు, వాడు తన జీవితాన్ని ధారపోయు సమస్తము, వాని సమస్త సిరిసంపదలు, వాని సకల పాండిత్యము, వాని సమస్త మంచి సమయములు - అన్నీ గడ్డి పువ్వువలె వాడిపోవును, రాలిపోవును. కాని దేవుని వాక్యము నిరంతరము నిలుస్తుంది. “మీకు ప్రకటింపబడిన సువార్త యీ వాక్యమే” (1:25).

పేతురు తన పాఠకులకు భౌతిక మరియు మానసిక దూషణ నుంచి ఎటువంటి ఉపదేశమనమునైనను కలిగించుటలేదు. సరికదా దానికి పరస్పరం విరుద్ధంగా, పరిస్థితులు మరింత ఘోరంగా తయారవవచ్చునని ఆయన సెలవిస్తున్నాడు. వారికి ఎటువంటి దూషణకరమగు పరిస్థితులు ఎదురైనా, వారు దేవుని జనులై యున్నారనియు, దేవుని ప్రజలు పరిశుద్ధులై యుందురనియు తన పాఠకులు యెరిగి యుండవలెనని అపొస్తలుడు ఆశిస్తున్నాడు. పరిశుద్ధుడైన ప్రభువు నామమును ధరించిన ప్రజలందరు తమ జీవితములను పరిశుద్ధముగా జీవించుటను మించిన గొప్ప అవసరత, ఇరవై ఒకటవ శతాబ్దంలోని లోకంలో మరొకటి లేదు. ఈ విషయంలో రాజీపడుటకుగాని లేదా నెపములు చెప్పుటకుగాని అవకాశలేవియు లేవు. ఈ నాడు పాపం మనలను తన హస్తాల్లో హత్తుకొనజేసుకొని, ఎంతైనా మనము మానవులమే కదా అని మనకు పలుమార్లు వంచనతో ఉద్బోధిస్తుంది. మనము ఇంతకు మించి ఎక్కువేమీ చేయజాలము. తత్ఫలితంగా, నేటి క్రైస్తవుడు తరచుగా పరిశుద్ధత మన జీవితంలో ఒక ఐచ్ఛికమై యున్నదని ఎన్నడును యోచించలేకపోతున్నాడు. దేవుడు పరిశుద్ధమైన ప్రజలనుగా విమోచించాడని తెలుసుకొనుట ఎంతో గొప్ప నింపాదిని నింపుతుంది.

**విమోచింపబడితిమి, క్షయమగు వస్తువులతో కాదు (1:18, 19)**

తెలివిగలవి, ఆధునికమైనవి, మరియు సాహసంతో కూడినవై యున్నాయని మన సమకాలీన లోకం ఎంచుకొను ఎన్నో విషయాలు కేవలం వేల కొలది యేళ్లుగా జీవితాన్ని నలుగగొట్టుచు, దాని ఆనందాన్ని అపహరిస్తున్న అదే అజ్ఞానము యొక్క పొడిగింపులై యున్నవి. ఈ లోకాశలను, ఆలోచన చేయకుండానే మూర్ఖంగా అనుసరించుట వలన జీవితం వాటికి బానిసయౌతుంది, చివరకు నాశనమౌతుంది. తన రెండవ పత్రికలో, అవినీతికి దాసులై యుండి, స్వాతంత్ర్యము వాగ్దానము చేయబడివారి గూర్చి పేతురు ఇలా రచించాడు: "ఒకడు దేనివలన జయింపబడునో దానికి దాసుడగును గదా" (2 పేతురు 2:19).

పేతురు తన మొదటి పత్రికలో, దాసత్వమునకు దారితీసినవి, బక్కచిక్కజేసినవైన వారి పూర్వపు జీవితములకును వారు క్రీస్తునందు ఆనందంగా అనుభవించుచుండిన స్వాతంత్ర్యమునకును మధ్య గల తీక్షణమైన తారతమ్యమును చూపించాడు. తన పాఠకులు విమోచింపబడి యున్నారని పేతురు వారికి గుర్తుచేస్తున్నాడు. "విమోచించుట" అని అనువదింపబడిన పదము, క్రయధనము చెల్లింపబడినప్పుడు, గ్రీకు ప్రపంచంలోని లౌకిక రచయితల చేత వాడబడింది. ఓడదొంగలు లేదా బందిపోటు దొంగలు ఎంతో భారీ మొత్తము చెల్లింపవలసి యుంటుందని ధనవంతుడైనవాడు లేదా ఉన్నతాధికారియైనవాడు ఆజ్ఞాపించవచ్చును. అలంకార శాస్త్రాన్ని అధ్యయనం చేయునిమిత్తము అతడు ర్హోడ్ ద్వీపమునకు వెళ్లినప్పుడు, క్రీ.పూ. 74లో జూలియస్ సీజరు జీవితంలో జరిగిన ఒక సంఘటనను రోమా చరిత్రకారుడైన స్యూటోనియస్ తెలియజెప్పుచున్నాడు. మార్గములో అతని ఓడ ఓడదొంగల కైవశమయ్యింది. అతనిని విడిపించుటకు అవసరమైన క్రయధనంగా మిలేతు వాస్తవ్యులు ఏబది బంగారు తలాంతులను సేకరించి పంపవలసిందని యౌవనుడైన సీజరు వారికి వార్త అందించాడు. మిలేతు వాస్తవ్యులు ఆ మొత్తమును చెల్లించారు, అపుడు ఆ ఓడదొంగలు సీజర్‌ను వదిలిపెట్టారు.

ధనవంతులకును ఉన్నతాధికారులైన వారికిని క్రయధనము వెండి బంగారు నాణెముల రూపంలో చెల్లింపబడవలసి యుండింది, కాని వారి విమోచన కొరకైన క్రయధనము అంత కంటే ఎంతో అమూల్యమైన దాని చేత చెల్లింపబడిందని పేతురు తన పాఠకులకు గుర్తుచేస్తున్నాడు. దాసులను గావించుకొనుచుండిన శరీరాశల నుంచి వారిని విమోచించుటకు చెల్లింపబడిన క్రయధనము దేవుని కుమారుని ప్రశస్త రక్తము కంటె తక్కువైనదేమియు కాదు (1 పేతురు 1:18, 19). ఇదే విషయాన్ని పౌలు 2 కొరింథీయులకు 5:21లో ఇలా వ్రాస్తున్నాడు: "మనమాయన యందు దేవుని నీతి అగునట్లు, పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను."

---

సూచనలు

[1]"ఉండు" లేక "ఉన్నది" అను క్రియా పదము 1 పేతురు 1:3, 4లోను మరియు మత్తయి 21:9లోను చేర్చబడవలెను. పరిపూర్ణ అసమాపక క్రియాపదము *eulogēmenos* మత్తయి 21:9లో "స్తుతింపబడునుగాక"గా అనువదింపబడింది, అయితే పేతురు *eulogētos* అను విశేషణమును ప్రయోగించాడు. ఒక అసమాపక క్రియా పదము, ఒక వాగ్రూపమైన విశేషణమై యున్నది. "... స్తుతింపబడుచున్నాడు" మనకు "... స్తుతింపబడునుగాక"కును మధ్య నున్న తేడా అంతగా పట్టించుకొనదగినది కాదు. [2]యూదా మత బోధకులు అన్యమతావలంబికులను కొన్ని పర్యాయములు అప్పుడే పుట్టిన బిడ్డతో పోల్చారు, నూతన

జన్మము గూర్చినవి క్రొత్త నిబంధన ఉల్లేఖనములలో స్వతస్సిద్ధంగా నున్న సమగ్రమైన నైతిక మరియు ఆధ్యాత్మిక నవీకరణమున వారు అరుదుగా అర్థంచేసుకున్నారు. ఋజువును పరిశీలనగా పరీక్షించిన మీదట, జి. ఆర్. బీస్లీ–ముర్రే ఇలా చెప్పుచున్నారు, "తిరిగి జన్మించుట గూర్చిన భావము ఒకని ఆధ్యాత్మిక జీవితమునకు అన్వయింపబడుట, క్రైస్తవ 'మార్గము' ప్రవేశింపక మునుపు యూదా మతంలోనైతేనేమి హెల్లేనీయుల వివిధ ధర్మ సమన్వయ ప్రపంచంలోనైతేనేమి అసాధారణమైన అంశమై యుండింది" (G. R. Beasley-Murray, *Baptism in the New Testament* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1962], 227). [3]Ibid., 228. [4]"పౌలు విశ్వసులను దేవుని పిల్లలుగా భావిస్తున్నాడు, కాని అది నూతనముగా పుట్టిన దాని కంటె, దత్తత ద్వారా అయున్నారని" వ్రాసినప్పుడు (రోమీయులకు 8:15), జార్జ్ ఎల్డన్ ల్యాడ్ పాక్షికంగా మాత్రమే సరైనదైయున్న విషయం చెప్పాడు. (George Eldon Ladd, *A Theology of the New Testament,* 2d ed. [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1993], 664.) తీతు 3:5 స్పష్టం గావిస్తున్నట్లుగా, పౌలు దత్తత మరియు తిరిగి పుట్టుట గూర్చిన రెండు రూపకాలంకారములను ఉపయోగించాడు. రోమీయులకు 8:15, 16లో దత్తత గూర్చిన రూపకాలంకారమును ఉపయోగించుట ద్వారా పౌలు, విశ్వాసులు క్రీస్తు ద్వారా దేవునితో కలిగియున్న సంబంధము యొక్క స్థిరత్వము గూర్చి వారికి అభయమిచ్చుచున్నాడు. రోమీయులకు 6:1–4లోను మరియు తీతు 3:5లోను, సంబంధిత అంశము ఒకడు క్రీస్తునంగీకరించుట వలన కలుగజేయబడు సమగ్రమైన మార్పు గూర్చినదై యుండింది. ఒక ప్రక్క అది ప్రాచీన పురుషుని విషయంలో మృతిచెందుటయై యున్నది, మరొక ప్రక్క, అది తిరిగి పుట్టుట గూర్చిన అర్థమిస్తుంది. [5]J. N. D. Kelly, *A Commentary on the Epistles of Peter and of Jude,* Black's New Testament Commentaries (London: Adam & Charles Black, 1969), 46. [6]David Ewert, *And Then Comes the End* (Scottsdale, Pa.: Herald Press, 1980), 173. [7]J. A. Hort, *The First Epistle of St. Peter I. I-II. 17: The Greek Text with Introductory Lecture, Commentary, and Additional Notes* (New York: Macmillan Co., 1898), 38. [8]Kelly, 46. [9]J. Ramsey Michaels, *1 Peter,* Word Biblical Commentary, vol. 49 (Waco, Tex.: Word Books, 1988), 29 చూడుము. [10]ప్రభుత్వముల గూర్చి పేతురు బుద్ధిచెప్పుచున్న విషయం, క్రొత్త నిబంధన కుటుంబ ప్రవర్తనా నియమావళులలో క్రొత్తదనమేమియు లేని అంశమై యున్నదని సులభంగా కొట్టిపారేయబడకూడదు. ఎఫెసీయులకు 5; 6 మరియు కొలొస్సయులకు 3; 4 అధ్యాయాల్లో గల ప్రవర్తనా నియమావళులు ప్రభుత్వములకు సంబంధించిన ప్రస్తావనలు కలిగియున్నవి. అది తన పాఠకుల అవసరములను మరియు ఆందోళనలను తీర్చునదై యుండునట్లు పేతురు కుటుంబ ప్రవర్తనా నియమావళులకు సంబంధించిన సాహిత్య సంబంధమైన రూపమున అనుకూలించుకొనుచున్నాడు.

[11]Kelly, 46. [12]John Stott, *The Contemporary Christian* (Leicester, U.K.: Inter-Varsity Press, 1992), 157. [13]అసమాపక క్రియా పదము ఒక విధివాచకము యొక్క బలము కలిగియుండవచ్చును, ముఖ్యంగా విధివాచకముల పరంపరలలో ప్రయోగింపబడినప్పుడు. [14]Edward Gordon Selwyn, *The First Epistle of St. Peter: The Greek Text, With Introduction, Notes, and Essays,* Thornapple Commentaries, 2d ed. (London: Macmillan & Co., 1947; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1981), 131. [15]Ibid, 260. Duane Warden, "The Prophets of 1 Peter 1:10-12," *Restoration Quarterly* 31 (First Quarter 1989): 1-12 కూడ చూడుము. ఈ వాక్యభాగములోని ప్రవచనమును పలుకుచున్న ప్రవక్తల గూర్చి ప్రస్తావించునప్పుడు, అవి ప్రతివాదము చేత అతనిని పడగొట్టవలెనని మాత్రమే చూచుచునప్పటికిని, అధిక వ్యాఖ్యనాలు సెల్విన్‌ను సూచిస్తున్నాయి. అయితే ఈ విషయంలో అవి సఫలీకృతమయ్యాయా లేదా అనునది చర్చనీయాంశమై యున్నది. మిఖాయేలులు అనుకొనుచున్నారని అగుపిస్తున్నట్టుగా, *eis humas* in 1:10లో నివేదించుట ద్వారా సమస్య పరిష్కరింపబడలేదు. (Michaels, 44.) 1:11లోని శ్రమలు క్రీస్తు నిమిత్తమైనవై యున్నట్టుగా, 1:10లో కృప క్రైస్తవుల కోసమై ఉన్నది. [16]క్రొత్త నిబంధన ప్రవక్తలు సంఘాల్లోని స్థిరమైన సభ్యులై యుండిగా లేదా (బహుశా 1 కొరింథీయులకు 12లో సూచింపబడినట్లు), లేక సంచారులై యుండిరా (యోహాను వ్రాసిన పత్రికలు మరియు *Didache*లో సూచింపబడినట్లు) అను ప్రశ్న గూర్చి పాండిత్యమును వెండి పనులు ఎన్నో చేయబడినవి. అదనపు అధ్యయనంల కోసం David Hill, *New Testament Prophecy* (Atlanta: John Knox Press, 1979), 104-9 సంప్రదించండి. [17]Kelly, 59. [18]"ముఖ్యంగా అవసరమై యుండిన అనుగ్రహము మరియు అంగీకారము, అన్యజనులను నిబంధనలోనికి చేర్చుకొనుటలో చూపించబడిన అనుగ్రహమై యుండవలెనని" అతడు రాసాడు (Hort, 49). [19]పరస్పరం వ్యతిరేకమైనదైయున్న దృక్పథం కొరకు Wayne A. Grudem, *The First Epistle of Peter: An Introduction and Commentary,* Tyndale New Testament Commentaries, vol. 17 (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 69-71 చూడుము. వాక్యభాగంలోని వ్యాకరణమును గ్రూడెమ్ బలవంతముగా వ్యవహరించిన విధానం చదువడానికి చాలా బాధాకరంగా ఉంటున్నది. ఆయన ప్రశ్నల విషయంలో బలహీనంగా వ్యవహరిస్తున్న తీరు, వాక్యభాగమును సెల్విన్ సరిగా అర్థంచేసుకున్న విషయానికి వ్యతిరేకంగా ఒక బలవంతపు

వాదనయై యున్నది. [20]దేవునిలో నమ్మకం లేనప్పుడు నడవడిలోని మర్యాద విషయమై అతనికుండిన వాంఛ, ఆల్బర్ట్ కేమస్ వంటి గ్రంథకర్త గూర్చి పారవశ్యం కలిగించు ప్రసక్తియై యున్నది. "The Myth of Sisyphus"లో కేమస్ ఇలా ధ్రువీకరిస్తున్నాడు, "సార్వత్రిక హేతువు, అది ఆచరణాత్మకమైనదైనా లేక నైతికమైనదైనా, ఆ నియతివాదం, సమస్తమును వివరించు ఆ శ్రేణులు, నడవడిలో మర్యాద గల మనిషిని నవ్వించుటకు చాలినవై యున్నవి." (Albert Camus, *The Myth of Sisyphus, and Other Essays,* trans. Justin O'Brien [New York: Vintage Books, 1955], 16). సుఖాసక్తవాది యొక్క క్రమరహితమైన నాస్తిక వాదము వలె గాక, జీవితాన్ని ఉన్నది ఉన్నట్టుగా తిలకిస్తూ దేవుని కాదనుటకు లేదా దేవుడు లేదనుటకు కేమస్ ధైర్యముగలవాడై యుండెను. మానవ జీవితం అతనికి అర్థరహితమైందిగాను, వ్యథతో నిండియున్నదిగాను, ఆశారహితమైందిగాను అగుపించింది.

[21]అదనంగా, "మనస్సు ... నిబ్బరమైన బుద్ధిగలవారై" (1:13) మరియు "... అనుసరించి ప్రవర్తింపక" (1:14–16) అని అర్థమిచ్చు గ్రీకు అసమాపక క్రియా పదములు విధివాచకముల బలంతో ప్రయోగింపబడినవని సంబంధిత సందర్భం సూచిస్తుంది. [22]హెబ్రీ మరియు అరబీ భాషలు కలిసియున్న పదజాలము కొరకు 2 సమూయేలు 7:10 చూడుము అచ్చట హెబ్రీ భాషలో గల "దుర్మార్గులైన పిల్లలు" అని అర్థమిచ్చు పదజాలము, "దుర్బుద్ధిగల" ఆంగ్ల అనువాదమునకు ఆలంబనమొలగుచున్నది (మత్తయి 8:12లోని "రాజ్య కుమారులు" మరియు ఎఫెసీయులకు 2:3లోని "ఉగ్రత పిల్లలు"తో పోల్చి చూడుము). [23]మూల గ్రంథ పాఠములో *suschēmatizomenoi,* కలదు, ఇది సాంకేతికపరంగా ఒక నియమై యున్నది కాని ఇచ్చట ఒక విధివాచకం బలంతో వాడబడింది. [24]Michaels, 51. [25]Grudem, 79. [26]Ibid, 80. [27]Ladd, 564. [28]Ernest Best, *1 Peter*, The New Century Bible Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1971), 87. [29]John H. Elliott, *Home for the Homeless: A Sociological Exegesis of 1 Peter, Its Situation and Strategy* (Philadelphia: Fortress Press, 1973), 42. [30]ఈ పదమును పేతురు ప్రయోగించిన విధానంలో చూస్తే, అది విడుదలకు సంబంధించిన ఒక ఉల్లేఖనమై యుండింది, క్రయధనము వెల కాదని బెస్ట్ వాదిస్తున్నాడు. (Best, 89.)

[31]ఫ్రాన్సిస్ రైట్ బేర్, "కుటుంబము" అని అర్థమిచ్చు *lutroomai* అను పదము గూర్చి నిబంధనలోను మరియు అన్యమతావలంబికుల ప్రపంచంలోను చేసిన సంపూర్ణమైన చర్చను మనముందుంచుచున్నాడు. (Francis Wright Beare, *The First Epistle of Peter*: *The Greek Text with Introduction and Notes,* 3d ed. [Oxford: Basil Blackwell, 1970], 103–5.) [32]"పాప ప్రాయశ్చిత్తము" అను అర్థమిచ్చు పదమును NASB అనువాదం క్రొత్త నిబంధనలో వాడుటలేదు. KJV అనువాదంలో అది ఒక్కసారి రోమీయులకు 5:11లో ("సమాధానస్థితిగా") కనబడుతుంది. NRSV ఈ పదమును రోమీయులకు 3:25లోను, హెబ్రీయులకు 2:17లోను వాడుచున్నది. NIV ఈ పదము రోమీయులకు 3:25లోను; హెబ్రీయులకు 2:17; 9:5లోను కనబడును. [33]Michaels, 66–67. [34]Robert H. Gundry, "'Verba Christi' in 1 Peter; Their Implications Concerning the Authorship of 1 Peter and the Authenticity of the Gospel Tradition," *New Testament Studies* 13 (July 1967): 339–40. [35]Raymond C. Kelcy, *The Letters of Peter and Jude, The Living Word Commentary,* vol. 17 (Austin, Tex.: R. B. Sweet Co., 1972), 38. [36]Kelly, 78. [37]అపొస్తలుల కార్యములు 2:40లోని అనిర్దిష్టంగా నిశ్చేష్టమైనదైయున్న విధివాచకమును NASB అక్షరార్థంగా ఇలా అనువదించుచున్నది, "వక్రబుద్ధిగల ఈ తరము నుంచి రక్షింపబడండి." ఒక ప్రశ్న తలెత్తుచున్నది, "ఏదైన ఒక పని చేయవలెనని చెప్పబడువాడు మొత్తానికే నిశ్చేష్టుడై యున్నప్పుడు వాడు ఆ పని చేయునట్లు వానికి అర్థవంతంగా మరొకడు ఎలా ఆజ్ఞాపించగలడు?" "ఆలకింపబడినవారై యుండుడి," "పొందినవారై యుండుడి" మొ॥ నిశ్చేష్టమైన విధివాచకములు, వాస్తవానికి, "మిమ్మును మీరు ఆలకింపబడినవారై యుందురుగాక," వంటి ఆజ్ఞార్థకమైన శక్తిని కలిగియున్నవి. అపొస్తలుల కార్యములు 2:40లోని మాటల్లో గల పేతురు అర్థం ఇదే. వారు రక్షింపబడుటకు తన శ్రోతలు తమ్మును తాము అనుమతించవలెనని ఆయన అర్థమైయుండింది. విషయమై ఇదైనప్పుడు, తన సొంత నిర్ణయములు దోహదపడినది ఏదో ఒకటి వారు చేయవలెనని వారికి ఆజ్ఞాపించుచుండెను. ఈ అవహాగాన చొప్పుననే పేతురు శ్రోతలు "తమ్మును తాము రక్షించుకొనవలసిన వారై" యుండిరి. [38]Michaels, 75.